సాహితి
గత నాలుగేళ్ళ వైభవంగా

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం

: fb.com/vaartha Digital

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

2-11-2025 ఆదివారం సంపుటి: 31 సంచిక: 271 పేజీలు: 10+4 వెల: 8.00


## వాయు కాలుష్యానికి 17 లక్షలమంది బలి

## భారత్‌కు మూడు గిన్నిస్ రికార్డులు

5లో



ప్రపంచ పర్యాటకంలో

## ఎపిని నిలబెడతాం

### 4 నుంచి 6 దాకా లండన్‌లో మంత్రి దుర్గేష్ పర్యటన

**విజయవాడ,నవంబరు 1,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ పర్యాటక యవనికపై ఏపీని నిలబెడుతామని మంత్రి కందుల దుర్గేష్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రసాంస్కృతిక వైభవాన్ని పరిచయం చేయడంతో పాటు రాష్ట్రాన్ని ప్రపంచ పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా మంత్రి కందుల దుర్గేష్ నవంబర్ 4 నుండి 6 వరకు లండన్ లో పర్యటించనున్నారు. సుస్థిర పర్యాటక రంగ వృద్ధి, డిజిటలైజేషన్ చేయడం, ఇన్ బౌండ్ టూరిజంను మెరుగుపరిచే ఉద్దేశంతో మూడు రోజులపాటు లండన్ దేశంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగే వరల్డ్ ట్రావెల్ మార్కెట్ (డబ్ల్యూటీఎం)2025 సమావేశంలో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా లండన్ లో 30 మంది ప్రతినిధులతో ప్రత్యేకంగా చర్చించనున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటకానికి ప్రమోషన్ కల్పించనున్నారు. పర్యాటక రంగం అభివృద్ధికి ఏపీ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను, విప్లవాత్మక నిర్ణయాలను వెల్లడించి అక్కడికి వచ్చే ఇన్వెస్టర్లను ఆకర్షించనున్నారు. వరల్డ్ ట్రావెల్ మార్కెట్ వేదికగా ఏపీ స్టాల్ ను ఏర్పాటు చేసి రాష్ట్రంలోని అద్భుతమైన సహజ సిద్ధ ప్రదేశాలు, చరిత్ర, వారసత్వ సంపదను ప్రపంచ దేశాల పర్యాటకులకు తెలిపేలా ప్రచారం చేయనున్నారు. రాష్ట్రానికి సంబంధించిన ప్రఖ్యాత పర్యాటక ప్రదేశాల ఛాయాచిత్రాల ప్రదర్శనను ప్రదర్శించనున్నారు. అంతేగాక ఏపీ బృందంతో పాటు ప్రఖ్యాత స్టేక్ హోల్డర్స్ ను, ట్రావెల్ ఆపరేటర్లను తీసుకెళ్లనున్నారు. అక్కడికి వచ్చే ప్రతినిధులకు కూచిపూడి నృత్యంతో స్వాగతం పలికి, అరకు కాఫీని, ఆంధ్రా ఫేమస్ పూతరేకుల రుచి చూపించడంతో పాటు జీఐ ట్యాగ్ పొందిన ఏటికొప్పాక, కొండపల్లి బొమ్మలను బహుమతిగా అందించనున్నారు. లండన్ పర్యటనలో భాగంగా పలు దేశాల్లో పర్యాటక రంగం ఎలా అభివృద్ధి చెందుతున్నదో అధ్యయనం చేసి ఏపీ పర్యాటకానికి అంతర్జాతీయ స్థాయి గుర్తింపు తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకుంటామని, ఏపీకి ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పర్యాటకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చేందుకు కృషి చేస్తానని మంత్రి >>2

## ఆలయంలో విషాదం

### మృతుల కుటుంబాలకు రూ.15 లక్షల పరిహారం

2లో

కేంద్రసాయం రూ.2లక్షలు

క్షతగాత్రులకు రూ.3 లక్షలు

నిర్మాణ లోపాలు, నిర్వాహకుల వైఫల్యమే కారణం: మంత్రి లోకేష్



శనివారం కాశీబుగ్గ వెంకటేశ్వర ఆలయంలో తొక్కిసలాట జరిగిన దృశ్యం



ఆసుపత్రిలో బాధితులను పరామర్శిస్తున్న కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, మంత్రి లోకేష్

# తొక్కిసలాటలో 9 మంది దుర్మరణం

కాశీబుగ్గ వెంకటేశ్వర ఆలయంలో దుర్ఘటన

40మందికి గాయాలు, నలుగురి పరిస్థితి విషమం

క్యూలైన్ రెయిలింగ్ ఊడిపడడమే కారణం!

ఏకాదశి కావడంతో పోటెత్తిన భక్తులు

ప్రధాని మోడీ, సిఎం చంద్రబాబు దిగ్భ్రాంతి

ఘటనా స్థలానికి వెళ్లిన మంత్రులు, లోకేష్, అనిత, శ్రీనివాస్, అచ్చెన్నాయుడు

**పలాస (శ్రీకాకుళం జిల్లా), నవంబరు 1 ప్రభాతవార్త:** శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. కాశీబుగ్గలో ఉన్న విజయ వెంకటేశ్వర ఆలయంలో తొక్కిసలాట జరిగింది. 9మంది భక్తులు చనిపోగా పలువురికి గాయాలయ్యాయి. క్షతగాత్రుల్ని వెంటనే దగ్గరలోని ఆస్పత్రికి తరలించారు. కార్తీక మాసం, ఏకాదశి శనివారం కావడంతో వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారి దర్శనానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. అక్కడ సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఏకాదశి కావడంతో వెంకటేశ్వర స్వామి ఆలయానికి భారీగా వచ్చిన భక్తులు తరలి వచ్చారు. అయితే మృతుల >>2



శనివారం కాశీబుగ్గ ఆలయంలో క్యూలైన్ రెయిలింగ్ కూలిపోయిన దృశ్యం

## భిక్షాటన నివారణ చట్టం అమలులోకి

### సమగ్ర పునరావాసం కల్పించేలా చర్యలు

**విజయవాడ,నవంబరు 1,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో భిక్షాటన నివారణ (సవరణ) చట్టం-2025అధికారికంగా అమలులోకి వచ్చింది. ఏపీ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా భిక్షాటనను పూర్తిగా నిషేధించేందుకు ఈ చట్టాన్ని అమలులోకి తీసుకుని వచ్చింది. వ్యవస్థీకృత భిక్షాటన మాఫియాను గుర్తించి నిర్మూలించడంతో పాటు, సమగ్ర పునరావాసం కల్పించేలా చట్టాన్ని రూపొందించారు. ఈ చట్టానికి గవర్నర్ అక్టోబర్ 15న ఆమోదముద్ర వేశారు. అక్టోబర్ 27న ఆంధ్రప్రదేశ్ గెజిట్‌లో ప్రచురించారు. ఈ మేరకు జీవో ఎంఎస్ నంబర్ 58ను విడుదల చేశారు. ఈ చట్టం 1959లో ఇప్పటికే ఉన్న భిక్షాటన నివారణ చట్టంకు సవరణలు తీసుకొచ్చి, ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా మార్చారు. ముఖ్యంగా, పేదలు, వికలాంగులు, మహమ్మారులతో >>2

# మొంథా బాధితులను ఆదుకొంటాం

### పింఛన్ల పంపిణీలో దేశంలోనే కొత్త రికార్డు

తుఫాను వల్ల 5,244కోట్ల ఆస్తి నష్టం

కాశీబుగ్గలో తొక్కిసలాట బాధాకరం

సత్యసాయిజిల్లా పర్యటనలో సిఎం చంద్రబాబు

**శ్రీసత్యసాయి జిల్లా, నవంబరు 1, ప్రభాతవార్త ప్రతినిధి:** పేదలకు పెన్షన్ అందించేందుకై తమ ప్రభుత్వం ఇప్పటివరకు రూ. 50,764 కోట్లు ఖర్చు పెట్టిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. శ్రీసత్యసాయి జిల్లా తలుపుల మండలం పెద్దన్నవారిపల్లి గ్రామంలోశనివారం రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పింఛన్ల పంపిణీ దేశంలోనే ఒక రికార్డు అని, అతిపెద్ద డీబీటీ కార్యక్రమం అన్నారు. ప్రజల సంక్షేమం కోసం పెద్ద పీట వేయటంతో పాటు సుప రిపాలన ద్వారా రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేస్తున్నామన్నారు. గత ఎన్నికల్లో ప్రజలు 94 శాతం స్ట్రైక్ రేట్ తో కూటమిని గెలిపించి అధికారం అప్పగించారనీ, అందుకే నిత్యం ప్రజల గురించే మా ప్రభుత్వం ఆలోచిస్తుందన్నారు. ప్రతీ నెలా మీ అందరినీ కలిసేందుకు మీ దగ్గరకే వస్తున్నానని, గత పాల కుల్లా బటన్ నొక్కొచ్చు, పరదాలు కట్టుకుని రావచ్చు, ఇంట్లోనే కూర్చోవచ్చు కానీ, ప్రజల మనిషిని కాబట్టే మీ ఇంటికి వచ్చి మీ దగ్గరకే వచ్చి పెన్షన్ ఇస్తున్నామన్నారు. గతంలో హెలికాప్టర్ లో వచ్చినా కింద చెట్లు నరికేసిన పరిస్థితి ఉండేదన్నారు. ఒక్క పెన్షన్ ఇవ్వడానికే 2.65 లక్షల మంది వాలంటీర్లను పెట్టారనీ, దానికంటే మెరుగ్గా ఇప్పుడు మూడు గంటల్లోనే పెన్షన్ ఇస్తున్నామన్నారు. మొంథా తుపాను వచ్చి రాష్ట్రంలో విధ్వంసం సృష్టించిందనీ, టెక్నాలజీ సాయంతో ముందస్తుగా హెచ్చరికలు ఇచ్చామన్నారు. తుపాను వల్ల నష్టపోయిన ప్రతీ ఒక్కరినీ ఆదుకునేందుకు ప్రయత్నిస్తామని, తుపాను వల్ల రూ.5,244 కోట్ల ఆస్తి నష్టం రాష్ట్రంలో జరిగిందన్నారు. ఇద్దరు ప్రాణాలు కోల్పోయారన్నారు. తనతోపాటు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఐటీ మంత్రి లోకేష్ లు ఆర్టీజీఎస్ ద్వారా క్షేత్రస్థాయికి ఎప్పటికప్పుడు ఆదేశాలిచ్చామని, తుపాను వల్ల రూ.5244 కోట్ల మేర నష్టం జరిగిందని సహకారం అందించాలని కేంద్రానికి నివేదిక పంపించామన్నారు. మంత్రులు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ యంత్రాంగం అంతా సమర్థంగా పనిచేసి సేవలు అందిస్తున్నారన్నారు. ఎన్డీఏ ప్రభుత్వంపై నమ్మకంతోనే గూగుల్ సంస్థ విశాఖలో రూ.1.33లక్షలకోట్లతో డేటా సెంటర్ పెడుతోందనీ, గతంలో టీడీపీ ప్రభుత్వంపై విశ్వాసంతోనే కియా >>2



శనివారం శ్రీసత్యసాయి జిల్లా పెద్దన్నవారిపల్లి గ్రామంలో జరిగిన ప్రజావేదిక సభలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

## ఫోరెన్సిక్ అధికారికి కేంద్ర పురస్కారం



గృహమంత్రి దక్షిత పురస్కారానికి ఫణిభూషణ్ ఎంపిక

**విజయవాడ. నవంబరు1, ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రతిష్టాత్మక 'కేంద్రీయ గృహమంత్రి దక్షిత'పతకం 2025 సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ (ఏపీఎఫ్ఎస్ఎల్) డీఎన్ఏ విభాగంలో సహాయ సంచాలకులుగా విధులు నిర్వహిస్తున్న బొమ్మకంటి ఫణిభూషణ్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఫణిభూషన్ ను అభినందిస్తూ ఫణిభూషణ్ ఎంపిక రాష్ట్రానికి గర్వకారణమన్నారు. ఆయన అందించిన సేవలకు గాను కేంద్ర ప్రభుత్వం "గృహమంత్రి దక్షిత" పతకాన్ని ప్రకటించిందన్నారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ ఫోరెన్సిక్ విభాగంలో ప్రభుత్వం తీసుకువచ్చిన అనేక సంస్కరణలు, నిధులు, శాస్త్రీయ పరికరాల లభ్యత, నేరస్థల పరిశీలన, మార్గదర్శకాలు, త్వరితగతిన నేరస్థల సందర్శన, నైపుణ్యసహిత నివేదికలు, దీర్ఘకాలిక జాప్య నివేదికలను తక్షణమే >>2



## నా కుటుంబాన్ని టార్గెట్ చేసిన గత ప్రభుత్వం

### మాజీ సిజెఐ ఎన్వీరమణ సంచలన ఆరోపణలు

**విజయవాడ,నవంబరు 1,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో గత ప్రభుత్వం తన కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుని వేధింపులకు పాల్పడిందని సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ నూతలపాటి వెంకట రమణ సంచలన వ్యాఖ్యలు చేసారు. ఫ్యామిలీపై క్రిమినల్ కేసులు పెట్టారని ఆరోపించారు. శనివారం వీఐటీ యూనివర్సిటీలో 5వ స్నాతకోత్సవం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జస్టిస్ ఎన్వీ రమణ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు పట్టాలు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జస్టిస్ రమణ మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వ హయాంలో తన కుటుంబాన్ని లక్ష్యం గా చేసుకుని క్రిమినల్ >>2

## రాష్ట్రంలో 21 మంది ఐపిఎస్‌ల బదిలీ

2లో




మొంథా ఫైటర్లతో సీఎం చంద్రబాబు నాయుడు

## మొంథా తుఫాన్ ఫైటర్లకు ధన్యవాదాలు

### ఉత్తమ సేవకులను అభినందించిన సిఎం చంద్రబాబు

**విజయవాడ, నవంబరు 1,ప్రభాతవార్తప్రతినిధి:** ఆపత్కాలంలో ప్రాణాలకు తెగించి యుద్ధయోధుల్లా తుఫాన్ సహాయక చర్యల్లో పనిచేసిన అధికార యంత్రాంగం,సిబ్బంది సేవలు మరువలేనివన్నారు. ఎదుటి వారిని ఇబ్బందులనుంచి బయటకు తీసుకుని రావాలనే తపన మానవత్వానికి ప్రతిరూపమన్నారు. వారందరితో కలిసి పనిచేసాన్న ఆనందం తనకెంతో సంతృప్తినిచ్చిందన్నారు. మొంథా తుఫాన్‌ను టీమ్ స్పిరిట్‌తో సమర్థవంతంగా ఎదుర్కొన్నామని, ఇకపైనా ఇదే స్ఫూర్తి కొనసాగించాలన్నారు. సైక్లోన్ మొంథా ఫైటర్ల అభినందన కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. తాను మంచి సంకల్పంతో చేపట్టే పనికి ఇందరి అండ ఉంటుందని స్వయంగా చూసి ఎంతో సంతోషిస్తున్నా అన్నారు. ప్రకృతి వైపరీత్యాలను మనమంతా కలిసి ఎదుర్కొందమన్నారు. శనివారం క్యాంపు కార్యాలయంలో మొంథా తుఫాను సమయంలో విశేష ప్రతిభ కనబరిచిన 137 మందికి మెమొంటోలు, సర్టిఫికెట్లను సీఎం అందించారు. ప్రతీ సంక్షోభం మనకు ఒక అవకాశం. ఈసారి తుఫాన్ నష్టాన్ని తగ్గించగలిగిన రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికీ ప్రజలందరి తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ప్రభుత్వ యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో అద్భుతంగా పనిచేశారని కితాబిచ్చారు. ఈ సైక్లోన్ అనుభవాన్ని ముమ్ముందు విపత్తుల కార్యాచరణ కోసం మాన్యువల్‌గా రూపొందిద్దామని అన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అందరినీ సమన్వయ పరుచుకుంటూ ముందుకెళ్తుందనే దానికి ఫలితంగానే మొంథా తుఫాన్ నష్టాన్ని తగ్గించగలిగామని ముఖ్యమంత్రి అన్నారు. ఒకటి రాయలసీమకు కరువు, రెండోది కోస్తాంధ్రకు తుఫాన్లు. సమర్థ నీటి నిర్వహణతో, ప్రాజెక్టుల నిర్మాణంతో ఈరోజు రాయలసీమలో కరువు అనేది లేకుండా చేశాం. గతంలో హరికేన్ వచ్చింది...ఉభయ గోదావరి జిల్లాల్లో అప్పుడు వారం నుంచి 10 రోజుల్లో సాధారణ పరిస్థితులు తీసుకురాగలిగాం. ఈసారి మొంథా తుఫాన్ ఎదుర్కొనేందుకు ప్రతిభ కనబరిచే అధికారులతో ఒక టీమ్‌ను సిద్ధంచేశాం. వారంతా అద్భుతంగా పనిచేశారు. వారికి టెక్నాలజీ సపోర్ట్ ఇచ్చాం. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ మోడల్స్ ద్వారా తుఫానును సమర్థవంతంగా ఎదుర్కొన్నాం. మోనిటరింగ్, అలెర్ట్ మెకానిజం, రెస్క్యూ మెకానిజం, రిహాబిలిటేషన్, నార్మల్సీ ఇలా 5 పాయింట్ ఫార్ములా అనుసరించి నష్టాన్ని తగ్గించాం. ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా చూశాం అని ముఖ్యమంత్రి అన్నారు.

# తిరుమలలో కొనుగోళ్ల కుంభకోణం

### విజిలెన్స్‌వింగ్ ఎవిఎస్‌ఒపై బదిలీవేటు

శాలువాలతో కదులుతున్న అవినీతి డొంక

కొందరు అధికారులపైనా చర్యలు?



**తిరుమల,నవంబరు 1ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతిదేవస్థానంలో నిజాయితీతో, భక్తిభావంతో విధులు నిర్వహించాల్సిన కొందరు అధికారులు కమీషన్ల కోసం కక్కుర్తిపడి పలు రకాలుగా దేవుని ఆదాయాన్ని అప్పనంగా అందినకాడికి దోచేయడం ఇప్పుడు పెద్దదుమారం రేపుతోంది. ఏకంగా టిటిడిలో కొనుగోళ్ళలో 50కోట్ల రూపాయలు మేరకు అవినీతి జరిగిందనే ఉదంతం ఇటీవల టిటిడి ధర్మకర్తలమండలి సమావేశంలో ఛైర్మన్ బిఆర్‌నాయుడు ఆధారాలతో అధికారులను అడగడం సంచలనంగా మారింది. టిటిడి కొనుగోళ్ళ విభాగంలో గత ధర్మకర్తలమండలి పెద్దలు, అధికారులు అక్రమాలకు పాల్పడి ఏకంగా శాలువాలను ఒక్కొక్కటి 350 రూపాయల వరకు ధర ఉండగా 1,300 రూపాయలు వెచ్చించి కొనుగోలు చేశారనే వివరాల రికార్డులు పరిశీలించారు. వాటిని ధర్మకర్తలమండలి సమక్షంలో చర్చించడంతో ఇప్పుడు అవినీతి ఏమేరకు జరిగిందనేది సర్వత్రా టిటిడి వర్గాల్లో భయపెడుతోంది. కొనుగోళ్ల విభాగంలో భారీగా అవినీతి అక్రమాలు జరిగినట్లు గుర్తించామని, దీనిపై విచారణ చేపడుతున్నట్లు గత మంగళవారం ఛైర్మన్ బిఆర్‌నాయుడు మీడియాకు వెల్లడించారు. శనివారం ఈ అక్రమాల డొంకలో ఏకంగా ఉద్యోగుల నుండి మామూళ్ళు డిమాండ్ చేశారనే ఆరోపణలపై తిరుపతిలోని విజిలెన్స్ వింగ్ ఏవిఎస్ఓ కళావతిపై బదిలీ వేటు వేశారు. ఆమెను టిటిడి నుండి బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఆమె మాతృసంస్థలో డిజి వద్ద రిపోర్ట్ చేసుకోవాలని అందులో పేర్కొన్నారు. టిటిడిలో దేవుని సోమ్ముకు కాపలాదారులుగా ఉండాల్సిన నిఘాభద్రత విభాగం అధికారులు అక్రమార్కుల నుండి మామూళ్ళు డిమాండ్ చేయడం గుప్పుమనింది. అవినీతికి పాల్పడిన ఉద్యోగుల నుండి డబ్బులు డిమాండ్ చేసినట్లు ఆరోపణలు ఇప్పటికే బోర్డుకు చేరడంతో తాజాగా వింగ్ ఏవిఎస్ఓ బదిలీ అనివార్యమైంది. కంచే చేనుమేసిన చందంగా అక్రమాలను, అవినీతిని కట్టడిచేసి ఉద్యోగులపై చర్యలకు సిఫార్సుచేయాల్సిన విజిలెన్స్ వింగ్ ఏవిఎస్ఓ అక్రమాలకు పాల్పడటం టిటిడి అధికారులకు మింగుడుపడలేదు. పైగా ముక్కుసూటితనంతో, నిక్కచ్చిగా నిర్మొహమాటంగా మాట్లాడే టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్ కొనుగోళ్ళకమిటీ అవినీతిపై తీవ్ర స్థాయిలో ఆగ్రహంచెందారు. ఇప్పుడు తొలివికెట్‌గా వింగ్ ఏవిఎస్ ఒపై బదిలీ వేటువేశారు. మరీ సోమవారం(రేపు)ఈ కమిటీలో >>2

## నేడు నింగిలోకి జిశాట్-7ఆర్

### ఆదివారం సాయంత్రం గం.5.26కు ముహూర్తం

**సూళ్లూరుపేట, నవంబరు 1 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన కేంద్రం అంతరిక్ష రంగంలో మరో చారిత్రాత్మకమైన ఘట్టానికి సిద్ధమైంది. అత్యంత బరువైన ఉపగ్రహాలను అవలీలగా కక్ష్యలోకి ప్రవేశపెట్టే సామర్థ్యం ఉన్న ఎల్‌విఎం3-ఎం5 రాకెట్ ద్వారా జిశాట్-7ఆర్ (సిఎంఎస్03) ఉపగ్రహాన్ని నింగిలోకి పంపనున్నారు. ఇందుకు సంబంధించి శనివారం సాయంత్రం 5 గంటల 26 నిమిషాలకు కౌంట్‌డౌన్ ప్రారంభమైంది. 24 గంటల పాటు ఈ కౌంట్‌డౌన్ కొనసాగుతుంది. భారత భూభాగంలో విస్తృత సముద్ర ప్రాంతాల్లో పరిశోధన సమాచారం. సైనిక అవసరాలకోసం >>2



శనివారం కాశీబుగ్గ ఆలయ దుర్ఘటనపై ఆరా తీస్తున్న పోలీసులు, చిత్రంలో మంత్రి శ్రీనివాస్



శనివారం ఆలయంలో పరిశీలిస్తున్న మంత్రులు రామ్మోహన్ నాయుడు, లోకేష్, అనిత తదితరులు



క్షతగాత్రులను అంబులెన్స్‌లో తరలిస్తున్న దృశ్యం

# తొక్కిసలాటలో 9 మంది మృతి

>> సంఖ్య పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు. ఏకాదశి కావడంతో స్వామివారిని దర్శించుకోవడానికి భక్తులు భారీగా వచ్చారని స్థానికులు చెబుతున్నారు. ఆలయంలో ఏర్పాటు చేసి క్యూలైన్లకు సంబంధించిన రెయిలింగ్ ఊడి పడటంతో భక్తులు కిందపడిపోవడంతో తొక్కిసలాట జరిగినట్లు చెబుతున్నారు. ఆలయానికి వచ్చిన వారిలో ఎక్కువమంది మహిళా భక్తులు ఉన్నారని చెబుతున్నారు. ఈ ఆలయాన్ని 12 ఎకరాల్లో నిర్మించినట్లు చెబుతున్నారు. ఓ భక్తుడు తిరుమల శ్రీవారి ఆలయంలో దర్శనం దక్కలేదని కాశీబుగ్గలో నిర్మించినట్లు స్థానికులు చెబుతున్నారు. 12 ఎకరాల్లో రూ.10 కోట్లతో ఈ ఆలయాన్ని నిర్మించారు. ఏకాదశి రోజు ఇంతమంది భక్తులు వస్తారని అంచనా వేయకపోవడంతోనే ఈ ఘటన జరిగిందంటున్నారు. ఇది ఒక ప్రైవేటు వ్యక్తి నిర్మించిన దేవస్థానం. పలాసలో స్థిరపడిన ఒడిశా రాజ కుటుంబానికి చెందిన హరిముకుంద పండా ఈ ఆలయాన్ని నిర్మించారు. పలాస–కాశీబుగ్గ జంట పట్టణాల్లో కాశీబుగ్గ పెట్రోలు బంకు వెనుక ఉన్న పండా తోటల్లో సువిశాలమైన శ్రీ విజయ వేంకటేశ్వర స్వామి ఆలయం రూపుదిద్దుకుంది. హరిముకుంద పండా కుటుంబానికి కాశీబుగ్గలో సుమారు వందెకరాల భూమి ఉంది. ఈ 100 ఎకరాల్లో ఉండే పండాగారి కొబ్బరిఏకాదశి కావడం అందులోనూ శ్రీవారికి ప్రీతిపాత్రమైన రోజు కావడంతో భక్తులు పోటెత్తారు. ఆలయ సామర్థ్యం దాదాపు 3 వేల మంది అయితే 25 వేల వరకు భక్తులు వచ్చినట్టు సమాచారం. తోటలకు సుదీర్ఘ చరిత్ర ఉంది. అయితే, 12 ఎకరాల 40 సెంట్ల విస్తీర్ణంలో వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని పండా నిర్మించారు. ఈ ఆలయాన్ని 2023 ఆగస్టులో ప్రారంభించి భక్తులకు అందుబాటులోకి తెచ్చారు. అప్పటి నుంచీ ఈ ఆలయాన్ని జంట పట్టణాల్లోని భక్తులు తరలివస్తున్నారు. శనివారంశ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గ వెంకటేశ్వర ఆలయంలో జరిగిన తొక్కిసలాట ఘటన కలచివేసిందని సీఎం చంద్రబాబు అన్నారు. శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గ వెంకటేశ్వర ఆలయంలో తొక్కిసలాట ఘటన కలచివేసింది. ఈ దురదృష్టకర ఘటనలో భక్తులు మరణించడం అత్యంత విషాదకరం. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గాయాల పాలైన వారికి మేలైన సత్వర చికిత్స అందించాలని అధికారులను ఆదేశించారు. ఘటనా స్థలానికి వెళ్లి సహాయక చర్యలను పర్యవేక్షించాల్సిందిగా స్థానిక అధికారులను, ప్రజాప్రతినిధులను కోరినట్లు చంద్రబాబు ట్వీట్ చేశారు. ఇటు దేవాదాయశాఖ మంత్రి ఆనం నారాయణరెడ్డి, జిల్లాకు చెందిన మంత్రి అచ్చెన్నాయుడు అధికారుల్ని అడిగి మరిన్ని వివరాలు తెలుసుకుంటున్నారు. ఈ ఘటనలో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, పలాస మాజీ శాసనసభ్యుడు సీదిరి అప్పలరాజు ఘటనాస్థలికి వెళ్లారు. ఆయన స్వతహాగా డాక్టర్ కావడంతో అపస్మారక స్థితిలో ఉన్న కొంతమంది భక్తులకు సీపీఆర్ చేశారు. ఈ విపత్కర పరిస్థితిలో తన వంతు సాయం చేయడానికి ప్రయత్నించారు. అలాగే, మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యే గౌతు శిరీషలు ఘటనాస్థలిని పరిశీలించారు. సహాయక చర్యలను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు.

## మృతుల కుటుంబాలకు రూ.15 లక్షల నష్ట పరిహారం

**పలాస (శ్రీకాకుళం జిల్లా), నవంబరు 1 ప్రభాతవార్త:** శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గ వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనపై రాష్ట్ర ఐటీ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి నారా లోకేష్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దుర్ఘటన జరిగిన వెంటనే హుటాహుటిన శనివారం సాయంత్రం పలాస ఆసుపత్రికి చేరుకున్న ఆయన, సహాయక చర్యలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ మృతుల కుటుంబాలకు, క్షతగాత్రులకు ప్రభుత్వం, పార్టీ తరఫున అందించే తక్షణ సహాయాన్ని ప్రకటించారు. కాశీబుగ్గ తొక్కిసలాట దుర్ఘటనలో మృతి చెందిన 9 మంది భక్తుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.15 లక్షలు, కేంద్ర ప్రభుత్వం రూ.2 లక్షలు కలిపి మొత్తం రూ.17 లక్షల ఆర్థిక సాయం అందిస్తుందని మంత్రి లోకేష్ ప్రకటించారు. తీవ్రంగా గాయపడిన వారికి రాష్ట్రం నుంచి రూ.3 లక్షలు, కేంద్రం నుంచి రూ.50 వేలు కలిపి మొత్తం రూ.3.5 లక్షలు ఇస్తారు. మృతుల కుటుంబాలకు మట్టి ఖర్చుల కింద తక్షణ సహాయంగా రూ.పదివేలు పరిహారం లభిస్తుంది. అంతేకాక, మృతుల్లో తెలుగుదేశం పార్టీ సభ్యత్వం ఉన్న ముగ్గురు కార్యకర్తల కుటుంబాలకు పార్టీ తరఫున బీమా కింద ఒక్కొక్కరికి అదనంగా రూ.5 లక్షల చొప్పున సాయం అందుతుందని మంత్రి తెలిపారు.

**గుడి నిర్మాణంలో లోపాలపై దృష్టి :** ఈ ఘటనలో మొత్తం 16 మంది క్షతగాత్రులు కాగా, వారిలో ముగ్గురు ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లో చికిత్స పొందుతున్నారని మంత్రి తెలిపారు. ఆలయం నిర్మించి నాలుగు సంవత్సరాలు అవుతున్నప్పటికీ, ఇంత పెద్ద సంఖ్యలో భక్తులు వస్తారనే విషయాన్ని నిర్వాహకులు పోలీసులకు ముందస్తు సమాచారం ఇవ్వలేదు. దశల వారీగా గుడి నిర్మాణం జరిగింది. భారీ గేట్లు వేశారు కానీ, ఫౌండేషన్ (పునాది) బలంగా లేకపోవడం ప్రమాద తీవ్రతను పెంచింది. గుడి నిర్మాణంలో జరిగిన లోపాలపై పై అధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరుపుతారని లోకేష్ వెల్లడించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని అన్నారు. క్షతగాత్రులకు పూర్తి స్థాయిలో వైద్యంతో పాటు ఇతర సహకారం అందిస్తామని, వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఎప్పుడెప్పుడు ఏయే కట్టేరో అన్న వివరాలు తెలుసుకుంటామని, ఇటువంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మంత్రి లోకేష్ వెంట కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, హోం మంత్రి వంగలపూడి అనిత, వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సహా ఎమ్మెల్యేలు గౌతు శిరీష, మామిడి గోవిందరావు, గొండు శంకర్, బగ్గ రమణమూర్తి, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ తదితర ప్రముఖులు లోకేష్‌తో పాటు పర్యటించిన వారిలో ఉన్నారు. డిఐజి గోపీనాథ్ జట్టి, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డి వంటి ఉన్నతాధికారులు కూడా మంత్రితో పాటు ఉన్నారు.

## కాశీబుగ్గ ఘటనపై ప్రధాని మోడీ దిగ్భ్రాంతి

**న్యూఢిల్లీ, నవంబరు 1:** శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలో వేంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాట ఘటనపై ప్రధాని మోడీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటన జరగడం విచారకరమని సోషల్ మీడియా వేదికగా స్పందించారు. ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లాలో గల వేంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాట ఘటన బాధాకరం. తమ కుటుంబ సభ్యులను కోల్పోయిన వారి గురించే నా ఆలోచనంతా. క్షతగాత్రులు త్వరగా కోలు కోవాలని ప్రార్థిస్తున్నా అని మోడీ విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున, గాయపడిన వారికి రూ.50,000 చొప్పున ఎక్స్‌గ్రేషియా అందచేస్తామని పిఎంఒ కార్యాలయం ప్రకటించింది. ఈ ఘటనపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పందిస్తూ తొక్కిసలాటలో భక్తులు ప్రాణాలు కోల్పోవడం తీవ్ర దిగ్భ్రాంతి కలిగించింది. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా అని విచారం వ్యక్తం చేశారు. ఏకాదశి సందర్భంగా శనివారం వేంకటేశ్వరస్వామి ఆలయానికి భక్తులు భారీగా పోటెత్తారు. ఈ నేపథ్యంలోనే తొక్కిసలాట చోటుచేసుకుంది. పలువురుభక్తులు స్పృహతప్పి పడిపోయారు. ఈ ప్రమాదంలో పలువురు ప్రాణాలుకోల్పోయారు. మృతుల్లో ఎక్కువమంది మహిళలుఉన్నారని తెలుస్తోంది.సుమారు 20మంది గాయపడినట్లు సమాచారం.

## కాశీబుగ్గ ఆలయంలో తొక్కిసలాట విషాదకరం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

**విజయవాడ ప్రభాతవార్త ప్రతినిధి:** శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలోని శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయం వద్ద చోటుచేసుకున్న తొక్కిసలాట ఘటన తీవ్రంగా కలచివేసిందని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించారు. ఆ మేరకు ఆయన కార్యాలయం నుంచి ఒక ప్రకటన వెలువరించారు కార్తీక ఏకాదశి సందర్భంగా ఆలయానికి భక్తుల తాకిడి ఎక్కువగా ఉన్న క్రమంలో తొక్కిసలాట మూలంగా తొమ్మిది మంది మృతి చెందారని తెలిసి ఆవేదనకు లోనయ్యాను. ఈ విషాదకర ఘటనలో మృతి చెందినవారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నాను. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులకు స్పష్టం చేయడమైంది. సహాయక చర్యలు చేపట్టాలని జిల్లా అధికార యంత్రాంగానికి ప్రభుత్వం దిశానిర్దేశం చేసింది. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకొంటుంది. ప్రైవేట్ వ్యక్తుల నిర్వహణలో ఉన్న ఈ ఆలయంలో చోటు చేసుకున్న విషాదకర ఘటనపై విచారణ చేపడుతుంది. కార్తీక మాసంలో రాష్ట్రంలోని శైవ క్షేత్రాలతోపాటు, ప్రముఖ ఆలయాలకు భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుంది. క్యూ లైన్ల నిర్వహణ పకడ్బం దీగా చేపట్టాలని దేవా దాయ శాఖ అధి కారులకు సూచిస్తున్నాను. మహిళలు, చిన్న పిల్లలు, వృద్ధులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి. ఆలయ ప్రాంగణాల్లో తగిన రక్షణ చర్యలు చేపట్టాలి. భక్తుల రద్దీ ఎక్కువగాఉంటుందన్నారు.

## పోలీసు బందోబస్తుతోపాటు, మెడికల్ క్యాంప్స్ ఏర్పాటు చేయాలి

### కాశీబుగ్గ ఘటనపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి

**విజయవాడ,నవంబరు 1,ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీకాకుళంలోని కాశీబుగ్గ వేంకటేశ్వర ఆలయంలో జరిగిన తొక్కిసలాట ఘటనపై సిఎం చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈఘటన తనను కలచివేసిందన్నారు. యాత్రికులు మృతి చెందడం అత్యంత విషాదకరమని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. క్షతగాత్రులకు వెంటనే చికిత్స అందించాలని అధికారులను ఆదేశించారు. ఘటనా స్థలానికి వెళ్లి సహా యకచర్యలను పర్యవేక్షి ంచాలని స్థానిక అధికారులు, ప్రజా ప్రతినిధులకు సూచించారు.

## ఫోరెన్సిక్ అధికారికి కేంద్ర పురస్కారం

>> నివేదించటం వంటివి ఇప్పుడు సత్ఫలితాలను ఇస్తున్నాయని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఫోరెన్సిక్ సైన్స్ లాబోరేటరీ సంక్లిష్టమైన కేసుల పరిష్కారంలో దేశంలోనే ప్రథమస్థానం సాధిస్తుందని డైరెక్టర్ పాలరాజు, ఐజీపీ అభిలషించారు. ఈ అవార్డుకు ఎంపికైన ఫణిభూషణ్ ను ఈ సందర్భంగా అభినందించారు. ఈ పతకం ప్రతి సంవత్సరం అక్టోబర్ 31వ తేదీన సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ప్రకటించబడుతుంది. పనిలో నిబద్ధత, వృత్తిపరమైన ఉన్నత ప్రమాణాలను ప్రోత్సహించడానికి ఈ అవార్డు ప్రధానం చేయబడుతుందని హోం వ్యవహారాల మంత్రిత్వశాఖ తెలిపింది. ఫణిభూషణ్ మధ్యప్రదేశ్లోని డాక్టర్ హరిసింగ్ గౌర్ విశ్వవిద్యాలయం నుంచి ఫోరెన్సిక్ సైన్సులో ఎంఎస్సీ పట్టా పొందారు. ఆయన 1997 ఏపీఎఫ్ఎస్ఎల్‌లో శాస్త్రీయ సహాయకుడిగా చేరి 2005లో శాస్త్రీయ అధికారిగా ఎదిగి, అనంతరం 2013లో సహాయ సంచాలకులుగా పదోన్నతి పొందారు. 28 సంవత్సరాలకు పైగా విశిష్ట సేవలతో, టాక్సికాలజీ, సెరాలజీ, దీవితి విశ్లేషణ, నేరస్థల నిర్వహణ రంగాలలో విశేష నైపుణ్యం సంపాదించి, అనేక క్లిష్టమైన కేసుల పరిష్కారంలో టెక్నికల్ మార్గ దర్శకత్వం అందించారు.

## ప్రపంచ పర్యాటకంలో ఎపిని నిలబెడతాం

>> కందుల దుర్గేష్ ప్రకటనలో పేర్కొన్నారు. కేంద్ర సహకారం, సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ల నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పర్యాటక రంగానికి తీసుకుంటున్న చర్యలను వరల్డ్ ట్రావెల్ మార్కెట్ వేదికగా వినిపించి ఏపీ పర్యాటక రంగాన్ని సరికొత్తగా పరిచయం చేస్తామన్నారు. ఏపీ పర్యాటక రంగాన్ని విశ్వవ్యాప్తం చేయడం వల్ల విదేశీ పర్యాటకుల తాకిడి పెరిగి పర్యాటక రంగం అభివృద్ధి చెందుతుందని, తద్వారా రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సైతం పెరుగుతాయని భావిస్తున్నట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు. పర్యటనలో మంత్రి కందుల దుర్గేష్ తో పాటు పర్యాటక శాఖ ప్రత్యేక కార్యదర్శి అజయ్ జైన్ పాల్గొననున్నారు. మంత్రి కందుల దుర్గేష్ ను వరల్డ్ ట్రావెల్ మార్కెట్ 2025లో పాల్గొనేందుకు అనుమతిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో నవంబర్ 2వ తేదీన లండన్ పర్యటనకు బయలుదేరనున్నారు.

## కాశీబుగ్గ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన

**విజయవాడ,నవంబరు 1,ప్రభాతవార్తప్రతినిధి:** కాశీబుగ్గ ఆలయంలో తొక్కిసలాట ఘటనపై ప్రభుత్వం శనివారం ప్రకటన చేసింది. నేడు ఆలయానికి 15వేల మంది ప్రజలు వచ్చారని అధికారులు వెల్లడించారు. రెయిలింగ్ ఊడి పడటంతో తొక్కిసలాట చోటు చేసుకుందని, ఘటనా స్థలంలో ఏడుగురు, పలాస ఆస్పత్రిలో చికిత్సపొందుతూ ఇద్దరు ప్రాణాలు కోల్పోయినట్లు తెలిపారు.

## రాష్ట్రంలో 21 మంది ఐపిఎస్‌ల బదలీ

**విజయవాడ,నవంబరు 1,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో 21మంది ఐపిఎస్‌లను బదలీ చేస్తూ శనివారం బాగా పొద్దుపోయిన తరువాత ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. విశాఖ నగర డిప్యూటీ కమీషనర్‌గా మణికంఠ చందోలు, విజయవాడ డిప్యూటీ కమీషనర్‌గా కృష్ణకాంత్ పటేల్, సైబర్ క్రైమ్ సీఐడీ ఎస్పీగా ఆదిరాజ్ సింగ్ రాణా, ఇంటెలిజెన్స్ ఎస్పీగా కె.శ్రీనివాస రావు, ఏసీబీ జాయింట్ డైరెక్టర్ ఈజీ అశోక్ కుమార్ నియమితులయ్యారు. మిగిలిన బదిలీల వివరాలు తెలియవలసి ఉంది.

## భిక్షాటన నివారణ చట్టం అమలులోకి

>> బాధపడుతున్న వారిని లక్ష్యంగా పెట్టుకుని, వారికి ఆహారం, ఆవాసం, ఉపాధి అవకాశాలు కల్పించే వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఈ చట్టం నిర్దేశిస్తోంది. ఈ చట్టాన్ని అమలు చేయడానికి మహిళా, బాలలు సంక్షేమ శాఖ, పోలీసు శాఖలు కలిసి పనిచేస్తాయి. పోలీసులు భిక్షాటన చేస్తున్న వారిని గుర్తించి, మొదట పునరావాస కేంద్రాలకు పంపుతారు. రెండోసారి మళ్లీ చేస్తే జరిమానా రూ.500 నుంచి రూ.5,000 వరకు లేదా జైలు శిక్ష 3 నుంచి 6 నెలలు విధిస్తారు. మాఫియా గ్యాంగ్‌లు లేదా వ్యవస్థీకృత భిక్షాటనలో పాల్గొంటే, ఐపిసి సెక్షన్ 370 ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటారు. భిక్షాటన చేసేవారిని గుర్తించి, వారి వివరాలు సేకరించి, పునరావాస కేంద్రాల్లో ఉంచుతారు. ఇక్కడ వారికి వైద్య సేవలు, వృత్తి శిక్షణ, ఉపాధి అవకాశాలు అందిస్తారు. ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 50కి పైగా పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రణాళిక రచించింది. భిక్షాటన సామాజిక సమస్య.. శిక్షి ంచడం ద్వారా కాకుండా.. సహాయం చేయడం ద్వారా నిర్మూలించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో సెప్టెంబర్ 19న ఈ బిల్‌ను పాస్ చేశారు. దీనికి ముందు, రాష్ట్రంలో భిక్షాటన సంఖ్య 20 పెరిగినట్టు ఎన్‌సీఆర్బీ డేటా సూచిస్తోంది. విజయవాడ, విశాఖపట్నం, గుంటూరు వంటి నగరాల్లో మాఫియా గ్యాంగ్‌లు పిల్లలు, మహిళలను బలవంతంగా భిక్ష చేయించడం సాధారణమైంది. ఈ సవరణలు, వికలాంగులు, కుష్టరోగులపై ఉన్న వివక్షా పదాలను తొలగించి, వారిని కూడా పునరావాసంలో చేర్చనున్నారు. భారతదేశంలో భిక్షాటనకు సంబంధించి కేంద్ర చట్టం లేదు, కానీ రాష్ట్రాలు , కేంద్రపాలిత ప్రాంతాలు తమ సొంత చట్టాల ద్వారా దీన్ని నిషేధిస్తున్నాయి. ఎక్కువగా బాంబే ప్రివెన్షన్ ఆఫ్ బెగ్గింగ్ యాక్ట్, 1959ను మోడల్‌గా తీసుకుని రూపొందించిన ఈ చట్టాలు, భిక్షాటనను నేరంగా పరిగణించి, శిక్షలు (జరిమానా, జైలు) , పునరావాసం కల్పించే వ్యవస్థలను ఏర్పాటు చేస్తున్నాయి.2011 జనాభా లెక్కల ప్రకారం, దేశవ్యాప్తంగా 4.13 లక్షల మంది భిక్షాటన చేసేవాళ్లురు ఉన్నారు. ఈ సమస్యను పరిష్కరించడానికి 2022 రాష్ట్రాల కేంద్రపాలిత ప్రాంతాలు చట్టాలు రూపొందించాయి. ఆంధ్రప్రదేశ్‌లో భిక్షాటన నివారణ (సవరణ) చట్టం–2025 అమలుచేసే దిశకు ఉపక్రమించారు.

## తిరుమలలో కొనుగోళ్ల కుంభకోణం

>> గతంలో సభ్యులుగా పనిచేసిన కొందరు అధికారులపై శాఖాపరంగా చర్యలు తీసుకుని ఆయా స్థానాల నుండి తప్పించనున్నారనేది టిటిడిలో గుప్పుమంటోంది. ప్రాథమిక విచారణలోనే ఈ అవినీతి వెలుగుచూసిందంటే ఇప్పుడు లోతుగా చేపట్టే విచారణలో ఏప ముడి సరుకుల కొనుగోళ్ళలో ఎంతమేరకు అవినీతి జరిగిందనేది బయటకు రానున్న విషయం. ప్రతి ఏటా తిరుమల ఆలయంలో లడ్డూల తయారీకి, శ్రీవారికి నైవేద్యాల ప్రసాదాలు, అన్నప్రసాదాల తయారీకి నెయ్యితోబాటు ఎండుద్రాక్ష, జీడిపప్పు, యాలకులు, బెల్లం, చక్కెర,బియ్యం, పప్పుదినుసులు వంటివి టెండర్ల రూపంలో కొనుగోలుచేస్తారు. మరీ టెండర్‌దారుల నుండి కూడా ఏమేరకు అక్రమాలు వసూలుచేశారనేది ఇప్పుడు టిటిడిని కుదిపేస్తున్న విషయం. ఇప్పటికే 2020 నుండి 2024వరకు టిటిడికి కల్తీనెయ్యి సరఫరా చేయడం, దాని పరిణామాలపై సుప్రీంకోర్టు ధర్మాసనం కలుగజేసుకుని సిబిఐ సిట్ విచారణకు ఆదేశించడం జరిగింది. సిట్ అధికారుల లోతైన దర్యాప్తులో సంచలన విషయాలు, అక్రమాలు వెలుగుచూస్తున్నాయి. భారీగా కమీషన్లు ముట్టుకున్న వారిని కటకటాల్లోకి పంపుతున్నారు. ఇంకొందరిని త్వరలోనే పంపడానికి చర్యలు తీసుకుంటున్నారు. టిటిడికి కొనుగోళ్ళలో అక్రమాలు జరిగాయనే విషయం వెలుగుచూడటం,దేవుని సొమ్ముకే శఠగోపం పెట్టిన ఘనులను తేల్చనున్నారు. ఏడుకొండల వేంకటేశ్వరస్వామి వడ్డీకాసుల వాడిగా భక్తుల నుండి మొక్కుబడులు వసూలు చేస్తాడనే విశ్వాసం వుంది.

అయితే ఆయన ఖజానాకే ఏకంగా దోపిడీ చేసిన వారంతా ఎంతటివారనేది ఇప్పుడు తేల్చాల్సిన అంశం. ప్రముఖులు శ్రీవారి దర్శనార్థం తిరుమలకు వచ్చిన సందర్భంలో వారికి మర్యాదపూర్వక స్వాగతం పలికి దుశ్శాలువలతో సన్మానించే శాలువల ఖరీదు మార్కెట్లో నాణ్యమైనవి 300-350 రూపాయలు లోపేఉంటే, 1,300 రూపాయలు వెచ్చించికొనుగోలుచేశారనేది ఇప్పుడు అక్రమాలకు పరాకాష్టగా మారింది. కొనుగోళ్ళలో భారీ అక్రమాలపై ఏసిబి విచారణలో బయటకు రానుంది.

### వారం - వర్జ్యం

02-11-2025, ఆదివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయణం
శరద్ ఋతువు, శుక్లపక్షం
ఏకాదశి ఉ.7.32, ద్వాదశి తె.5.07
పూర్వాభాద్ర సా.5.39, స్వాతి కార్తె
వర్జ్యం : రా.7.00-9.13
దు.సా.4.01-4.50
రాహుకాలం - సా.4.30-6.00

### వార్తాఫలం

**మేషం :** దూర ప్రయాణాలలో తొందర పాటు వద్దు. బంధువుల కలయిక. అరుదైన ఆహ్వానాలు అందుకుంటారు.

**వృషభం:** ఇబ్బందులలో పడిన మీ ఆత్మీయ వర్గానికి రహస్యంగా పరోక్షంగా సహాయ పడతారు. వాహన సౌఖ్యం కలుగుతుంది.

**మిథునం:** అనుకోని సమస్యలు ఎదురైనా చాకచక్యంగా ఎదుర్కొంటారు. వృత్తి, వ్యాపారాలు అభివృద్ధిచెందుతాయి.

**కర్కాటకం:** బంధువుల నుండి కీలక సమాచారం అందుకుంటారు. సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు.విహారయాత్రలు చేస్తారు.

**సింహం:** భాగస్వామ్య వ్యాపారాలలో స్వల్ప మార్పులు వుంటాయి. ఉద్యోగ, విద్యావకాశాలు లాభిస్తాయి.కొత్త వస్త్రాలు కొనుగోలు.

**కన్య :** నూతన ఒప్పందాలలో కాస్త నిదానం అవసరం. వాహనయోగం. దీర్ఘ కాలిక ఋణాలు తీరి ఊరటచెందుతారు.

**తుల:** కుటుంబ సభ్యుల నుండి ప్రోత్సాహం లభిస్తుంది. ధనలాభం. కోర్టు వివాదాలనుండి బయటపడతారు.

**వృశ్చికం:** నూతన పెట్టుబడులకు అనుకూలమై కాలం.శుభకార్యాలలో పాల్గొంటారు. అనుకోని ఆహ్వానాలు అందు కుంటారు.

**ధనుస్సు:** నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. ఉద్యోగాలలో పదోన్నతులు. వృత్తి, వ్యాపారాలు విస్తరిస్తారు.

**మకరం:** భాగస్వామ్య వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. కాంట్రాక్టులు దక్కించు కుంటారు. సంగీత సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు.

**కుంభం:** వివాదాస్పద అంశాలు ఎదురయినప్పుడు సమాధానం ఇవ్వక మౌనం వహించండి. ధన, వస్తు లాభాలు పొందుతారు.

**మీనం:** దూర ప్రాంతంలోని సన్నిహిత వర్గం ద్వారా మాట సహాయం పొందుతారు. వస్తువులను కొనుగోలు చేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## నేడు నింగిలోకి జిశాట్-7ఆర్

>> ఈ ఉపగ్రహాన్ని రూపొందించారు. ఇస్రో ఛైర్మన్ వి.నారాయణన్ ఆధ్వర్యంలో ఇస్రో శాస్త్రవేత్తల బృందం ఈ కమ్యూనికేషన్ ఉపగ్రహాన్ని అభివృద్ధి చేసింది. ఈ ప్రయోగం సక్సెస్ అయితే పూర్తి స్వదేశీ సాంకేతికత సాధించిన విజయంగా ఇస్రో తన ఖాతాలో వేసుకుంటుంది. ఇస్రో ఛైర్మన్ శ్రీహరికోటకు చేరుకుని ప్రయోగానికి సంబంధించిన ప్రక్రియను ఇస్రో శాస్త్రవేత్తల బృందంతో కలిసి పర్యవేక్షిస్తున్నారు. ఆదివారంసాయంత్రం 5 గంటల 26 నిమిషాలకు 4,400కేజీల బరువైన ఉపగ్రహాన్ని (సిఎంఎస్03) నింగిలోకి పంపనున్నారు.

# మొంథా బాధితులను ఆదుకొంటాం

>> పరిశ్రమ కూడా అనంతపురం జిల్లాకు వచ్చిందన్నారు. ప్రజల ధనం పైసా కూడా వృధా కాకుండా, పేదలకు సంక్షేమం అందించేలా సుపరిపాలన అందిస్తున్నా మన్నారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా పేదలకు పెన్షన్ పంపిణీ కార్యక్రమం వాయిదా వేయబో మన్నారు. గత రెండు రోజులుగా పెద్దఎత్తున తుఫాన్ వచ్చినా ప్రాణాలు కాపాడాలని ప్రయత్నం చేసామని , అయినా ఇద్దరు చనిపోయారన్నారు. రాష్ట్రంలో వైసిపి ఒక ఫేక్ పార్టీ అని, వారికి ఏమీ దొరకటం లేదనీ, వారి జీవితమే ఫేక్ అన్నారు. వివేకానంద రెడ్డిని గొడ్డలితో చంపి తనపై నెట్టేశారనీ, సీఎంగా నన్నూ మోసం చేశారన్నారు. సాక్షిలో గుండెపోటు అని వస్తే నేనూ నమ్మేశాననీ, నేనెప్పుడూ రాగద్వేషాలతో పనిచేయనన్నారు. ఓ సర్కిల్ ఇనస్పెక్టర్ ను దగ్గర పెట్టుకుని రక్తం పడిన గదిని కడిగి ఆధారాలు చెరిపేసారన్నారు. వివేకా కుమార్తె ఫిర్యాదు చేసిన తర్వాత అప్పుడు గొడ్డలి పోటని ప్లేటు ఫిరాయించారనీ, అలాంటి వాళ్లకు రాజకీ యాలు చేసేందుకు, పార్టీ నడిపేందుకు అర్హత ఉందా? అని ప్రశ్నించారు.కర్నూలులో బస్సు దగ్ధం ఘటన జరిగితే అందులోనూ ఫేక్ ప్రచారాలకు తెరతీశారన్నారు. ఆంధ్రప్రదేశ్ కు చెందిన వ్యక్తి ఒడిశాలో బస్సు రిజిస్ట్రేషన్ చేసి హైదరాబాద్ నుంచి బెంగుళూరు మధ్య నడుపుతున్నారనీ, ఏపీలో ప్రమాదం జరిగితే దానిపై కూడా ఫేక్ ప్రచారం చేస్తున్నారన్నారు. వీరి గురించి ప్రతిరోజు చెప్పు కోవాలా అని ప్రశ్నించారు.ప్రజల ప్రయోజనాలకు నష్టం జరుగు తుందని అనుకుంటే ఎంతటి వారినైనా ఢీ కొంటానన్నారు. రాయ లసీమ ఫ్యాక్షన్‌ను, హైదరాబాద్‌లో మత విద్వేషాలు, నక్సల్స్ సమస్యనూ అణచివేశామని, అందుకే అలిపిరిలో నాపై క్లైమోర్ మైన్స్ పేల్చారన్నారు. వైసీపీకి ఓ పాంప్లెట్ ఉంది. ఓ ఛానల్ కూడా ఉంది. కానీ ఆ వ్యక్తులు బయటకు వచ్చి మాకు ఛానల్ లేదు, పేపర్ లేదని ఫేక్ ప్రచారం చేసుకుంటున్నారు. వాహనాల రిజిస్ట్రే షన్ల అంశంపైనా కేంద్రానికి కూడా ఓ లేఖ రాస్తాననీ, పేపర్, ఛానల్ ద్వారా శవరాజకీయాలు చేస్తే తీవ్ర పరిణామాలు ఉం టాయని హెచ్చరించారు. అడుగడుగునా సీసీ కెమెరాలు, ఆధారాలు ఉన్నాయనీ, అన్నిటినీ బయటపెడతా మన్నారు. అమాయకులను మోసం చేస్తూ కులం, మతం, ప్రాంతం పేరుతో చిల్లర రాజకీ యాలు చేస్తున్నారనీ మండిపడ్డారు. శనివారం ఓ ప్రయివేటు వ్యక్తి ఏర్పాటు చేసిన కాశిబుగ్గ వెంకటేశ్వర దేవాలయంలో కార్తీక మాసం సందర్భంగా తొక్కిసలాట జరిగి 9 మంది చనిపోవడం, 5 మంది గాయపడడం చాలా బాధాకర మన్నారు.ప్రాణాలు చాలా ముఖ్యం మని, మనంకూడా బాధ్యతగా ఉండాల్సి న అవసరం ఉంది అన్నారు. ఇందుకు కారణమైన వారిని అదుపులోకి తీసుకుని విచారణ చేసి చర్యలు తీసుకుంటామన్నారు. చనిపోయిన కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ, వారి ఆత్మ శాంతి కలగాలనీ ప్రార్థిస్తున్నాను అన్నారు. ఈ సందర్భంగా దేవుని సన్నిధిలో చనిపోయిన వారికి నివాళులు అర్పిస్తూ 2 నిమిషాలు మోనం పాటించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ, జిల్లా ఇన్చార్జ్ మంత్రి అనగాని సత్యప్రసాద్, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ , చేనేత జౌళి శాఖ జిల్లా మంత్రి సవితమ్మ, హిందూపూర్ ఎంపి బి. కే. పార్థసారథి, జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్, ఎస్పీ ఎస్ సతీష్ కుమార్, జేసి మోర్య భరద్వాజ్, కదిరి, రాప్తాడు, పుట్టపర్తి ఎమ్మెల్యేలు కందికుంట వెంకటప్రసాద్, పరిటాల సునీతమ్మ, పల్లె సింధూర రెడ్డి, ఆర్డీవోలు వివిఎస్ శర్మ, సువర్ణ ఆనంద కుమార్, మహేష్, మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప, మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డి, కదిరి, మడకశిర మాజీ ఎమ్మెల్యేలు పార్థసారథి, ఈరన్న, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, బీజేవైఎం నాయకులు వంశీ, రాష్ట్ర మైనార్టీ అధ్యక్షురాలు పర్వీన్ భాను, పెనుకొండ ఉప్పర కార్పొరేషన్ చైర్మన్ వెంకట రమణ తదితరులు ఘనంగా స్వాగతం పలికారు.

## నా కుటుంబాన్ని టార్గెట్ చేసిన గత ప్రభుత్వం

>> నమోదు చేశారని ఆయన ఆరోపించారు. గత ప్రభుత్వ పాలనలో జరిగిన పరిణామాలను ప్రస్తావించారు. ఆ సమయంలో తనను మాత్రమే కాకుండా, చివరికి తన కుటుంబాన్ని కూడా టార్గెట్ చేశారని, వారిపై క్రిమినల్ కేసులు బనాయించారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆయన వ్యాఖ్యలు ప్రస్తుతం రాజకీయ, న్యాయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. రాజధాని అమరావతి నిర్మాణం రైతుల కష్టం, త్యాగాల పునాదులపై జరుగుతోందని జస్టిస్ రమణ అన్నారు. దేశ స్వాతంత్రం వచ్చిన తర్వాత ఒక రాజధాని కోసం ఇంత సుదీర్ఘంగా పోరాటం చేసిన ఘనత అమరావతి రైతులదేనని కొనియాడారు. కష్టకాలంలో న్యాయ వ్యవస్థపై రైతులు నమ్మకం ఉంచినందుకు వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.అమరావతి రైతుల పోరాట సమయంలో తనను మాత్రమే కాకుండా, చివరికి తన కుటుంబంపైన గురిపెట్టి అనేక ఆరోపణలు చేశారన్నారు. వారిపై క్రిమినల్ కేసులు బనాయించారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆయన వ్యాఖ్యలు ప్రస్తుతం రాజకీయ, న్యాయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. రాజధాని అమరావతి నిర్మాణం రైతుల కష్టం, త్యాగాల పునాదులపై జరుగుతోందని జస్టిస్ రమణ అన్నారు. దేశ స్వాతంత్రం వచ్చిన తర్వాత ఒక రాజధాని కోసం ఇంత సుదీర్ఘంగా పోరాటం చేసిన ఘనత అమరావతి రైతులదేనని కొనియాడారు. కష్టకాలంలో న్యాయ వ్యవస్థపై రైతులు నమ్మకం ఉంచినందుకు వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. భాష. సంస్కృతి. సంప్రదాయాలకు యువత ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. గమ్యం నిర్దేశించుకున్నప్పుడు ఆ దిశలో శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు.

# దేశంలో మొదటి హెల్త్‌వర్సిటీ

## 39 యేళ్లుగా వైద్య సేవలందిస్తున్న ఎన్టీఆర్ ఆరోగ్యవిశ్వవిద్యాలయం

### - రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ కొత్త మధు మూర్తి


ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీ 39 వ వార్షికోత్సవాన్ని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభిస్తున్న రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ కొత్త మధు మూర్తి

**విజయవాడ,నవంబరు1, ప్రభాతవార్తప్రతినిధి:** అందుబాటులోకి వచ్చిన కొత్త సాంకేతిక పరిజ్ఞానం వల్ల నేడు మూరుమూల పల్లెలకు కూడా వైద్యం అందుబాటులోకి రావడం మంచి పరిణామమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ కే. మధు మూర్తి తెలిపారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీ 39 వ వార్షికోత్సవాన్ని ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీలోని ఆలోచనా హాలులో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ కే. మధు మూర్తి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆరోగ్య విద్యకు ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడిన భారతదేశంలోని మొట్టమొదటి విశ్వవిద్యాలయం ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీ అని అన్నారు. రాష్ట్రంలో ప్రతి జిల్లాలో మెడికల్ కాలేజీ రావడం వల్ల వైద్య సేవలు సామాన్యుడుకు కూడా అందుబాటులోకి వస్తున్నాయన్నారు. వైద్య రంగంలో నూతన సాంకేతి విజ్ఞానాన్ని ఉపయోగించుకుని ముందుకు వెళ్లాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. సమైక్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం రోజైన నవంబర్ 1 న ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం ఆవిర్భావ దినోత్సవం జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు.. అందరికీ అందుబాటు లో క్వాలిటీ ఎడ్యుకేషన్ అందించాలని యూనివర్సిటీ ఏర్పాటు చేశారన్నారు. దేశం లో మొదటి సారి మెడికల్ ఎడ్యుకేషన్ లో యూనివర్సిటీ ఏర్పాటు చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి దివంగత ఎన్టీ రామారావు దక్కుతుందన్నారు. రానున్న రోజుల్లో టెక్నాలజీ అభివృద్ధి చెంది హెల్త్ కేర్ అందరికీ అందుబాటులోకి వస్తుందన్నారు.. కోవిడ్ టైమ్ లో మెడికల్ కేర్ ప్రొఫెషనల్స్ అందరికీ అందుబాటులోకి వచ్చాయన్నారు. క్వాంటమ్ టెక్నాలజీ, ఏఐ ను యువత అవకాశాలను అందిపుచ్చుకుని ముందుకు వెళ్లాలన్నారు. డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ జి. రఘునందన్ మాట్లాడుతూ రాష్ట్రం లో వైద్య విద్యలో యూజీ, పీజీ సీట్లు పెరగటం సంతోషదాయకమన్నారు.. అదేవిధంగా ఎన్జీఆర్ హెల్త్ యూనివర్సిటీ కి మా సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు.. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీ ఉపాధ్యక్షులు డా. పి. చంద్రశేఖర్ మాట్లాడుతూ 1986 నవంబర్ 1 న ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీ ని మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు ప్రారంభించారన్నారు. యూనివర్శిటీని స్థాపించి 39 సంవత్సరాలు పూర్తి చేసుకుందన్నారు. వచ్చే ఏడాదికి 40 సంవత్సరాలు పూర్తి అవుతాయని ఆ ఏడాదిని ఘనంగా సెలబ్రేషన్స్ చేస్తామన్నారు. యూనివర్శిటీ పరిధిలో 554 కాలేజీలు పనిచేస్తున్నాయన్నారు. యూనివర్శిటీలో రీసెర్చ్ కార్యక్రమాలను ప్రోత్సహిస్తామన్నారు. ఇందుకోసం కొంత బడ్జెట్ ను కూడా అందిస్తున్నామన్నారు. సైకాలజీలో ఎం.ఫిల్ కోర్సు ను ప్రారంభిస్తున్నామన్నారు. యూనివర్శిటీకి అమరావతిలో రాష్ట్ర ప్రభుత్వం భూములను కేటాయిస్తుందని, అందుకు రాష్ట్ర గవర్నర్ కు ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. రాష్ట్ర గవర్నర్ ను ఇటీవల కలిసినప్పుడు యూనివర్శిటీ పాలనపై ఆయన చాలా సంతోషం వెలిబుచ్చారన్నారు. అన్ని మెడికల్ కాలేజీల్లో ఎమర్జెన్సీ మెడిసిన్స్ ను ఏర్పాటు చేస్తామన్నారు. యూనివర్శిటీలో పనిచేసిన మాజీ ఉద్యోగులకు ఒక ఏసీ రూమును ప్రారంభించి వారికి అందుబాటులో ఉంచడం ఆనందించదగ్గ విషయమన్నారు. తొలుత యూనివర్శిటీ ప్రాంగణంలో గల మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు విగ్రహానికి ఉద్యోగులతో కలిసి పూలమాలలు అర్పించారు. కార్యక్రమంలో ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీ రిజిస్ట్రార్ డాక్టర్ వి. రాధికా రెడ్డి, సైకియాట్రిస్ట్ ఎండ్ల రామసుబ్బారెడ్డి, ఐఆర్‌సీఎఫ్ చైర్మన్ చక్రధర్ రావు, యూనివర్శిటీ ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శ్రీకాకుళం ప్రమాదం దురదృష్టకరం :హోంమంత్రి అనిత

**విజయవాడ,నవంబరు 1,ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీకాకుళంలో జరిగిన ఘటన చాలా దురదృష్ట మని హోంమంత్రి అనిత వ్యాఖ్యానించారు. అధికారులు చెప్పిన సమాచారం ప్రకారం నాలుగు నెలల క్రితమే ఆలయం తెరిచారని తెలిపారు. శనివారం ఏకాదశి కావడం వల్ల మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో గుడికి వచ్చారని వెల్లడించారు. వేంకటేశ్వర స్వామి దర్శనానికి భక్తులు వెళ్లిన సమయంలో ఈ తొక్కిసలాట జరిగిందని వివరించారు. మొదటి అంతస్తులో స్వామివారి ఆలయం ఉంటుందని.. మెట్లు ఎక్కే సమయంలో రైలింగ్ విరిగిపడి ఈ దుర్ఘటన జరిగిందని వెల్లడించారు. రైలింగ్‌తో పాటు భక్తులు పడిపోవడంతోనే ఇంతమంది చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై సమగ్ర విచారణకు డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారని పేర్కొన్నారు భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా గట్టి చర్యలు తీసు కుంటామని హోంమంత్రి స్పష్టం చేశారు. ఒకేసారి 15 వందల మంది వచ్చేసరికి తోపు లాట జరిగిందని చెప్పుకొచ్చారు. ఏది ఏమైన ప్పటికీ ఇది చాలా విషాదకర ఘటన అని తెలి పారు. భక్తులు ఎవరూ ఆందోళనకి గురికావొద్దని ధైర్యం చెప్పారు. ఫైర్, పోలీస్ శాఖల అధి కారులు తక్షణం సహాయ కార్యక్రమాలు చేపట్టా రని పేర్కొన్నారు. ఈ ఘటనలో చనిపోయిన కుటుంబసభ్యులందరికీ తన ప్రగాఢమైన సానుభూతి తెలిపారు. సింహాచలం, తిరుపతి ఘటనల తర్వాత ప్రత్యేక చర్యలు తీసుకుంటు న్నామని చెప్పుకొచ్చారు. పర్వదినాల సమ యంలో ప్రత్యేక భద్రత ఏర్పాట్లు సైతం ఏర్పాటు చేస్తున్నామని హోంమంత్రి వంగల పూడి అనిత స్పష్టం చేశారు.

# తిరుమల సమాచారం

## మహిళల బిసిసిఐ ప్రపంచకప్‌లో భారత్ విజయం సాధించాలి

### - అలిపిరి వద్ద కొబ్బరికాయలు కొట్టిన క్రీడాకారులు



**తిరుమల,నవంబర్ 1ప్రభాత వార్త ప్రతినిధి:** మహిళ బిసిసిఐ ప్రపంచ కప్‌లో భారత్‌జట్టు విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ క్రీడా కారులతో కలసి శనివారం ఉద యం తిరుపతి అలిపిరి పాదాల మండపం వద్ద కొబ్బరికాయలు కొట్టి మొక్కుకున్నారు. ఆస్ట్రేలి యాపై ఘనవిజయం సాధించి ఫైనల్స్‌కు చేరుకున్న భారత మహిళ జట్టు ఫైనల్ ఆటలో కూడా తప్పక విజయంసాధిస్తుందని ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ సంయుక్తకార్యదర్శి విజయ్‌కుమార్ తెలిపారు. బిసిసిఐ నిర్వహించిన మహిళ ప్రపంచకప్ ఆటలో ఐదు మ్యాచ్‌లు విశాఖపట్నంలో జరిగేందుకు ఏసిఎ అధ్యక్షుడు కేశినేని శివనాథ్(చిన్ని),కార్యదర్శి సాన సతీశ్‌బాబు విశేష కృషి చేశారన్నారు. అందులో మన మహిళ జట్టు ఎక్కువ మ్యాచ్‌లు విశాఖపట్నంలో ఆడటం గొప్ప విషయమన్నారు.

విశాఖలో మ్యాచ్ ఆడేందుకు వచ్చిన మహిళ క్రీడాకారులను,వారి కుటుంబసభ్యులను అన్ని విధాలా ప్రోత్సహించిన ప్రజలకు ధన్యవాదాలన్నారు. భారతమహిళ జట్టు ప్రపంచకప్‌లో తప్పక విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరుజిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాసమూర్తి,కార్యదర్శి సతీశ్‌కుమార్‌యాదవ్, సంయుక్తకార్యదర్శి హరిప్రసాద్,సభ్యులు, మహిళ క్రికెటర్లు పాల్గొన్నారు.

## నేటి వేకువజామున ఉగ్రశ్రీనివాసమూర్తి ఊరేగింపు

**తిరుమల,నవంబర్ 1ప్రభాతవార్తప్రతినిధి:** కార్తీకమాసంలో పవిత్రమైన ద్వాదశి ఘడి యల్లో కైశిక ద్వాదశి ఉత్సవం తిరుమలలో అత్యంత వేడుకగా జరుగుతుంది.
ఆదివారం (నేటి)వేకువజామున సూర్యో దయానికి ముందే ఉగ్రశ్రీనివాసమూర్తి ఉభయ దేవేరులతో కలసి ఆలయ మాఢవీధుల్లో ఊరేగిస్తారు. భక్తులకు దర్శనం కల్పిస్తారు. వైష్ణవక్షేత్రాల్లో కైశిక ద్వాదశి అత్యంత పవిత్రమైనది. ఏడాదిలో ఒక్కరోజు మాత్రమే ఉగ్రశ్రీనివాసమూర్తి ఆల యం నుండి వెలుపలకు వచ్చి ఊరేగింపు ఉంటుంది. మిగిలిన రోజుల్లో మలయప్ప స్వామి ఉత్సవమూర్తులు ఊరేగిస్తారు.



## ఇస్రో చరిత్రలో మొదటిసారి భారీ ప్రయోగం

### -4,400కిలోల బరువుతో సమాచార ఉపగ్రహం :ఇస్రో చైర్మన్ నారాయణన్

**తిరుమల, నవంబర్1, ప్రభాతవార్తప్రతినిధి:** భారత అంతరిక్ష పరిశోధనసంస్థ (ఇస్రో)మొదటిసారిగా భారీ ఉపగ్రహ ప్రయోగం చేపడుతోందని, 4,400 కిలోల బరువుతో సమాచార ఉపగ్రహం నేటి సాయంత్రం ప్రయోగిస్తామని ఇస్రో చైర్మన్ వి.నారాయణన్ తెలిపారు. అత్యంత బరువైన పేలోడ్లను అంతరిక్షంలోకి మోసుకెళ్ళే ఎల్‌విఎం 3-ఎం5రాకెట్‌ను ఇస్రోకేంద్రంలోని రెండవ ప్రయోగ వేదిక నుండి నేటి సాయంత్రం 5.26గంటలకు ప్రయోగి స్తామ న్నారు. ఈ ప్రయోగానికి ముందు కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులందుకునేందుకు శనివారం ఉదయం ఇస్రో చైర్మన్ నారాయణన్, శాస్త్రవేత్తలు ఏకె పాత్ర, యశోధ,శ్రీనివాసమూర్తితో కలసి తిరుమలకు వచ్చారు. ఉదయం నైవేద్యవిరామసమయంలో ఎల్‌విఎం-3 ఎం5 రాకెట్ నమూనాను శ్రీవారి పాదాలచెంత ఉంచి ప్రత్యేక పూజలు చేశారు. ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రయోగం విజయవంతం కావాలని వేడుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు వారికి దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# కల్తీనెయ్యి సరఫరా వెనుక ఇక కీలక వ్యక్తుల విచారణ?

### - సూత్రధారుల వాటాలపై నిగ్గుతేల్చనున్న సిట్



**తిరుమల,నవంబర్ 1ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల లడ్డూల తయారీలో కల్తీనెయ్యి సరఫరా చేసిన బాగోతంలో ఇప్పుడు కీలకమైన కొందరు సూత్రధారులతోబాటు టిటిడి అధికారుల పాత్రపై కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికే కల్తీనెయ్యి వ్యవహారం పలు మలుపులుతిరిగి టిటిడి మాజీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి పాత్ర వరకు సిట్ అధికారులు ఆధారాలు సేకరించారనేది సమాచారం. అయితే 2019వ సంవత్సరంలో టిటిడిలో వైవి సుబ్బారెడ్డి చైర్మన్‌గా 38మంది వరకు జంబో పాలకమండలి ఏర్పాటైంది. ఆ పాలకమండలి కొలువుదీరిన తరువాత 2020వ సంవత్సరం నుండి టిటిడికి తిరుమల ఆలయానికి అవసరమైన నెయ్యి సరఫరాకు టెండర్లు పిలవడం, టెండర్లలో పాల్గొన్న డెయిరీ సంస్థల యాజమాన్యం టిటిడి నిబంధనలు ఉల్లంఘించి నాణ్యతలేని నెయ్యిసరఫరాచేశారనేది ప్రధాన ఆరోపణ. అయితే ఈ వ్యవహారంలో గత బోర్డు సభ్యుల పాత్రకంటే కూడా అప్పటి టిటిడి అధికారుల పాత్ర కీలకమనేది సంచలనంగా మారింది. పలువురి రిమాండ్ రిపోర్టు ఆధారంగా టిటిడి అధికారుల పాత్రపై కూడా పలు అనుమానాలు సిట్ అధికారులు వ్యక్తం చేస్తున్నారనేది తెలుస్తోంది. త్వరలోనే టిటిడి అధికారులు,మాజీ అధికారుల అరెస్ట్ తప్పదనేది పెద్ద చర్చమొదలైంది. కల్తీనెయ్యి సరఫరాలో కీలకమైన మాజీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి ఆంతరంగికుడు, వ్యక్తిగత సహాయకుడు చిన్నఅప్పన్నను, పలువురు డెయిరీ ప్రతినిధులను సిబిఐ సిట్ అరెస్ట్ చేసి రిమాండ్‌లో పెట్టింది. ఇప్పటికే గత పదినెలలుగా సిట్ అన్ని కోణాల్లో పూర్తిస్థాయిలో లోతుగా దర్యాప్తుచేపట్టి నివేదికలు సిద్ధం చేసి వరుసక్రమంలో నోటీసులు జారీచేసి అరెస్ట్‌లు చేస్తోంది. రానున్న రెండుమూడు రోజుల్లో సిట్ చేతికి జిక్కే కీలక వ్యక్తులెవరనేది టిటిడిలో హాట్‌టాపిక్‌గా మారింది. లడ్డూల తయారీలో వినియోగిస్తున్న ఆవునెయ్యిలో పందికొవ్వు, గొడ్డుకొవ్వునూనెలతోబాటు శాఖాహారపదార్థాలతో తయారుచేసిన నూనెలు కల్తీచేశారనేది ప్రధాన ఆరోపణలు. కల్తీనెయ్యి తిరుమలకు సరఫరాచేసిన కాంట్రాక్టర్లు, ఇక్కడ పరీక్షించి వెనక్కుపంపాల్సిన టిటిడి మార్కెటింగ్ అధికారులు, ల్యాబ్, విజిలెన్స్ ఉద్యోగుల పాత్రపై నివేదికలు సిద్ధమయ్యాయి. పవిత్రమైన దేవుని లడ్డూలను కలుషితంచేసిన పాపంలో రానున్న రోజుల్లో ఎవరి పాపం పండుతుందనేది మాత్రం సిట్ అధికారుల చేతిలో కీలకం.

## ప్రమాదాల నివారణకు గరుడవారధిపై బ్లీకింగ్ లైట్లు, రేడియం ఏరోమార్క్స్



**తిరుపతి,నవంబర్ 1ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతినగరంలో ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా దేశం నలుమూలల నుండి తిరుమలకు వస్తున్న యాత్రికులు సాఫీగా అలిపిరికి చేరుకునేందుకు వీలుగా అందుబాటులో ఉన్న గరుఢవారధిపై ప్రమాదాల నివారణకు తిరుపతి జిల్లా పోలీసులు చర్యలు తీసుకున్నారు. గరుఢవారధిపై ఇటీవల కాలంలో లక్ష్మీపురంకూడలి సమీపంలో వాహనాలు వేగంగా రావడం, అదుపుతప్పి క్రిందపడి ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. తరచూ గరుఢవారధిపై ప్రమాదాలకు కారణమైన మలుపుల వద్ద ప్రమాదాల నివారణకు తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, కమిషనర్ మౌర్య ప్రత్యేక దృష్టి సారించారు. వారధిపై ప్రమాదాలు నివారణకు సమన్వయంతో మలుపుల వద్ద బ్లీకింగ్ లైట్లు, రేడియం ఏరోమార్క్స్ సూచికలు, బారికేడ్లు వంటివి ఏర్పాటు చేశారు. శనివారం వీటన్నిటినీ ప్రయోగాత్మకంగా పరిశీలించారు. జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, అదనపు ఎస్పీ రవిమనోహరాచారి, ట్రాఫిక్ డిఎస్పీ రామకృష్ణమాచారి, తిరుపతి డిఎస్పీ భక్తవత్సలం,తో కలసి యుద్ధప్రాతిపదికన ప్రమాద నివారణ చర్యలను కొనసాగించారు. ఫైఓవర్‌పై రాత్రిపగలు ట్రాఫిక్ పోలీసులు పహరాకాస్తూ వాహనాల రాకపోకలను పర్యవేక్షిస్తారని ఎస్పీ తెలిపారు. హెచ్చరిక బోర్డులను గమనించి ప్రయాణంసాగించాలని ఆయన కోరారు. గరుఢవారధిపై వర్షం సమయంలో ఎత్తైన ప్రాంతాల్లో మరింత జాగ్రత్తలు తీసుకోవాలని వాహనదారులకు ఎస్పీ సుబ్బరాయుడు సూచనలు చేశారు.

## శ్రీవారి ఆశీస్సులతో శుభాలు కలగాలి



**తిరుమల,నవంబర్ 1ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల వేంక టేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ శుభాలు కలగాలని, సుఖసంతోషాలతో ఉండాలని దేవుని ప్రార్థించినట్లు పలు వురు ప్రముఖులు తెలిపారు. శనివారం ఉదయంనైవేద్యాల విరామ సమయంలో కర్నాటక హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కెఎస్ ముదగల్, తెలంగాణ మంత్రి శ్రీహరి ఉదయం ఆలయంలోనికి చేరుకుని వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# రాష్ట్రంలో మూడు జిల్లాల్లోని 37 మండల్లాలో కరవు

**విజయవాడ,నవంబరు 1,ప్రభాతవార్తప్రతినిధి:** ఖరీఫ్ పంటకాలంలో ఏపీలో మూడు జిల్లాల పరిధి లోని 37 మండలాలన కరువు ప్రభావిత మైనదిగా ప్రభుత్వం ప్రకటించింది. శ్రీసత్యసాయి జిల్లాలో మొత్తం 25 కరవు మండలాలను ప్రకటించగా వాటిలో 12 తీవ్ర,13 మధ్యస్థ కరవు ప్రాంతాలుగా పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లాలో 9,ప్రకాశం జిల్లాలో 3 మండాల్ని మధ్యస్థ కరువు మండలాలుగా ప్రకటించారు. అన్నమయ్య జిల్లాలో గాలివీడు,లక్కిరెడ్డిపల్లి, రామాపురం,వీరబల్లె, వాల్మీకిపురం, కురబలకోట, మదనపల్లె, నిమ్మనపల్ల, రామసముద్రం, మండలాల్లో మధ్యస్థ కరువుగా పేర్కొన్నారు. శ్రీసత్యసాయి జిల్లాలోని ఆగలి, ఆమడ గూరు, గాండ్లపెంట, హిందూపురం, మడకశిర, ముదిగుబ్బ, ఎన్‌పీ కుంట,ఓడి చెరువు,రామగిని, రోళ్ళ, తలుపుల,తనకల్ మండలాల్లో తీవ్ర కరవుగా ప్రకటించారు. అమరాపురం, బత్తపల్లి, బుక్క పట్నం, ధర్మ వరం, గుడిబండ, కదిరి, కనగానిపల్లి, కొత్త చెరువు, లేపాక్షి, నల్లచెరువు,నల్లమడ,పుట్టపర్తి,సోమందేపల్లి మండలాల్లో మధ్యస్థ కరవుగా గుర్తించారు. ప్రకాశం జిల్లా కొండపి,జరుగుమల్లి,పొన్నలూరు మండలాల్లో మధ్యస్థ కరవుగా పేర్కొన్నారు.

# డిగ్రీ విద్యార్థి ఆత్మహత్యతో ఉద్రిక్తత

### కళాశాలను చుట్టుముట్టిన విద్యార్థులు, కుటుంబ సభ్యులున- సాయి తేజకు న్యాయం జరగకపోతే దూకేస్తామంటున్న మృతుని సోదరుడు, స్నేహితులు

**( విశాఖ క్రైమ్ ప్రభాతవార్త):** ఎంవీపీలోని సమతా కళాశాలలో శనివారం ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఈ నేపథ్యంలో కళా శాలను చుట్టుముట్టిన విద్యార్థులు, కుటుంబ సభ్యులు కళాశాల లోపలికి వెళ్ల డానికి ప్రయత్నించారు. సకాలంలో పోలీసులు చేరుకుని వారిని నిలువరిం చడంతో శనివారం సాయంత్రం వరకు ఆందోళన కొనసాగింది.
సమతా కళా శాలలో డిగ్రీ తృతీయ సంవత్సరం చదువుతున్న సాయితేజ శుక్రవారం ఆత్మహత్యకు పాల్పడిన విషయం తెలి సిందే. కళాశాల అధ్యాపకురాలి వేధిం పులు కారణంగానే ఆత్మహత్య చేసు కున్నాడని విద్యార్థి కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. దీంతో శనివారం విద్యా ర్థి సంఘ నాయకులు, విద్యార్థి కుటుంబ సభ్యులు న్యాయం జరిగే వరకు కళాశాల ప్రాంగణం నుంచి కదిలేది లేదని తోటి విద్యార్థులతో నిరసన చేపట్టారు. పోలీసులు వారించే ప్రయత్నం చేస్తున్నా పట్టించుకోకుండా గేట్లు తోసుకుంటూ సాయితేజ కుటుంబ సభ్యులు, విద్యార్థులు ముందుకెళ్లడంతో ఆందోళన కారులు, పోలీసులకు మధ్య తోపులాట జరిగింది. జిల్లా కలెక్టర్ వచ్చి సమా ధానం చెప్పే వరకు కళాశాల వద్ద నుంచి కదిలేది లేదని కళాశాల బయట రహదారిపై బైఠాయించారు. అదే సమయంలో సమతా కళాశాల బిల్డింగ్ పై సాయి తేజ సోదరుడు సిద్ధు, మరో ముగ్గురు స్నేహితులు ఎక్కి న్యాయం జరగకపోతే బిల్డింగ్ పై నుండి దూకేస్తామని కేకలు వేశారు. వారిని కిందకు దించేందుకు పోలీసులు నానా అవస్థలు పడుతున్నారు. కుమారుడి సిద్దు బిల్డింగ్ పైకి ఎక్కిన విషయం తెలిసి సాయి తేజ తల్లి కింద నుంచి కేకలు వేస్తూ న్యాయం జరిగింది రారా బాబు అంటూ కుప్పకూలిపోయింది. ఎంత బతిమిలాడుతున్న సిద్దు, అతని స్నేహితులు కిందకు రాకపోవడంతో పోలీసులు డ్రోన్ ఎగరవేసి పర్యవేక్షి స్తున్నారు. న్యాయం జరగకపోతే కిందికి దూకేస్తామంటూ సిద్దు, అతని స్నేహి తులు నిరసనకు దిగారు.
మరోవైపురోడ్డు మీద విద్యార్థి తల్లి దండ్రులు, బంధువులు ఆందోళన చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సంఘటన స్థలానికి ఏసిపి, సీఐలు, ఎస్ఐలు, ఇతర అధికారుల సిబ్బంది చేరుకొని అవాంఛ నీయ సంఘటన జరగకుండా

## విద్యార్థిని ఆత్మహత్యాయత్నంతో దిగి వచ్చిన కళాశాల యాజమాన్యం

### - వైద్య ఖర్చులు చెల్లింపునకు అంగీకారం


సీతమ్స్ కళాశాల ఎదుట విలేకరులతో మాట్లాడుతున్న ఆత్మహత్యాయత్నంకు పాల్పడిన విద్యార్థిని తల్లి

**చిత్తూరు, నవంబర్ 1 ప్రభాతవార్త:** చిత్తూరు మురకంబట్టు సీతమ్స్ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం బిటెక్ 3వ సంవత్సరం విద్యార్థిని నందిని ఆత్మహత్యా యత్నం వ్యవహారంలో కళాశాల యాజమాన్యం దిగి వచ్చింది. ప్రస్తుతం వేలూరు సిఎంసి ఆసుపత్రిలో వైద్యం పొందుతున్న విద్యార్థిని నందినికి ఇప్పటి వరకు అయిన ఖర్చు చెల్లించి, ఆపై బెంగళూరు వైదేహి ఆసుపత్రిలో పూర్తి వైద్యం చేయించడానికి కళాశాల యాజమాన్యం అంగీకరించింది. ఈ మేరకు శుక్రవారం నందిని తల్లితో పాటు ఆమె బంధువర్గం, విద్యార్థి సంఘాలు సీతమ్స్ ఇంజనీరింగ్ కళాశాల ఎదుట ఆందోళనకు దిగారు. ఈ పరిస్థితుల్లో తాలుకా పోలీస్ స్టేషన్ ఇన్స్‌పెక్టర్ నిత్యబాబు, టుటౌన్ ఇన్స్‌పెక్టర్ నెట్టికంఠయ్యలు అక్కడికి చేరుకుని బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ విషయం తెలియడంతో ట్రైనీ కలెక్టర్ నరేంద్ర పాడెల్ అక్కడికి చేరుకుని విద్యార్థిని తల్లిదండ్రులతో చర్చించారు. ఈ మేరకు అప్పటికే కళాశాల యాజమాన్యం విద్యార్థిని ఆత్మహత్యాయ్నం విషయంలో కళాశాల అధ్యాపకుల తప్పిదం ఏమి లేదని పేర్కొని, ప్రస్తుతం వేలూరు సిఎంసి ఆసుపత్రులో వైద్యం కోసం ఖర్చు చేసిన డబ్బులు కళాశాల చెల్లిస్తుందని కళాశాల యాజమాన్యం పేర్కొంది.

# ల్యాండ్ పూలింగ్ భూనిర్వాసితులకు పునరావాసం కల్పించాలి: హైకోర్టు

**విజయవాడ,నవంబరు1,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధానికి ల్యాండ్ పూలింగ్‌లో భూమి కోల్పోయిన వారికి ప్రభుత్వమే పునరావాసం కల్పించాలి అని ఏపీ హైకోర్టు ఆదేశించింది,. గుంటూరు జిల్లా, తుళ్లూరు మండలం, రాయపూడి గ్రామానికి చెందిన నెల్లూరి శేషగిరమ్మ, ఆమె మనవరాలు శ్యామలకు రాష్ట్ర ప్రభుత్వమే పునరావాసం కల్పించాలని హైకోర్టు ఆదేశించింది. శేషగిరమ్మ మనవరాలు శ్యామల మానసిక వైకల్యంతో బాధపడుతున్నందున జీవించి ఉన్నంతకాలం ఆమె బాధ్యతను ప్రభుత్వం తీసుకోవాలంది. శేషగిరమ్మ కుటుంబ సభ్యుల నుంచి సిఆర్‌డిఎ తీసుకున్న భూమిలో ఉన్న బోర్ల ద్వారా ఆ కుటుంబం ఆదాయం పొందుతుందని గుర్తు చేసింది. భూమికి బదులు మరోచోట భూమి ఇస్తే సరిపోదని చెప్పింది. వారికి ఆదాయాన్ని చూపించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని చెప్పింది. విచారణను వచ్చే వారానికి వాయిదా వేస్తూ జస్టిస్ గన్నమనేని రామకృష్ణ ప్రసాద్ శుక్రవారం ఉత్తర్వులిచ్చారు. రాయపూడి గ్రామం పరిధిలో తమకున్న 5 సెంట్ల ఇంటి స్థలాన్ని నిరక్షరాస్యత కారణంగా పొరపాటున ల్యాండ్ పూలింగ్ స్కీమ్ కింద సిఆర్‌డిఎకు అప్పగించామని,
తిరిగి తమకు ఆ స్థలం ఇచ్చేలా సిఆర్‌డిఎకు ఉత్తర్వులివ్వాలంటూ 80 ఏళ్ల వయసు గల నెల్లూరి శేషగిరమ్మ,
చెరుకూరి వెంకాయమ్మ, మనవరాలు చెరుకూరి శ్యామల పిటిషన్ వేశారు. శ్యామల 90 శాతం మానసిక వైకల్యంతో బాధపడుతున్నట్లు అధికారులు నిర్ధారించారని న్యాయవాది చెప్పారు. పిటిషనర్లలో ఒకరైన శేషగిరమ్మ కుమార్తె వెంకాయమ్మ పిటిషన్ వేసిన అనంతరం మరణించారని చెప్పారు.

# ప్రజల అవసరాలకు అనుగుణంగా సిఎం చంద్రబాబు సంక్షేమ పథకాలు అమలు


పల్లగిరిలో సామాజిక భద్రతా పెన్షన్ల పంపిణీ చేస్తున్న ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య.ఎంపీ కేశినేని చిన్ని

**విజయవాడ,నవంబరు 1,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజల అవసరాలకు అనుగుణంగా సీఎం చంద్రబాబు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య అన్నారు. ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం పల్లగిరి గ్రామంలో శనివారం సామాజిక భద్రతా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. ఈ కార్యక్రమంలో విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాద్ చిన్ని కలిసి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య గపాల్గొన్నారు. ఎమ్మెల్యే సౌమ్య అధికారులు, కూటమినేతలతో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రజల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి పెన్షన్ దారుని ఆప్యాయంగా పలకరించి, ప్రభుత్వ పథకాల ద్వారా అందుతున్న సేవలపై వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. వృద్ధులు, విధవలు, వికలాంగులు, నిరుపేదలు ఇలా అందరికీ ప్రభుత్వం అందిస్తున్న సహాయం గురించి వారిని అడిగితెలుసుకున్నారు. ఎంపీ కేశినేని శివనాద్ చిన్ని మాట్లాడుతూ, ప్రజల పట్ల సేవాభావంతో ప్రభుత్వం పనిచేస్తోందని, గ్రామస్థుల సమస్యలను పరిష్కరించడంలో తాము ఎల్లప్పుడూ ప్రజలతో ఉంటామని చెప్పారు. ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య గారు మాట్లాడుతూ సమాజంలోని ప్రతి బలహీన వర్గానికి ప్రభుత్వం అండగా ఉంది.

## 13 గంటల్లోనే డిఎన్ఎ పరీక్షలు పూర్తి

### -ఫోరెన్సిక్ ప్రయోగశాల డైరెక్టర్ సహా బృందాల్ని అభినందించిన డిజీపి హరీష్‌గుప్తా

**విజయవాడ,నవంబరు 1,ప్రభాతవార్తప్రతినిధి:** కర్నూలు శివారులో జరిగిన వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సు ప్రమాద ఘటనలో సజీవ దహనమైన వారి మృతదేహాలకు 13 గంటల వ్యవధిలో డిఎన్ఏ పరీక్షలు పూర్తి చేసి నివేదికలు ఇచ్చినందుకు ఏపీ ఫోరెన్సిక్ ప్రయోగశాల డైరెక్టర్ పాలరాజు,సంబంధిత బృందాల్ని డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా అభినందించారు. డీఎన్ఏ ప్రొఫైలింగ్ వేగంగా చేయడం వల్ల మృతదేహాలను త్వరితగతిన బాధితుల కుటుబీకులకు అందచేయడం సాధ్యపడిందని పేర్కొన్నారు.

మొంథా తుఫాన్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో అన్నదాతలకు కన్నీటిని మిగిల్చింది. తుఫాన్ ప్రభావంతో రెండు రాష్ట్రాల్లోని పలుజిల్లాల్లో కురిసిన భారీ వర్షాలకు అన్నదాతలు కకావికలంఅయ్యారు. దిగుబడి రాక ఇబ్బందులు పడుతుంటే ప్రకృతి రైతుపై పగబట్టినట్లు పంట చేతికొచ్చే సమయంలో తుఫాన్ విరుచుకుపడటంతో రైతుల పరిస్థితి అస్తవ్యస్తమైంది. రెండురాష్ట్రాల్లో ఆరుగాలం శ్రమను నీటిపాలు చేసి రైతుకుకన్నీళ్లు మిగిల్చింది. ఒక పక్క కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసుకున్న ధాన్యాన్ని తడిపిముద్దచేసింది. పలుచోట్ల ధాన్యం కుప్పలు కొట్టుకుపోయాయి. ఇంకా కోయని చేళ్లను నేలరాల్చి అపార నష్టాన్ని తెచ్చింది. లక్షలాదిఎకరాల్లో వరి, పత్తి, మొక్కజొన్న పంటలకు నష్టం కలిగించింది. నోటికి వచ్చిన పంటలను తుఫాన్ ఎగరేసు కెళ్లడంతో ఎక్కడ చూసినా రైతులు కన్నీటి పర్యంతమవుతున్నారు. భారీవర్షాలు, ఈదురుగాలుల కారణంగా రెండు రాష్ట్రాల్లోని పలు జిల్లాల్లోని చెరువులు, కుంటలు తెగి పంటలు కొట్టుకుపోయాయి భారీగా పంటనష్టం జరిగింది. ఎడతెగని వానతో అనేకజిల్లాల్లో వేలాది ఎకరాల్లో వరి, పత్తి, మక్క, మిరప పంటలు దెబ్బతిన్నాయి. కొనుగోలు కేంద్రాలతో పాటు కల్లాల్లోని వడ్లు కూడా తడిసిముద్దవడంతో రైతులు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికే భారీ వర్షాలు, తెగుళ్లతో దిగుబడి తగ్గిపోయి నష్టాల్లో కూరుకుపోతున్నామని ఆందోళనచెందుతున్న పత్తిరైతులను కూడా తుఫాన్ ఆగం చేసింది. తెలంగాణలోని పలుచోట్ల పంట చేనుల్లో నీరు నిలిచి నష్టం వాటిల్లింది. లక్షలాది ఎకరాల్లో పంట ఇంకా నీట మునిగే ఉన్నది. పొలాలన్నింటినీ వరద దున్నేసింది. వేల ఎకరాల్లో చేతికొచ్చిన పత్తి పంట రాలిపోయింది. వివిధ జిల్లాల్లో, చేతికొచ్చిన వరి, అరటి, పత్తి, మొక్కజొన్న, కూరగాయలు తది తర పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. కష్టపడి పండించిన పంట నాశనం కావడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు.

# రైతులను ముంచిన మొంథా తుఫాన్

సిహెచ్ వి వి రఘుబాబు

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌ల్లో మొంథా తుఫాను రైతులను ముంచేసింది. వర్షాలకు తోడు, పంటల బీమా అమలు కాక రెండు రాష్ట్రాల్లో రైతులకు పూర్తి స్థాయిలో పరిహారం అందే పరిస్థితి లేకుండా పోయింది. ఆంధ్రలో మొక్కుబడిగా బీమా అమలు చేయగా, తెలంగాణలో అసలు ఎటువంటి బీమా కూడా లేకుండా పోయింది. తెలంగాణలోని వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జనగామ జిల్లాల్లో భారీగా పంట వరదపాలైంది. రాష్ట్రవ్యాప్తంగా అత్యధికంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే భారీ నష్టం వాటిల్లిందని అధికారిక లెక్కలతో స్పష్టమవుతున్నది. ఉమ్మడి మెదక్, కరీంనగర్, ఆదిలాబాద్, ఖమ్మం, రంగారెడ్డి జిల్లాల్లోనూ భారీ నష్టం వాటిల్లింది. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. కల్లాల్లో, రోడ్లపై ఆరబెట్టిన ధాన్యం కొట్టుకుపోయింది. కోతకు వచ్చిన పైరు నేలవాలింది. పంట కోసే సమయంలో నేలకొరగడంతో దిగుబడి తగ్గే అవకాశాలున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. కొత్తగూడెం జిల్లాలోని వివిధ మండలాల్లో మిర్చి, పత్తి, మక్కతో పాటు వరి పంటలు దెబ్బతిన్నాయి. మహబూబాబాద్ జిల్లాలో వాగులు పారడంతో వందల ఎకరాల్లో వరి నీట మునిగింది. ఆరబెట్టిన మక్కలు తడిసి ముద్దయ్యాయి. మహబూబాబాద్, కేసముద్రం మార్కెట్ యార్డ్‌కు తెచ్చిన మక్కలు తడిసిపోయాయి. ఆదిలాబాద్ జిల్లాలో వర్షాలకు వల్ల పత్తి ఏరేందుకు వీలు లేకుండా పోయింది. పత్తి, సోయాపంటలో తేమ శాతం పెరిగిపోయి నష్టపోవాల్సి వస్తోంది. సోయా కోతలు పూర్తయి నెలరోజులైనా కొనుగోలు చేయకపోవడంతో పంట ముక్కిపోయే ప్రమాదం ఉంది. సిద్ధిపేట, హుస్నాబాద్ మార్కెట్ యార్డుల్లో ధాన్యం తడిసిపోపోయింది. ఆరబోసి వడ్లు వరద నీటిలో కొట్టుకుపోయాయి. సంగారెడ్డి జిల్లాలోవరి, పత్తి, సోయాపంటలు దెబ్బతిన్నాయి. భూపాలపల్లి జిల్లాలో రైతులు పత్తి ఏరేందుకు సన్నద్ధమవుతుండగా భారీ వర్షాలతో చేలల్లోనే పత్తి తడిసి రంగు మారుతోంది. ఎకరాకు నాలుగు క్వింటాళ్ల దిగుబడి కూడా వచ్చే పరిస్థితి కనిపించడం లేదు. ఈదురు గాలులకు వరి, మిరప తోటలు నేలవాలాయి. వేలాది ఎకరాల్లో వరి నీట మునగగా తోటల్లో నీరు నిలిచి జాలువారి మొక్కలు చనిపోతున్నాయి. జనగామ జిల్లాలో కోతదశలో ఉన్న వరి నేలవాలింది. సిరిసిల్ల, జగిత్యాల జిల్లాలో వరి పంట దెబ్బతినగా, కొన్ని చోట్ల వడ్లు, మక్కలు తడిసిపోయాయి. నాగర్‌కర్నూల్ జిల్లాలో చెరువుల కింద ఉన్నపొలాలు నీటమునిగాయి. మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాలో ముసురువానలతో పత్తి పూర్తిగా తడిసి రాలిపోతోంది. పత్తి నల్లగా మారి మొలకెత్తు



తోంది. నల్గొండ, సూర్యాపేట జిల్లాల పరిధిలో కోతలకు సిద్ధంగా ఉన్న వందల ఎకరాల్లోని వరి భారీవర్షాలు, బలమైన ఈదురు గాలులతో నేలకొరిగింది. తెంపడానికి సిద్ధంగా ఉన్న పత్తి, ఇప్పటికే తెంపిన పత్తి వర్షానికి పూర్తిగా తడిసిపోవడంతో బరువు తగ్గి, రంగుమారడంతో సరైన ధర వచ్చే అవకాశాలు కనిపించడం లేదు. కొత్తగూడెం జిల్లాలో కోతదశకు వచ్చిన వరి చేన్లు నేలవాలాయి. జిల్లాలో 2లక్షల ఎకరాల్లో వరి వేయగా 30 శాతం పంట దెబ్బతినే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. కామారెడ్డి జిల్లాలో ఆగకుండా పడిన వానలతో వడ్లు, మక్కలు తడిసి ముద్దయ్యాయి. వివిధ మండలాల్లో సెంటర్లలో అరబోసిన వడ్లకుప్పలతో పాటు, మొక్కజొన్న తడిసి ముద్దయ్యాయి. ఇక తుఫాను కారణంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 4,47,864 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్టు వ్యవసాయ శాఖ ప్రాథమికంగా అంచనా వేసింది. ఈ మేరకు నివేదికను ప్రభుత్వానికి అందించింది. తుపాను ప్రభావంతో 12 జిల్లాల్లో 179 మండలాల్లో 2,53,033 మంది రైతులకు చెందిన 4,47,864 ఎకరాల్లో పంట నష్టం జరిగింది. అత్యధికంగా వరి, పత్తి, మిర్చి, కూరగాయలు, మొక్కజొన్న పంటలు దెబ్బతిన్నాయి. వరి 2,82,379 ఎకరాల్లో, పత్తి 1,51,707 ఎకరాల్లో నష్టం జరిగినట్లు వ్యవసాయ శాఖ ప్రాథమిక నివేదికలో తెలిపింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 1,30,200ఎకరాల్లో పంట నష్టం వాటిల్లగా, ఖమ్మం జిల్లాలో 62,400 ఎకరాలు, నల్లగొండ జిల్లాలో 52,071 ఎక రాల్లో పంట నష్టం జరిగింది. ఈ నేపథ్యంలో నష్టపోయిన ప్రతీ రైతును ఆదుకుంటామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. అయితే ఎకరాకు ఎంతపరిహారం ఇవ్వాలన్నదానిపై ఇంకా ఒక నిర్ణయానికి రాలేదు. మొంథా తుఫాన్ వల్ల ఆంధ్రప్రదేశ్‌వ్యాప్తంగా దాదాపు 15 లక్షల ఎకరాలలో పంట నష్టం సంభవించింది. ము ఖ్యంగా వరి వంటి పంటలు నేలకొరిగాయి. రైతులు తమ కళ్ళముందే చేతికి వచ్చిన పంట నాశనం కావడంతో తీవ్ర ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. మొంథా తుఫాన్ వరి రైతులను నిండా ముంచేసింది. భారీ వర్షాలకు ఈదురుగాలు తోడవడంతో పంటనష్టం మరింత పెరిగింది. బాపట్ల, వేమూరు, రేపల్లె, తెనాలి ప్రాంతాలలో వేల ఎకరాలలో వరి నేలవాలిపోయింది. కంకుల దశకు వచ్చిన వరి పంట పూర్తిగా నేలకొరిగింది. కంటిన్యూగా వర్షం కురియడంతో పంట పై రైతులు ఆశ వదిలేసుకోవాల్సి న పరిస్థితి ఏర్పడింది. కళ్లముందే పంట నాశనం కావడంతో రైతులు ఆవేదన చెందుతున్నారు. తుఫాన్ ప్రభావంతో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని వరి పంటలకు అపార నష్టం వాటిల్లింది. చేతికి అంది వచ్చిన సమయంలో వరి పంట నేలకొరిగింది. ఆరుగాలం కష్టించి పండించిన వరి పంటలు నేలపాలు కావడంతో రైతులు గగ్గోలు పెడుతున్నారు. ఎకరానికి 30వేల నుండి 40 వేల రూపాయల వరకు నష్టం వాటిల్లింది. ఎకరానికి 40 బస్తాలు వచ్చే దిగుబడి ఇప్పుడు 10 నుండి 20 బస్తాలు మాత్రమే వచ్చే పరిస్థితి నెలకొంది. పంట నష్టాన్ని ఏపీ ఎయి మ్స్ (ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చర్ ఇన్‌ఫర్మేషన్ అండ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్) యాప్‌ల ద్వారా నమోదు చేయాలని వ్యవసాయశాఖ నిర్ణయించింది. రాష్ట్రంలో తొలిసారిగా ఉపగ్రహ ఛాయా చిత్రాలు, ఇతర సాంకేతిక సమాచారం ఆధారంగా కాకినాడ, కోనసీమ, నెల్లూరు జిల్లాల్లో పూర్తిస్థాయిలో పంటనష్టాన్ని అంచనా వేసేందుకు సిద్ధమవుతోంది. ఇదే సమయంలో తుఫాన్‌తో రూ.5,265 కోట్ల మేర నష్టం సంభవించినట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమికంగా అంచనా వేసింది. శాటిలైట్ చిత్రాలు, డ్రోన్లు, సీసీ కెమెరాల ఫుటేజ్ ఆధారంగా నష్టాన్ని అంచనా వేసింది. తుఫాన్ వల్ల వ్యవసాయ పంటలకు రూ.829కోట్లు, ఉద్యాన పంటలు రూ.39 కోట్లు, పట్టు పరిశ్రమ రూ.65 కోట్లు, ఆక్వా రూ.1,270 కోట్లు, ఆర్‌అండ్‌బీ రోడ్లు రూ.2,079 కోట్లు, పురపాలక శాఖ రూ.109 కోట్లు, జలవనరుల విభాగం రూ.207 కోట్లు, పంచాయతీరాజ్ రూ.8 కోట్లు, విద్యుత్ శాఖ రూ.16 కోట్లు, పశుసంవర్ధక శాఖకు రూ.71 లక్షలు నష్టం వాటిల్లగా, రాష్ట్రవ్యాప్తంగా 120 పశువులు చనిపోయాయి. త్వరలోనే నష్టాన్ని పూర్తి స్థాయిలో అంచనా వేసి, కేంద్రానికి నివేదిక పంపుతున్నట్లు ప్రభుత్వం తాజాగా ప్రకటించింది. మరోపక్క డబుల్ ఇంజిన్ సర్కార్ విధానం తుపాన్ సృష్టించిన విలయానికి లక్షల ఎకరాల్లో పంటనష్టాలను చవిచూసిన రైతులకు అందాల్సి న కొద్దిపాటి బీమాకు దూరం చేసింది. ఖరీఫ్‌లో వ్యవసాయ, ఉద్యానవన పంటలన్నీ కలుపుకొని కోటిఎకరాలకు పైగా రైతులు సాగు చేయగా దిగుబడి ఆధారిత, వాతావరణ ఆధారిత రెండు బీమా పథకాల్లో చేరిన విస్తీర్ణం 19.57 లక్షల ఎకరాలు మాత్రమే. తమ పంటలకు ఇన్సూరెన్స్ చేయించుకున్న రైతులు సుమారు ఏడున్నర లక్షల మంది మాత్రమే. గత ఖరీఫ్ కంటే ఈ ఖరీఫ్ లో భారీగా బీమా చేయించిన విస్తీర్ణం, రైతుల సంఖ్య తగ్గడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్వాకమే కారణం. దీంతో రైతులకు పంట నష్ట పరిహారం అందే పరిస్థితి లేకుండా పోయింది. ●

# సర్ X మేడమ్!

ఎ.వి.వి ప్రసాద్

పశ్చిమ బెంగాల్

భయపడేవారికి తాడు కూడా పాములా కనిపిస్తుందంటారు. అదే సర్పరజ్జు భ్రాంతి. కొన్ని పార్టీలు, వాటి నాయకులు 'సర్' పై చేస్తున్న వ్యాఖ్యలు వింటుంటే అదే గుర్తుకు వస్తుంది. ఎన్నికలముందు ఓటర్ల జాబితాలు సవరించడం, ఆ జాబితాలలో పొరబాట్లు లేకుండా, ఏ ఓటరుకు నష్టం రాకుండా పారదర్శకంగా చెక్ చేయడం ఎన్నికల కమిషన్ విధుల్లోని చాలా ముఖ్యమైన అంశం. ప్రతి ఎన్నికల సమయంలో ఏదో ఒక స్థాయిలో ఈ ప్రక్రియ చేపడుతూనే ఉంటారు. కానీ 'సర్'అనే పేరుతో చేపడుతున్న ప్రత్యేక సవరణలే ఇప్పుడు వివాదాస్పదంగా మారాయి. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ( సర్) అనే పేరుతో బీహార్ ఎన్నికల సందర్భంగా ఇటీవల ఎన్నికల కమిషన్ రూపొందించిన జాబితాలను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ సహా చాలా మంది విపక్ష నేతలు దుమ్మెత్తి పోశారు. అందుకు వారి కారణాలు వారికి ఉండవచ్చు. కానీ సిఇసి జ్ఞానేశ్ కుమార్ చెబుతూనే ఉన్నారు. అర్హులైన ఓటర్లలో ఏ ఒక్కరూ తమ హక్కును కోల్పోరనీ, తాము చేసిన సవరణలు 'క్రిస్టల్ క్లియర్'గా ఉన్నాయనీ సిఇసి వివరిస్తూనే ఉన్నారు. అయినా ప్రజాస్వామ్యానికి ఏదో ప్రళయం వచ్చినట్లుగా విపక్షాలు కత్తులు దూయడమే ఆశ్చర్యం కలిగిస్తుంది. బీహార్‌లో సవరణలకు వ్యతిరేకంగా రాహుల్ పాద యాత్రలే నిర్వహించారు. ఆర్జేడీ వంటి ఇతర పక్షాలుకూడా 'సర్'ను వ్యతిరేకించాయి. అయినా ఇసి చేయవలసిందేదో చేసి ఎన్నికల దాకా వచ్చింది. గతవారం రెండో విడత సర్‌ను సిఇసి ప్రకటిస్తూ 12రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఓటరు జాబితాల సవరణ చేపట్టనున్నట్లు తెలిపింది. వాటిలోని నాలుగు రాష్ట్రాల్లో వచ్చే యేడాది ఎన్నికలు జరుగుతాయి. తమిళనాడు, పశ్చిమ బెంగాల్ కూడా ఆ నాలుగు రాష్ట్రాల్లో ఉన్నాయి. సిఇసి జ్ఞానేశ్ కుమార్ గత ఆదివారం (26, అక్టోబరు) రెండో విడత సర్‌ను ప్రకటించగానే పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తాము దానిని అంగీకరించబోమనీ, తన రక్తంలోని ఆఖరి బొట్టు వరకు సర్‌కు వ్యతిరేకంగా పోరాడుతాననీ ప్రకటించారు. మరోవంక తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ కూడా అదే వైఖరి కనబరిచారు. మమతా బెనర్జీ సిఇసిని చాలా నిశితంగా విమర్శిస్తూ సర్ పేరుతో 12 రాష్ట్రాల్లో ఓటు చోరీ ఆట ఆడేందుకు మోడీ ప్రభుత్వం, ఎన్నికల కమిషన్ కుమ్మక్కయ్యారనీ, తాము వారి ఆట సాగనివ్వబోమనీ హెచ్చరించారు. బీహార్‌లో 69 లక్షల ఓటర్ల తొలగింపునకు దారి తీసిన సర్‌ని ఇప్పుడు దేశవ్యాప్తంగా విస్తరించి ఓటరు జాబితా మోసాలకు కుట్ర పన్నారని కూడా ఆమె ఆరోపించారు. సుప్రీంకోర్టులో ఈకేసు విచారణ పెండింగ్‌లో ఉండగా దేశవ్యాప్తంగా సర్‌ను అమలు చేయడానికి ఎన్నికల కమిషన్ ఎందుకు తొందరపడుతోందని ప్రశ్నించారు. వెస్ట్ మిడ్నపూర్‌కు చెందిన ఓ వృద్ధుడు ఇటీవల మరణించడానికి కారణం'సర్' అంటూ ముఖ్యమంత్రేఆరోపించడం ఆశ్చర్యం కలిగిస్తుంది.



మమతా బెనర్జీ


కుమార్తె ఇంటిలో ఉన్న ఆయన స్వగ్రామంలోని తన ఓటు పోతుందేమోననే బాధతో మరణించా డని ప్రచారం చేశారు. రెండు జిల్లాల్లో కాదు. రెండు రాష్ట్రాల్లో ఓటరుగా నమోదు చేయించుకొని కొనసాగుతున్నవారు నిజానికి లక్షల్లోఉన్నారు. అటువంటిదే బీహార్‌లోని జన్ సురాజ్ పార్టీ అధినేత ప్రశాంత్‌కిశోర్ వ్యవహారంకూడా. ఆయనకుబీహార్, బెంగాల్ రెండు చోట్లా ఓటుహక్కు ఉన్నట్లు కనుగొని ఇసి నోటీసులు జారీ చేసింది. పైకి ఎన్నో ఆదర్శాలువల్లించే ప్రశాంత్ కిశోర్ కే రెండుచోట్ల ఓటు హక్కు ఉన్నప్పుడు సాధారణ ప్రజలకు ఉండదని ఎలా చెప్పగలం! అటువంటిఅక్రమాలను కనుగొనడం, వాటిని ఏరివేయడం ఎన్నికల కమిషన్ విధి కనుక 'సర్' వంటి చర్యలను అమలు చేస్తూ ఉంటుంది. అర్హులైన ఓటర్లను ఇసిమాత్రం ఎందుకు తొలగిస్తుంది? అలా చేస్తే చరిత్రలో ఎంతచెడ్డపేరు మూటగట్టు కుంటుంది! పైగా అన్ని జాబితాలను పూర్తిగా స్థానిక కార్యాలలో సైతం ప్రదర్శిస్తున్నారు, కంప్యూటర్లలో అందుబాటులో ఉంటున్నాయి. ఎవరైనా చూడవచ్చు, ఎలాంటి అభ్యంతరాన్నయినా తెలియజేయవచ్చు. అటువంటప్పుడు ప్రక్రియను అడ్డుకోవడానికి ప్రయత్నించడం సబబుకాదుకదా! ప్రజాస్వామ్య హననానికి ఇసి యత్నిస్తున్నదనీ, ఆ చర్యలను తాము ఎదుర్కొంటామనీ తమిళ సిఎం స్టాలిన్ అనడంకూడా ఆశ్చర్యం కలిగిస్తుంది. ఓటర్ల జాబితాల సవరణ ప్రజాస్వామ్య హనన మెలా అవుతుందో ఆయనకే తెలియాలి. ప్రజలను అలా రెచ్చగొట్టడంవల్ల ఆ నేతలకు లభించే ప్రయోజనమేమిటో మరి! ఓటర్లు వివిధప్రాంతాలకు వలసపోవడం, అనేకచోట్ల వారు రిజిస్టర్ చేసుకోవడం, మృతులపేర్లు జాబితాల నుంచి తొలగించకపోవడంవంటి అనేక కారణాలు ఓటరు జాబితాలసవరణ ఆవశ్యకతను తెలియజేస్తున్నాయి. దానిని ప్రజాస్వామ్య హననంఅని ఎలాఅనగలం? తమిళనాడు, పశ్చిమబెంగాల్‌తో పాటు కేరళ, జార్ఖండ్ కూడా సర్‌నువ్యతిరేకిస్తున్నాయి. అయితే కొన్ని రాష్ట్రాల్లో అక్రమఓటర్లు అధికంగా ఉన్నారనీ, అందువల్ల ఆరాష్ట్రాలే సర్‌నువ్యతిరేకిస్తున్నాయనీ బిజెపి నేతలు వాదిస్తున్నారు. నిజానికి ఈవాదన కూడా సమర్థనీయం కాదు. అక్రమ ఓటర్లు అధికంగా ఉంటే అక్కడి ప్రభుత్వానికే తొలుత నష్టం సంభవిస్తుంది. అక్రమ ఓటర్లను జాబితాలనుంచి తొలగిస్తే ఆరాష్ట్రాలలోని పార్టీలకే తొలుతప్రయోజనం చేకూరుతుంది. పశ్చిమబెంగాల్‌లో బీహార్ కంటే ఎక్కువ అక్రమ ఓటర్లు ఉన్నారనీ, వారిని తొలగించకుండా ఎన్నికలు జరిపితేఅధికార తృణమూల్ కాంగ్రెస్‌కే ఎక్కువ నష్టమనీ పరిశీలకులు కూడా అంటున్నారు. కానీ మమత మాత్రం తాను పట్టిన కుందేలుకు మూడే కాళ్ళు అన్నట్లుగా సర్‌ను అమలుచేయడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే అంటున్నారు. ఏదిఏమైనా తదుపరిఎన్నికలలోకూడా సర్‌వివాదమే ప్రధానంగాఉండేసూచనలే కనిపిస్తున్నాయి. ప్రజలను ఎవరుతప్పు దోవ పట్టించినా అది గర్హనీయమే. తాము కూర్చున్న కొమ్మనే నరుక్కునే నాయకులను ఏమనాలి? ●

# పిన్నవయసు ప్రధాని!

గన్ని మోహన్

నెదర్లాండ్స్

వాయవ్య ఐరోపాలోని చిన్నదేశంలో జరిగిన ఎన్నికలు ఇప్పుడు ప్రపంచదేశాల్లో చర్చా వేదికగా మారాయి. 1.85 కోట్ల మంది మాత్రమే జనాభా ఉన్న ఈ దేశం అభివృద్ధి చెందిన దేశంగానే భాసిల్లుతోంది. దశాబ్దాలుగా అధికారంలో ఉన్న పివివి పార్టీని కాదని ఇప్పుడు ఆదేశ ప్రజలు డి66 డచ్ లిబరల్ ప్రగతిశీల పార్టీ అధికారం చేపట్టబోతోంది. అందులోనూ 38ఏళ్ల వయసున్న పిన్నయవసు ప్రధానిగా ఇప్పుడు ఆపార్టీ నేత రాబ్‌జెట్టెన్ ప్రధాని పీఠం ఎక్కబోతున్నాడు. అధికారంలో ఉన్న పివివి పార్టీ, డి66 పార్టీలు చెరొక 26సీట్లను గెలుచుకుంటుంటే ఇతరత్రా ఉన్న వివిడి 22 సీట్లు, పివిడిఎ జిఎల్20, సిడిఎ 18, జెఎ 21 పార్టీ తొమ్మిది, ఎఫ్వీడీ ఏడు ట్రిపుల్‌బి నాలుగు ఇలా సీట్లను పంచుకోనున్నాయి. ఎగ్జిట్‌పోల్స్‌లో కూడా పివివి, డి66 పార్టీలకు 26 సీట్ల చొప్పున మాత్రమే వస్తాయని వేసిన అంచనాలు తప్పకుండా ఫలితాలు వచ్చాయి. మరొక్క స్థానంలో డి66 అభ్యర్థి గెలుస్తారన్న నమ్మకంతో ఇప్పుడు ఆ పార్టీకి 27 సీట్లుతో నెదర్లాండ్స్‌లో అతిపెద్ద పార్టీగా అవతరిస్తోంది. దేశవ్యాప్తంగా ఉన్న పోస్టల్ బ్యాలెట్‌ల లెక్కింపు తర్వాత నెదర్లాండ్స్‌లో జెట్టెన్ భవిష్యత్తు తేలిపోతుందని పరిశీలకుల అంచనా. ఎన్నికల్లో జెట్టెన్ లిబరల్స్ పార్టీ 16.9శాతం ఓట్లు సాధిస్తే వైల్డర్స్‌ఫ్రీడమ్ పార్టీ 16.7శాతం ఓట్లు సాధించి డి66కు గట్టిపోటీగానే నిలుస్తోంది. బ్రిటిష్ వలసవాదుల నుంచి విముక్తి పొందిన దేశంగా నెదర్లాండ్స్‌కు పేరున్నా ఇప్పటికీ రాజరికవ్యవస్థ కూడా అమలవుతోంది. అధ్యక్ష, ప్రధానులు అమెరికాను పోలిన పార్లమెంటు వ్యవస్థ కొనసాగుతోంది. ఇప్పటివరకూ అధికారం కొనసాగించిన వైల్డర్స్ పార్టీ ఇస్లాం వ్యతిరేక వైఖరి, వలసలపై కరుడుగట్టిన విధానంతో ప్రజలు కొంత వ్యతిరేకత చూపించారు. ఈసారి కూడా సంకీర్ణం తప్పదని రూఢి అయింది. ఇందుకోసం జెట్టెన్ ఇప్పటి నుంచే కసరత్తులు ప్రారంభించాడు. 150 సీట్ల పార్లమెంటులో అధికారం చేపట్టేందుకు కనీసం 76 సీట్ల మెజార్టీ మార్కు అవసరం అవుతుంది. ఇందుకోసం జెట్టెన్ ఇతర చిన్న పార్టీలన్నింటినీ కలుపుకుని ప్రభుత్వం ఏర్పాటు చేయగలమన్న ధీమాను వ్యక్తం చేసారు. డచ్ ప్రజలు మనకు విజయం ఇచ్చారని, ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పాలన సాగిస్తానని హామీ ఇచ్చినా ప్రభుత్వం ఏర్పాటు ఆయనకు సవాళ్లతో కూడు కున్నదే. ప్రస్తుత డి66, పివివి ఈ రెండు పార్టీలు మినహా మరేఇతర పార్టీకి ఆస్థాయి స్థానాలు రాలేదు. ఇక మిగిలిన విడివి 22, జిఎల్ 290, సిడిఎ 18 స్థానాలు రాబట్టుకోగలిగాయి. వీటిని బుజ్జగించి వాటి గొంతెమ్మకోరికలకు ఒకే చెపితే సులువుగానే జెట్టెన్ ప్రధాని కాగలుగుతారు. గతం నుంచి కూడా ఈ డచ్ దేశంలో ఏ ఒక్క పార్టీ కూడా 30 సీట్లకు మించి గెలిచింది లేదు. సంకీర్ణ ప్రభుత్వాలతోనే నెదర్లాండ్స్ నెట్టుకొస్తోంది.




రాబ్‌జెట్టెన్

ఇపుడు కాబోయే ప్రధాని జెట్టెన్ పివిడిఎ, గ్రీన్‌లెఫ్ట్ అలయన్స్, క్రిస్టియన్ డెమొక్రాట్లను తనవైపు తిప్పుకునే వ్యూహాలు ముమ్మరం చేసారు. గతంలో కూడా ప్రభుత్వం ఏర్పాటైన 11 నెలలకే కూలిపోయింది. ఈసారి అలా కాకుండా పూర్తికాలం పనిచేసే విధంగా సంకీర్ణ భాగస్వాములను మెప్పించే పనిలో జెట్టెన్ ఉన్నారు. డచ్ ఓటర్లు ఎక్కువ ఓట్లు వేసిన పార్టీలు విధిగా తనకు మద్దతునిస్తాయన్న ఆశాభావం తో ఉన్నారు. నెదర్లాండ్స్‌లో ఉన్న ఇళ్లకొరత, శరణార్థుల పెరుగుదల, అక్రమ వలసలను కట్టడి చేస్తానని దేశాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకుపో తానని చెపుతున్న జెట్టెన్ ప్రసంగాలపై ఓటర్లు కూడా ప్రభావితులయ్యారు. ప్రస్తుత ప్రధాని డిక్ స్కూఫ్ మళ్లీ తానే ప్రధాని అవుతానన్న ధీమాతో ఉన్నారు. 2023లో ఎన్నికయిన స్కూఫ్ 11నెలలకే తన సొంత ప్రభుత్వాన్ని రద్దుచేసుకోవాల్సి వచ్చింది. తన సంకీర్ణ భాగస్వాములతో శరణార్థి, వలసల విధానాలపై విభేదించడంతో ఆయన ప్రభుత్వం కుప్పకూలి మళ్లీ ఎన్నికలకు వచ్చింది. అయితే క్రిస్మస్ నాటికి నేనే ప్రధాని అయి అందరినీ ఆశ్చర్య పరుస్తానని ఢంకా బజాయించి ప్రచారం చేసుకుంటున్నారు. ఈ తరుణంలో డి66 పార్టీ నేత జెట్టెన్ వ్యూహాలు ఎలా ఉంటాయన్నదే ఇతర పార్టీలకు అంతుబట్టకుండా ఉంది. డచ్ ప్రజల అభీష్టాన్ని అనుసరించి అన్ని పార్టీలు ప్రభుత్వం ఏర్పాటుకు కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు. గృహ మార్కెట్‌తోపాటు వలసలు, శరణార్థులపై వైఖరి, వాతావరణం, ఆర్థిక వ్యవస్థ వంటి అంశాలు ఇప్పుడు ప్రభుత్వానికి కీలకమని ఇందుకోసం భావసారూప్యత ఉన్న అన్ని పార్టీలు కలిసిరావాలని జెట్టెన్ ఇచ్చిన పిలుపునకు సానుకూల స్పందన కనిపించింది. జెట్టెన్‌కు ఉన్న ఆకట్టుకునే వ్యక్తిత్వం, క్లీన్‌కట్ ఇమేజ్, సానుకూల ధృక్పథం, ప్రజల్లోకి చొచ్చుకునిపోయే తత్వం వంటివి ఆయనకు ప్రధాని కాగల లక్షణాలుగా రాజకీయ పరిశీలకులు పేర్కొంటున్నారు. అనుకున్నట్లుగానే టివిడిబేట్లలోను, చర్చా వేదికల్లోను, ఎన్నికల ప్రచారంలో కూడా జెట్టెన్ తనదైన శైలిలో దూసుకునిపోయారు. మరోసారి డిక్ స్కూఫ్ ఎన్నికయ్యే అవకాశాలు ఉన్నా ఆయన అనుసరించిన అణిచివేత వైఖరి ప్రజలకు ఎంత మాత్రం రుచించలేదు. వలసలు, శరణార్థులను బలవంతంగా వెనక్కి పంపించడం, ఉక్రెయిన్ శరణార్థులపట్ల ఆయన అనుసరించిన కఠిన వైఖరి నెదర్లాండ్స్ ప్రజల్లో తీవ్ర వ్యతి రేకతను పెంచింది. దీనికితోడు దేశ ఆర్థిక వ్యవస్థ, ఆర్థికవృద్ధి, పారిశ్రామిక ఉత్పత్తి, సేవలరంగం రూపురేఖలను మార్చడంకంటే ఆయన ప్రతిపక్షాలను తొక్కిపెట్టేందుకే ఎక్కువ సమయం వెచ్చించారన్న భావన పెరిగిపోయింది. అందువల్లనే డచ్‌ప్రజలు ఇప్పుడు రాబ్‌జెట్టెన్ ఆయన పార్టీ డి66కి మొగ్గు చూపిస్తున్నట్లు స్పష్టం అవుతోంది. దీనితో డచ్ చరిత్రలో అతిపిన్న వయసు ప్రధానిగా ఇప్పుడు రాబ్ జెట్టెన్ పదవీబాధ్యతలు చేపట్టనున్నారు. ●

# పారిశ్రామికవేత్తలకు భూముల ధారాదత్తం!

బొల్లిముంతసాంబశివరావు

ఆంధ్రప్రదేశ్లో ఏర్పడిన ఏ ప్రభుత్వమైనా బడా పారిశ్రామికవేత్తలకు భూములు కట్టబెడుతూనే ఉన్నాయి. నేడు చంద్రబాబు నాయకత్వాన ఉన్నకూటమి ప్రభుత్వం పరిశ్రమాధిపతులకు ఎంతోవిలువైన భూములను అప్పగిస్తూ నిర్ణయాలు తీసుకోవడంలో దేశంలోనే ముందు ఉన్నది. ప్రజల మనుగడకు భూమి ఆధారం. భూమికి ఎంతో ప్రాధాన్యత ఉంది. అలాంటి భూమి ప్రజలవద్దే ఉండాలి తప్ప దోపిడీదారుల పరంకాకూడదు. గ్రామీణ రైతులకు వ్యవసాయ భూమి ప్రాణవాయువు లాంటిది. కన్నబిడ్డతో సమానంగా భూమిని రైతు కాపాడుకుంటాడు. సేద్యం ద్వారా తన కుటుంబాన్ని బతికించుకోవడమే కాకుండా దేశ ప్రజలకు ఆహారాన్ని అందించి వారినీ బతికిస్తున్నాడు. అంతటి ప్రాధాన్యత ఉన్నభూమిని రైతాంగం నుండి పాలకులు దూరం చేస్తున్నారు. ఇప్పటివరకు పాలించిన, పాలిస్తున్న కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు రైతాంగ ప్రయోజనాలను పక్కన పెట్టి బడాపారిశ్రామికవేత్తల, విదేశీసంస్థల దోపిడీ ప్రయోజనాల కోసం భూమిని వినియోగించే విధానాలు అమలు జరుపుతున్నాయి. ఏపీలో కూటమి ప్రభుత్వం శరవేగంగా దీన్ని అమలుచేస్తున్నది. బ్రిటిష్ వలస పాలకులు, తమ అవసరాల కోసం నిర్మించే రైల్వేల నిర్మాణం కోసం ఇతర ప్రాజెక్టులకు భూసేకరణ కోసం 1870లో భూస్వాధీన చట్టం చేసింది. భూయజమానుల రక్షణ, భూమి విలువకు సంబంధించిన అంగీకారం లేనప్పుడు కోర్టు నిర్ణయం కోసం కలెక్టర్నూ చించాలని ఆచట్టంలో పేర్కొన్నారు. దీనివల్ల చిన్న రైతులు భూమి విలువకన్నా చాలా ఎక్కువ మొత్తాన్ని కోర్టు ఖర్చులకు చెల్లించాల్సి రావటంతో రైతాంగం తీవ్రంగా నష్టపోయారు. 1870 చట్టంరైతాంగ ప్రయోజనాలకు వ్యతిరేకంగా ఉండటంతో, ఆచట్టం వెడల వ్యతిరేకవ్యక్తమైంది. అలాంటి పరిస్థితుల్లో 1894లో మరొక భూసేకరణ చట్టాన్ని వలస పాలకులు చేయటం జరిగింది. ఈ చట్టం, ప్రజా ప్రయోజనాలకోసం భూమిని పొందేందుకు ప్రభుత్వానికి హక్కు కల్పించింది. భూసేకరణ ప్రక్రియను క్రమబద్ధీకరణ, న్యాయమైన పరిహారం నిర్ధారించడం, పర్యావరణ పరిణామాలను పరిగణలోకి తీసుకోవటం గురించి చట్టంలో పేర్కొన్నారు. ఈ చట్టంలో పునరావాసం (ఆర్అండ్ఆర్) గురించి ఎటువంటి ప్రస్తావన లేకపోవటం వల్ల బాధిత కుటుంబాలకు ఆశ్రమం, ఉద్యోగాలు జీవనోపాధి లేకుండా పోయింది. భూమికి ఇచ్చేపరిహారం కూడా ప్రభుత్వ ఇష్ట ప్రకారం నిర్ణయించడం వల్ల చాలా తక్కువ పరిహారం లభించేది. ఈచట్టం కూడా రైతాంగ వ్యతిరేకమైనదే. ఈచట్టానికి అనుగుణంగా వలసపాలకులు మొదటిసారి భూసేకరణ ప్రారంభించారు. ఆవిధంగా దేశంలో భూసేకరణ ప్రారంభమైంది. అధికారమార్పిడి తర్వాత ఏర్పడిన స్వతంత్ర పాలనలో కూడా 2013 దాకా1894 చట్టాన్ని అనుసరించే దేశంలో భూసేకరణ, పరిహారం అమలు జరుగుతూ వచ్చింది. వలస పాలనలో చేసిన ఈ చట్టాన్ని రద్దుచేసి రైతాంగ ప్రయోజనాలకు అనుగుణంగా చట్టం చేయాలని రైతాంగం, రైతుసంఘాలు, ప్రజాతంత్ర వాదులు డిమాండ్ చేయడంతో ఆనాటి యుపిఎప్రభుత్వం 2013లో మరో భూసేకరణ చట్టం చేసింది. ఈ చట్టానికి 1894 చటమే ఆధారంగా ఉంది. ఈచట్టంలో న్యాయమైన పరిహారం, పునరావాసం కల్పించడం, ప్రభుత్వం భూమిని సేకరించే ముందు సామాజిక ప్రభావ అంచనాను పరిగణలోకి తీసుకోవటం, పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్యంతో కూడిన ప్రాజెక్టులకు భూమిని సేకరించడానికి ప్రభావిత కుటుంబాల్లో కనీసం 70 కుటుంబాల ముందస్తు అనుమతి తప్పనిసరి, పట్టణప్రాంతంలో తీసుకునే భూమికి, భూమివిలువ కంటే రెట్టింపు, గ్రామీణ ప్రాంతాల్లో నాలుగురెట్లు ఎక్కువ పరిహారం ఇవ్వాలని చట్టంలో పేర్కొన్నారు. ఈ చట్టంలో కూడా పరిహారం పెంపు, ముందస్తు అనుమతి, పునరావాసం గురించి పేర్కొన్నారే తప్ప భూసేకరణకు రైతు అనుమతి గురించి ప్రస్తావన లేదు. ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యం పేరుతో రైతుల భూములను ఈచట్టం ద్వారా కట్టబెడుతుంది. గ్రామ సభల తతంగం ఎలాంటిదో ప్రజలకు



బాగానే అనుభవం ఉంది. అమెరికా, ఇంగ్లండ్ దేశాల్లో తమకు అవసరమైన భూమిని పారిశ్రామికవేత్తలు రైతుల నుండి కొనుగోలు చేస్తారు. ప్రభుత్వాలు సేకరించవు. అలాంటి విధానాన్ని భారత పాలకులు ఎందుకు అమలు జరపరు. సెజ్ల ఏర్పాటు బడా పారిశ్రామిక వేత్తలకు భూములు కేటాయించడంలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో కొనసాగుతన్నది. 1894 చట్టాన్ని అనుసరించి 2013 దాకా భూసేకరణ కొనసాగింది. ఈచట్టాన్ని అనుసరించే 2005లో రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం ప్రత్యేక ఆర్థికమండల్ల (సెజ్) చట్టం చేసిపరిశ్రమల పేరుతో వేలాది ఎకరాల రైతుల, పేదల అసైండ్భూములను బడా పారిశ్రామిక వేత్తలకు కట్టబెట్టింది. సెజ్చట్టం కొత్త భూఎస్టేట్ దారుల ఏర్పాటుకి దారితీసింది. కిరణ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా సెజ్ల పేరుతో పారిశ్రామికవేత్తలకు భూములు కేటాయింపు కొనసాగించింది. ప్రైవేట్ సంస్థలకు భూములు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2012లో భూకేటాయింపుల విధానం అమల్లోకి వచ్చినప్పటికీ, గత13సంవత్సరాల్లో రాష్ట్ర పాలకులు బడా పారిశ్రామికవేత్తలకు పెద్దఎత్తున భూములు ఇచ్చారు. ల్యాండ్ మేనేజ్మెంట్ అథారిటీ ద్వారా ప్రభుత్వ, ప్రైవేట్ కంపెనీలకు 1,82,270 ఎకరాలను కేటాయించారు. వీటి విలువ లక్ష కోట్లరూపాయలు. భూకేటాయింపుల్లో ఎక్కువ భాగం ఏపీ ఐఐసీదే. పరిశ్రమలు, కంపెనీలస్థాపనకు, ల్యాండ్బ్యాంకు పేరిట ఏపీఐఐసీకి 64,788 ఎకరాలు కేటాయించారు. ఈ భూములను పరిశ్రమలస్థాపన పేరుతో తక్కువ ధరకు పరిశ్రమాధిపతులకు కేటాయించారు. ఇవికాకుండా సోలార్, విండ్, ఇతర విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టుల కోసం 42,084 ఎకరాలు కేటాయించింది. రాజధాని పేరుతో రైతుల భూములు స్వాధీనం 2014 ఎన్నికల్లో గెలిచిన టిడిపి చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రభుత్వం ఏర్పాటు చేసింది. చంద్రబాబు ప్రభుత్వం రాష్ట్రంలో ప్రైవేటీకరణ విధానాలను అమలు జరిపింది. బడా పారిశ్రామికవేత్తలకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకుంది. ప్రపంచంలోనే గొప్పరాజధాని పేరుతో, దేశ, విదేశీ బడాపారిశ్రామిక వేత్తలకు భూములు కట్టబెట్టేందుకు 34 వేల ఎకరాలను ల్యాండ్పూలింగ్పేరుతో రైతుల అసైన్డ్భూములను తీసుకున్నది. 2019ఎన్నికల్లో గెలుపొందిన వైసిపి జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఈ ప్రభుత్వం కూడా పెట్టుబడిదారీ అనుకూల విధానాలను అమలుచేస్తూ, పారిశ్రామికవేత్తలకు భూములు కేటాయించింది. 2024లో మరోసారి ముఖ్యమంత్రి అయిన చంద్రబాబు పెద్దఎత్తున భూసేకరణ ప్రారంభించాడు. భూసేకరణ వల్ల భూములకు 2013 భూసేకరణ చట్టంప్రకారం పరిహారం ఎక్కువ ఇవ్వాల్సి వస్తుందని గత ల్యాండ్పూలింగ్మాదిరిగా మరో 44 వేల ఎకరాలను సేకరిస్తున్నట్లు చంద్రబాబు ప్రకటించాడు. దీనిపైరైతుల్లో తీవ్రవ్యతిరేకత వ్యక్తమైంది. ఇవికాక ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ ప్రకారం ఏపీలోలక్షా 4వేల ఎకరాలకుపైగా భూమిల్యాండ్బ్యాంకుల్లో ఉంది. అనేక రాష్ట్రాల్లో 500లేక 1000 ఎకరాల్లో మంచి రాజధానుల ఏర్పాటు జరిగింది. ఏపీలో రాజధానికోసం లక్షఎకరాల సేకరణ ఎందుకు? ఈభూములను పారిశ్రామికవేత్తలకు కట్టబెట్టటానికే గదా! కూటమి ప్రభుత్వం అతిచౌకగా రాజధాని అమరావతిలో వివిధ సంస్థలకుభూములు కేటాయిస్తూ మార్చి 2025న ఉత్తర్వులు జారీచేసింది. మంత్రుల బృందం సిఫార్సుల మేరకు ఈకేటాయింపులు జరిగాయి. ఇంకా అనేక సంస్థలకు భూకేటాయింపులకు కూటమి ప్రభుత్వంనిర్ణయంతీసుకుంది. ఈ సెజు ముందుకు సాగలేదు. ఇంకా అనేక సెజ్ల పరిస్థితి కూడా ఇలాగేఉంది. సెజ్ల నిమిత్తం టిడిపిప్రభుత్వం 2018లో 18,242 ఎకరాలను కేటాయించింది. ఇందులో 7,355 ఎకరాలు మాత్రమే వినియోగించబడ్డాయి. సెజ్లద్వారా లభించిన ఉద్యోగాలు నామమాత్రమే. సెజ్ యాజమానులుమాత్రం ప్రభుత్వం ఇచ్చిన భూములు, రాయితీలద్వారా లబ్దిపొందగా, రైతులు మాత్రం భూములు కోల్పోయారు. రాష్ట్రంలోఏపార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్నా రైతాంగ వ్యతిరేక విధానాలనే అమలు జరుపుతున్నాయి. సెజ్లు, పరిశ్రమల పేరుతో రైతుల, ప్రభుత్వ భూములను బడాపారిశ్రామికవేత్తలకు కట్టబెడుతున్నాయి. నేడుచంద్రబాబు ప్రభుత్వం బడాపారిశ్రామికవేత్తలకు కారుచౌకగా కట్టబెట్టడాన్నివ్యతిరేకిస్తూ, రైతులనుండి భూసేకరణను విరమించాలని, ప్రభుత్వ భూములను పేదలకు పంచాలని గ్రామీణపేదలు, రైతాంగం ఉద్యమించాలి. ●



# వాయుకాలుష్యానికి 17 లక్షలమంది బలి

## ప్రాణాంతక రుగ్మతలతో మరికొన్ని లక్షల మంది

**న్యూఢిల్లీ, నవంబరు 1:** భారత్‌లో వాయు కాలుష్యం పెనుభూతంలా మారుతూ లక్షలాది మంది ప్రాణాలను బలిగొంటోంది. 2022లో ఒక్క ఏడాదిలోనే విషపూరిత గాలి కారణంగా 17 లక్షల మందికి పైగా భారతీయులు మరణించారని తాజా అధ్యయనం తేల్చింది. 2010తో పోలిస్తే ఈ మరణాల సంఖ్య ఏకంగా 38 శాతం అధికం కావడం ఆందోళన కలిగిస్తోంది. "లాన్సెట్ కౌంట్‌డౌన్ ఆన్ హెల్త్ అండ్ క్లైమేట్ చేంజ్" నివేదిక ఈ నిజాలను వెలుగులోకి తెచ్చింది. 71 విద్యాసంస్థలు, ఐక్యరాజ్యసమితి ఏజెన్సీలకు చెందిన 128 మంది నిపుణులు ఈ నివేదికను రూపొందించారు. శిలాజ ఇంధనాలపై మితిమీరిఆధారపడటం, వాతావరణ మార్పులను ఎదుర్కోవడంలో విఫలమవడం ప్రజల ఆరోగ్యంపై ఎలాంటి తీవ్ర ప్రభావం చూపుతోందో ఇది స్పష్టం చేసింది. ఈ నివేదికపై ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ జెరెమీ ఫర్రార్ మాట్లాడుతూ, "వాతావరణ సంక్షోభం అంటే ఆరోగ్య సంక్షోభమే. పెరుగుతున్న ప్రతి డిగ్రీ ఉష్ణోగ్రత ప్రజల ప్రాణాలను, జీవనోపాధిని బలిగొంటోంది. ప్రభుత్వాల నిర్లక్ష్యం ప్రజలను చంపుతోంది. అయితే, వాతావరణ మార్పులపై సరైన చర్యలు తీసుకుంటే అదే మనకు గొప్ప ఆరోగ్య అవకాశం. స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన ఆహారం, పటిష్టమైన ఆరోగ్య వ్యవస్థలు లక్షలాది మంది ప్రాణాలను కాపాడగలవని వివరించారు. ఈ నివేదిక ప్రకారం, 2012-23 మధ్య కాలంలో భారత్ సుమారు 23.3 లక్షల హెక్టార్ల అటవీ భూమిని కోల్పోయింది. కేవలం 2023లోనే 1.43 లక్షల హెక్టార్ల అడవులు కనుమరుగయ్యాయి.

గడిచిన పదేళ్లలో పట్టణ ప్రాంతాల్లో పచ్చదనం 3.6శాతం మేర తగ్గింది. ఈ నివేదిక వెలువడిన సమయానికే దేశ రాజధాని ఢిల్లీఎన్‌సీఆర్‌లో వాయు కాలుష్యం ప్రమాదకర స్థాయికి చేరింది. దీని కారణంగా శ్వాసకోశ సంబంధిత వ్యాధులతో ఆసుపత్రులకు వచ్చేవారి సంఖ్య 15 శాతం పెరిగినట్లు నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గొంతులో మంట, అలసట, తలనొప్పి వంటి లక్షణాలు వారిని వేధిస్తున్నాయి. అపోలో ఆసుపత్రికి చెందిన పల్మనాలజీ నిపుణుడు డాక్టర్ రాజేశ్ చావ్లా మాట్లాడుతూ "గాలిలోని ప్రమా దకర కాలుష్య కారకాలు క్యాన్సర్, గుండె పనితీరు మందగించడం వంటి దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలకు దారితీస్తాయి.

ఈ నెలల్లో రోగుల సంఖ్య 15 శాతం పెరిగింది. వారు కోలుకోవ డానికి కూడా ఎక్కువ సమయం పడుతోందని తెలిపారు. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ డేటా ప్రకారం గత వారంలో ఢిల్లీలో పీఎం 2.5 కణాల సాంద్రత క్యూబిక్ మీటర్‌కు 488 మైక్రోగ్రాములకు చేరింది. ఇది గత ఐదేళ్లలో అత్యధికం కావడం గమనార్హం.



మహిళల ఆరోగ్యసంరక్షణలో

# భారత్‌కు 3 గిన్నిస్ రికార్డులు!

**న్యూఢిల్లీ, నవంబరు 1:** మహిళల ఆరోగ్య సంరక్షణ రంగంలో భారత్ సరికొత్త చరిత్ర సృష్టించింది. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన 'స్వస్థ్ నారి సశక్త్ పరివార్ అభియాన్' కార్యక్రమం ఏకంగా మూడు గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ టైటిళ్లను కైవసం చేసుకుంది. కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జేపీ నడ్డా శనివారం అధికారికంగా ప్రకటించారు. మంత్రి తర ఎక్స్ (ట్విట్టర్) వేదికగా ఓ పోస్ట్ చేశారు. "మహిళల ఆరోగ్యానికి రికార్డు స్థాయి మైలురాయి! 'స్వస్థ్ నారి సశక్త్ పరివార్ అభియాన్' ద్వారా భారత్ మూడు గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ సాధించింది. ఇది మహిళా కేంద్రక, నివారణ ఆరోగ్య సంరక్షణ పట్ల మా నిబద్ధతను మరోసారి చాటుతోంది" అని ఆయన పేర్కొన్నారు. పోషణ్ మాహ్ కార్యక్రమంలో భాగంగా ఈ ఏడాది సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలు, కౌమార బాలికలు, చిన్నారులలో ఆరోగ్యం, పోషకాహార విలువలను మెరుగుపరచడమే లక్ష్యంగా ఈ ప్రచారం సాగింది. ఇందులో భాగంగా దేశవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో 19.7 లక్షలకు పైగా ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయగా, 11 కోట్లకు పైగా ప్రజలు వీటి ద్వారా సేవలు పొందారని నడ్డా వివరించారు. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ, మహిళా శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టాయి. ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులు, ఆరోగ్య నిపుణుల భాగస్వామ్యంతో జన భాగస్వామ్య అభియాన్‌గా దీనిని తీర్చిదిద్దారు. దేశంలోని మారుమూల ప్రాంతాలకు సైతం ఆరోగ్య సేవలను చేర్చడంలో అంగన్‌వాడీల వంటి వేదికలను సమర్థవంతంగా వినియోగించుకున్నారు. ఈ శిబిరాల్లో భాగంగా చర్మ సంబంధిత వ్యాధులు, రక్తపోటు (హైపర్‌టెన్షన్), రక్తహీనత (అనీమియా), పునరుత్పత్తి ఆరోగ్య సమస్యలు, రొమ్ము, గర్భాశయ క్యాన్సర్, మధుమేహం (డయాబెటిస్), క్షయ (టీబీ), సికిల్ సెల్ వ్యాధి వంటి వాటిపై ప్రత్యేకంగా పరీక్షలు నిర్వహించారు. గిరిజన ప్రాంతాల్లో వారికి అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కౌన్సెలింగ్ సెషన్లు కూడా ఏర్పాటు చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ స్ఫూర్తితో సేవ, భారత్ ఫస్ట్ అనే నినాదంతో చేపట్టిన ఈ కార్యక్రమం స్వస్థ్ నారి, సశక్త్ పరివార్, వికసిత్ భారత్ లక్ష్య సాధనలో ఒక గర్వకారణమైన ముందడుగని జేపీ నడ్డా తన పోస్టులో పేర్కొన్నారు.



# ఢిల్లీపేరును 'ఇంద్రప్రస్థ'గా మార్చాలి

## హోంమంత్రికి ఢిల్లీ బిజెపి ఎంపి లేఖ

**న్యూఢిల్లీ, నవంబరు 1:** దేశ రాజధాని ఢిల్లీ పేరును 'ఇంద్రప్రస్థ'గా మార్చాలని బీజేపీ ఎంపీ ప్రవీణ్ ఖండేల్వాల్ డిమాండ్ చేశారు. అలాగే పాత ఢిల్లీ రైల్వే స్టేషన్‌ను 'ఇంద్రప్రస్థ జంక్షన్'గా, అంతర్జాతీయ విమానాశ్రయాన్ని 'ఇంద్రప్రస్థ విమానాశ్రయం'గా మార్చాలని కోరారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు శనివారం లేఖ రాశారు. ఢిల్లీ చరిత్ర వేల సంవత్సరాల నాటిది మాత్రమే కాదని, భారతీయ నాగరికత, ఆత్మతోపాటు పాండవులు స్థాపించిన శక్తివంతమైన 'ఇంద్రప్రస్థ' నగరం సంప్రదాయాన్ని కూడా ప్రతిబింబిస్తుందని ఆ లేఖలో పేర్కొన్నారు. ఢిల్లీ పేరును 'ఇంద్రప్రస్థం'గా మార్చడం వల్ల చరిత్ర, సంస్కృతి, విశ్వాసం పునరుజ్జీవితమవుతుందన్నారు. కాగా, దేశంలోని ఇతర చారిత్రక నగరాలైన ప్రయాగ్‌రాజ్, అయోధ్య, ఉజ్జయిని, వారణాసి వంటివి వాటి పురాతన గుర్తింపులతో తిరిగి కనెక్ట్ అవుతున్నాయని ఢిల్లీ బీజేపీ ఎంపీ ప్రవీణ్ ఖండేల్వాల్ గుర్తు చేశారు. అదే విధంగా ఢిల్లీని కూడా పురాతన మూలాలతో అనుసంధానం చేయాలని కోరారు. 'ఢిల్లీ కేవలం ఆధునిక మహానగరం మాత్రమే కాదు. భారతీయ నాగరికత, ఆత్మ. ఢిల్లీని దాని అసలు రూపంలో గౌరవించాలి. పేరు మార్పు చారిత్రక న్యాయం మాత్రమే కాదు. సాంస్కృతిక పునరుజ్జీవనం వైపు ఒక ముఖ్యమైన అడుగు కూడా. ఇది చరిత్రను పునరుద్ధరిస్తుంది. చారిత్రక న్యాయం, సాంస్కృతిక గౌరవాన్ని సూచిస్తుందని ఆ లేఖలో పేర్కొన్నారు. మరోవైపు ఢిల్లీ పేరును 'ఇంద్రప్రస్థ'గా మార్చడం వల్ల భారత రాజధాని అధికార కేంద్రమే కాదని మతం, నీతి, జాతీయవాదానికి చిహ్నం అనే సందేశాన్ని భవిష్యత్ తరాలకు పంపుతుందని బీజేపీ ఎంపీ ప్రవీణ్ ఖండేల్వాల్ తెలిపారు. అలాగే పాండవుల గొప్ప విగ్రహాలను దేశ రాజధానిలో ఏర్పాటు చేయాలని కోరారు. పాండవుల నీతి, ధర్మం, ధైర్యానికి చిహ్నంగా కొత్త తరానికి ఇవి గుర్తు చేస్తాయని ఆ లేఖలో పేర్కొన్నారు. ఢిల్లీ సీఎం రేఖా గుప్తాతోపాటు ఇతర మంత్రులకు కూడా ఆ లేఖ ప్రతులను ఆయన పంపారు.

# భారత్ భర్త, రష్యా భార్య..బిడ్డ సంరక్షణ ఎవరిది?

## చిన్నారి భవిష్యత్తుపై సుప్రీం ఆందోళన

**న్యూఢిల్లీ, నవంబరు 1:** భారత్‌కు చెందిన భర్త, రష్యాకు చెందిన భార్య మధ్య జరుగుతున్న బిడ్డ సంరక్షణ (కస్టడీ) కేసులో సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ సున్నితమైన కేసులో రెండు దేశాల మధ్య సంబంధాలను దెబ్బతీసేలా ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయాలనుకోవడం లేదని స్పష్టం చేసింది. బిడ్డ సహా అదృశ్యమైన రష్యా మహిళ ఆచూకీపై ఆ దేశ ఎంబసీ నుంచి సరైన స్పందన రాకపోవడంపై ఆందోళన వ్యక్తం చేసింది. ఇది ఒక చిన్నారి భవిష్యత్తుకు సంబంధించిన చాలా సున్నితమైన అంశం. తన తల్లితో ఉన్నందున ఆ బిడ్డ క్షేమంగానే ఉన్నాడని ఆశిస్తున్నాం. ఇది చిన్నారుల అక్రమ రవాణా కేసు కాదని భావిస్తున్నామని జస్టిస్ అభయ్ ఎస్. ఓకా, జస్టిస్ ఉజ్వల్ భూయాన్‌లతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. మహిళ ఆచూకీకి సంబంధించిన వివరాలు సేకరించేందుకు అధికారులకు రెండు వారాల గడువు ఇచ్చింది. తన నుంచి విడిపోయిన రష్యన్ భార్య, కోర్టు ఆదేశాలను ఉల్లంఘించి బిడ్డను తనతోపాటే తీసుకెళ్లిందని తండ్రి సుప్రీంకోర్టును ఆశ్రయించారు. జులై 7 నుంచి ఆమె, బిడ్డ కనిపించడం లేదని, ఆమెను న్యాయస్థానం పరిధి నుంచి తప్పించే ప్రయత్నం జరుగుతోందని తన పిటిషన్‌లో ఆరోపించారు. జులై 4న రష్యన్ ఎంబసీ వెనుక ద్వారం నుంచి ఓ దౌత్య అధికారి ఆమెను లోపలికి తీసుకెళ్లినట్లు ఆరోపణలున్నాయి. ఈ కేసు విచారణ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం తన వాదనలు వినిపించింది. సదరు మహిళ సరిహద్దు దాటి నేపాల్‌లోకి ప్రవేశించి, అక్కడి నుంచి షార్జా మీదుగా రష్యాకు వెళ్లినట్లుగా భావిస్తున్నామని కోర్టుకు తెలిపింది. మాస్కోలోని భారత రాయబార కార్యాలయం ఆమె వివరాల కోసం ప్రయత్నించినా రష్యా అధికారుల నుంచి ఎలాంటి స్పందన రాలేదని విదేశాంగ శాఖ వివరించింది.



గత విచారణలో సుప్రీంకోర్టు ఈ కేసుపై తీవ్రంగా స్పందించిన విషయం తెలిసిందే. "తల్లిగానీ, తండ్రిగానీ కస్టడీలో లేని బిడ్డను సుప్రీంకోర్టు సంరక్షణ నుంచి లాక్కెళ్లారని వ్యాఖ్యానించింది. భర్త ఫిర్యాదుపై ఢిల్లీ పోలీసులు వెంటనే స్పందించి ఉంటే ఆమె దేశం విడిచి వెళ్లే పరిస్థితి ఉండేది కాదని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆమెను గుర్తించేందుకు ఇంటర్‌పోల్ సహాయం తీసుకోవాలని ఇప్పటికే కేంద్రాన్ని ఆదేశించింది.

# వాయుసేన అమ్ముల పొదిలోకి 'మిటియార్'

## 200 కిలోమీటర్ల దూరంలో లక్ష్యాలు ఛేదించే క్షిపణి



**న్యూఢిల్లీ, నవంబరు 1:** ఆపరేషన్ సిందూర్ విజయవంతమైన నేపథ్యంలో భారత వాయుసేన (ఐఏఎఫ్) తన పోరాట సామర్థ్యాన్ని మరింత పెంచుకోవడంపై దృష్టి సారించింది. ఇందులో భాగంగా, గగనతలంలో సుదూర లక్ష్యాలను ఛేదించగల యూరప్ తయారీ 'మిటియార్' క్షిపణులను భారీ సంఖ్యలో కొనుగోలు చేయాలని నిర్ణయించింది. ఈ అత్యాధునిక అస్త్రాల చేరికతో భారత వాయుసేన బలం గణనీయంగా పెరగనుంది. మిటియార్ క్షిపణి రామ్‌జెట్ ప్రొపల్షన్ సిస్టమ్‌తో పనిచేస్తుంది. దీనివల్ల ఇది అత్యధిక వేగంతో ప్రయాణించడమే కాకుండా 200 కిలోమీటర్లకు పైగా దూరంలోని శత్రు విమానాలను కూడా కచ్చితత్వంతో కూల్చివేయగలదు. "తొలి షాట్‌లోనే లక్ష్యాన్ని ఛేదించగలిగే సామర్థ్యం దీని సొంతం. ఇప్పటికే ఐఏఎఫ్ అమ్ములపొదిలో ఉన్న 36 రఫేల్ యుద్ధ విమానాలకు ఈ క్షిపణులను అనుసంధానించారు. త్వరలో నౌకాదళం కోసం కొనుగోలు చేస్తున్న 26 రఫేల్ మెరైన్ ఫైటర్ జెట్‌లకు కూడా వీటిని అమర్చనున్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత విమానాలు పాకిస్థాన్‌లోని సైనిక, ఉగ్రవాద స్థావరాలపై సుదూర ఆయుధాలతో దాడులు చేశాయి. దీనికి ప్రతిగా పాకిస్థాన్ వాయుసేన, చైనా నుంచి సేకరించిన పీఎల్15 క్షిపణులను భారత విమానాలపై ప్రయోగించినప్పటికీ, అవి లక్ష్యాలను చేరుకోవడంలో విఫలమయ్యాయి. ఈ నేపథ్యంలోనే వాయుసేన తన సామర్థ్యాన్ని మరింత పటిష్ఠం చేసుకుంటోంది. విదేశీ ఆయుధాల కొనుగోలుకు సమాంతరంగా, రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీవో) ఆధ్వర్యంలో స్వదేశీ క్షిపణుల తయారీ కార్యక్రమాన్ని కూడా భారత్ వేగవంతం చేసింది. 200 కి.మీ. పైగా రేంజ్ ఉన్న అస్త్ర మార్క్2ఖి క్షిపణిని అభివృద్ధి చేస్తోంది. రాబోయే సంవత్సరాల్లో సుమారు 700 అస్త్ర క్షిపణులను కొనుగోలు చేయాలని వాయుసేన యోచిస్తోంది. వీటిని సుఖోయ్ ఎస్‌యూ30ఎంకేఐ, హెచ్‌ఏఎల్ తేజస్ వంటి ఫైటర్ జెట్‌లకు అనుసంధానిస్తారు. ఇదేకాకుండా, రఫేల్ యుద్ధ విమానాలకు స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన రుద్రం సిరీస్ యాంటీరేడియేషన్ క్షిపణులను కూడా అమర్చనున్నారు. ఈ క్షిపణులు శత్రు రాడార్ వ్యవస్థలను నాశనం చేయడంలో కీలకపాత్ర పోషిస్తాయి. మొత్తం మీద, ఒకవైపు అత్యాధునిక విదేశీ ఆయుధాలను సమకూర్చుకుంటూనే, మరోవైపు రక్షణ రంగంలో స్వావలంబన సాధించేందుకు భారత్ వ్యూహాత్మకంగా ముందుకు సాగుతోంది.

# శ్రీసత్యసాయి సంజీవని ఆస్పత్రిని సందర్శించిన ప్రధాని మోడీ

## చికిత్స పొందిన చిన్నారులకు ప్రత్యేక ధ్రువపత్రాలు అందజేత



**రాయ్‌పూర్, నవంబరు 1:** ఛత్తీస్‌గఢ్‌లో రాయ్‌పూర్‌లోని శ్రీ సత్యసాయి సంజీవని ఆస్పత్రిని ప్రధాని నరేంద్ర మోడీ సందర్శించారు. గుండె సంబంధిత శస్త్రచికిత్సలు చేయించుకున్న చిన్నారులతో ప్రత్యేకంగా మాట్లాడారు. ఆస్పత్రికి చేరుకున్న మోడీకి 'వన్ వరల్డ్ వన్ ఫ్యామిలీ మిషన్' వ్యవస్థాపకుడు మధుసూదన్ సాయి స్వాగతం పలికారు. సత్యసాయి సంజీవని ఆస్పత్రుల ఛైర్మన్ శ్రీనివాసన్ ప్రధానికి చిత్రపటాన్ని అందజేశారు. సత్యసాయి బాబా విగ్రహానికి పూజలు నిర్వహించిన తర్వాత ఆ ఆస్పత్రిలో చికిత్స పొందిన చిన్నారులకు ప్రత్యేక ధ్రువపత్రాలు అందజేశారు. చిన్నారుల ప్రశ్నలకు ఓపిగ్గా సమాధానమిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ క్రికెటర్, సత్యసాయి సంజీవని ఆస్పత్రి ట్రస్టీల్లో ఒకరైన సునీల్ గవాస్కర్ కూడా పాల్గొన్నారు. వన్ వరల్డ్ వన్ ఫ్యామిలీ మిషన్‌లో భాగంగానే 'శ్రీ సత్యసాయి సంజీవని' ఆస్పత్రులను నిర్వహిస్తున్నారు. ఈ మిషన్ వైద్యం, విద్య, పోషకాహార రంగాల్లో వం దకుపైగా దేశాల్లో సేవలందిస్తోంది. భారత్‌లోని 25 రాష్ట్రాల్లో 4 కేంద్ర పాలిత ప్రాంతాల్లో రోజూ కోటి మంది ప్రభుత్వ పాఠశాలల చిన్నారులకు పోషకాహారాన్ని అందిస్తోంది. అంతేకాకుండా దేశంలోని మొట్టమొదటి ఉచిత ప్రైవేట్ వైద్య కళాశాలను కూడా నిర్వహిస్తోంది. ఈ మెడికల్ కాలేజీని ప్రధాని నరేంద్ర మోడీ 2023లో ప్రారం భించారు. ఉచిత వైద్య కళాశాలతోపాటు శ్రీ సత్య సాయి యూనివర్సిటీ ఫర్ హ్యూమన్ ఎక్స్‌లెన్స్ పేరిట ఓ విశ్వవిద్యాలయం కూడా ఉంది. అంతేకాకుండా కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాల్లో 6వ తరగతి నుంచి పిహెచ్‌డి వరకు విద్యార్థులకు పూర్తిగా ఉచితంగా విద్యను అందిస్తున్నారు. దేశంలోని చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని తగ్గించడమే లక్ష్యంగా అన్నపూర్ణ ట్రస్ట్ ద్వారా ప్రభుత్వ పాఠశాలల చిన్నారులకు పోషకాహారాన్ని అందిస్తున్నారు.

# 150 కంటే ఎక్కువ, లేదంటే 10 కంటే తక్కువ

## ప్రశాంత్ కిశోర్ సంచలన వ్యాఖ్యలు



**పాట్నా, నవంబరు 1:** బీహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జన్ సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిశోర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ ఎన్నికల్లో తమ పార్టీకి 150 కంటే ఎక్కువ సీట్లు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. తాము ఏ పార్టీతో పొత్తు పెట్టుకోబోమని స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఎన్ని సీట్లు గెలవొచ్చని అంచనా వేస్తున్నారని ప్రశాంత్ కిశోర్‌కు ప్రశ్న ఎదురైంది. ఇక్కడ నేను రెండు అవకాశాలు ఉండవచ్చని అనుకుంటున్నాను. ప్రజలు జన్‌సురాజ్‌ను ఒక ప్రత్యామ్నాయంగా చూస్తున్నారు. అయితే దీర్ఘకాలంగా నిరాశావాదాన్ని చూసిన ఓటర్లు ముందడుగు వేయడానికి విశ్వాసం అవసరం అని అన్నారు. నేను ఎన్నికల్లో పోటీ చేస్తానని ఎన్నడూ ధ్రువీకరించలేదు. ఒకవేళ నేను పోటీ చేస్తే కర్గాహర్ నుంచి బరిలో ఉంటానని చెప్పాను. నేనేమీ ఎక్స్ ఫ్యాక్టర్ కాదు. ఎన్నికల ఫలితాలు నవంబర్ 14న వెల్లడి కానున్నాయి. ఎన్నికల్లో విజయం గురించి ఆలోచించేటప్పుడు జన్‌సురాజ్ గెలిచిన సీట్లను చూస్తారా? లేక నేను పోటీ చేశానా లేదా అనే దానిని చూస్తారా? బీహార్‌లో మహాగట్‌బంధన్ లేక ఎన్డీయేకు ప్రత్యామ్నాయం లేదనే అభిప్రాయంఉంది. అభిప్రాయం వేరు, వాస్తవం వేరు. బీహార్‌లో మూడింట ఒక వంతు మంది ఈ రెండు కూటములకు ఓటు వేయాలని అనుకోవడం లేదు. 160,170 సీట్లలో జన్‌సురాజ్ గట్టి పోటీ ఇస్తుందని భావిస్తున్నట్లు చెప్పారు అని తాను పోటీ చేయకపోవడం గురించి సమాధానమిచ్చారు. అలాగే పొత్తుల గురించి మాట్లాడుతూ ఈ ఎన్నికల ఫలితాల తర్వాత జన్‌సురాజ్ కింగ్ మేకర్‌గా ఎదిగినా వారితో పొత్తు, వీరితో పొత్తు అంటూ రాజకీయాలు చేయబోం. ప్రజలు మాకు అనుకూలంగా తీర్పు ఇవ్వకపోతే మా పని మేం కొనసాగిస్తాం. ఇది నేను మీకు రాసి స్తాను. ఎన్నికల ముందు తర్వాత మేము ఎలాంటి పొత్తులు పెట్టుకోం. ఒకవేళ హంగ్ ఏర్పడి మేం లేకుండా ప్రభుత్వం ఏర్పాటు చేయలేని పరిస్థితి వస్తే నేతలు పార్టీలు మారతారు. అది నాకు తెలుసు. వారిని నేను ఆపలేను. డబ్బు, కేసుల భయం అందుకు కారణం కావచ్చు అని విమర్శించారు. రాష్ట్రంలో ఈనెల 6,11 తేదీల్లో రెండు విడతల్లో పోలింగ్ నిర్వహించనున్నారు. నవంబరు 14వ తేదీన ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

# సంక్షిప్తంగా..

## మాతృభాష ప్రోత్సాహానికి చట్టం తేవాలి: సిద్ధ రామయ్య



**బెంగళూరు, నవంబరు 1:** కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపికి, పలు దక్షిణాది రాష్ట్రాలకు మధ్య హిందీభాష విషయంలో మాటల యుద్ధం నడుస్తోన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కీలక వ్యాఖ్యలు చేశారు. ఇంగ్లీష్, హిందీభాషలు దక్షిణాది రాష్ట్రాల్లో పిల్లల నైపుణ్యాలను బలహీనపరుస్తున్నాయన్నారు. విద్యా సంస్థల్లో మాతృభాషను ప్రోత్సహించేలా కేంద్రం చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కర్ణాటకపై సవతి తల్లి వైఖరిని ప్రదర్శిస్తూ హిందీని తమపై బలవంతంగా రుద్దుతోందన్నారు. కర్ణాటక రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ సిద్ధరామయ్య ఈ వ్యాఖ్యలు చేశారు. అభివృద్ధి చెందిన దేశాల పిల్లలు తమ మాతృభాషలోనే నేర్చుకుంటారని, కానీ మన దేశంలో పరిస్థితి దానికి విరుద్ధంగా ఉందని సిద్ధరామయ్య అసహనం వ్యక్తం చేశారు. ఇంగ్లీష్, హిందీ మన పిల్లల ప్రతిభను బలహీన పరుస్తున్నాయన్నారు. ఈ సమస్యను నివారించాలంటే మాతృభాషను బోధనా మాధ్యమంగా ప్రవేశపెడుతూ చట్టాలను తీసుకురావాలన్నారు.

## కెనడాలో భారతీయుడికి 25 యేళ్ల జైలు

**ఒట్టావా, నవంబరు 1:** ఓ హత్య కేసులో భారత సంతతి వ్యక్తికి కెనడా న్యాయస్థానం 25యేళ్ల జైలు శిక్ష విధించింది. మూడేళ్ల క్రితం బాల్‌రాజ్ బస్రా (25)పై నమోదైన ఆరోపణలు రుజువు కావడంతో బ్రిటిష్ కొలంబియా సుప్రీంకోర్టు ఈ మేరకు తీర్పు వెలువరించింది. 2022 అక్టోబరు 17న యూనివర్సిటీ ఆఫ్ బ్రిటిష్ కొలంబియాకు చెందిన గోల్ఫ్‌క్లబ్ ప్రాంతంలో చోటుచేసుకున్న విశాల్ వాలియా (35) హత్య ఘటనలో శిక్షపడిన వారిలో బాల్‌రాజ్ మూడో వ్యక్తి. ఈ కేసులో ఇక్బాల్‌కాంగ్ (24), డియాండ్రె బాప్టిస్ట్ (21)అనే వారికి 17యేళ్ల చొప్పున జైలు శిక్షలుపడ్డాయి. ఈ ముగ్గురూ కలిసి వాలియాను కాల్చిచంపి, వాహనంలో అతడిని అగ్నికి ఆహుతిచేశారు. మరో వాహనంలో పరారైన అనుమానితులను వెంటనేగుర్తించి,వెంటాడి పోలీసులు కొన్ని నిమిషాల వ్యవధిలోనే అదుపులోకి తీసుకున్నారు.

## టాంజానియా ఎన్నికల్లో హింస: 700 మంది మృతి



**డోడోమా, నవంబరు 1:** ఆఫ్రికన్ దేశం టాంజానియాలో బుధవారం జరిగిన సాధారణ ఎన్నికలు తీవ్ర రక్తపాతానికి దారితీశాయి. అణచివేత, ఎన్నికల మోసంపై దేశవ్యాప్తంగా పౌరుల్లో ఆగ్రహం పెల్లు బికింది. ఎన్నికల ఫలితాలను ఆపాలని ఎన్నికల సంఘాన్ని డిమాండ్ చేస్తూ పౌరులు దేశమంతా నిరస నలతో హోరెత్తించారు. దీంతో ప్రభుత్వం పౌరులపై అణచివేతకు దిగింది. పెద్దఎత్తున మిలిటరీని దించింది. పలుచోట్ల నిరసనకారులై కాల్పులు జరిగాయి. బాష్పవాయువును ప్రయోగించారు. ఇంటర్నెట్‌ను నిలిపివేశారు. ఇప్పటివరకు 10మంది మరణించారని ఐరాస పేర్కొనగా, 700 మందికిపైగా మరణించారని విపక్షాలు ఆరోపిస్తున్నాయి.

# ఇన్నాళ్లు ప్రజల కోసం పనిచేశా, నా కుటుంబం కోసం కాదు

## బీహార్ ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్



**పాట్నా, నవంబరు 1:** బీహార్‌లో ఎన్నికలు సమీపిస్తున్నాయి. మరో అయిదు రోజుల్లో తొలి దశ ఎన్నికలకు పోలింగ్ జరగనుంది. ఈ క్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్ ప్రజలను ఉద్దేశిస్తూ ఓ వీడియో విడుదల చేశారు. గత రెండు దశాబ్దాలుగా తమ ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రస్తావిస్తూ ఇన్నాళ్లు తాను ప్రజల కోసమే పనిచేశానని వ్యాఖ్యానించారు. గతంలో రాష్ట్రంలో శాంతిభద్రతలు చాలా దారుణంగా ఉండేవన్నారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత మొదట వాటిని మెరుగుపరిచినట్లు తెలిపారు. దీంతోపాటు యువతకు విద్య, ఆరోగ్యం, రోడ్లు, విద్యుత్, నీటి సరఫరా, వ్యవసాయం, ఉపాధి అవకాశాలు గణనీయంగా పెంచామన్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్, ఆర్జేడీలపై తీవ్ర విమర్శలు చేశారు. ఆ కూటమి అధికారంలో ఉన్నప్పుడు మహిళలకు ఏమీ చేయలేదన్నారు. తమ ప్రభుత్వంలో మహిళలకు సాధికారత కల్పించి, స్వతంత్రులను చేశామన్నారు. సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధి కోసమే పనిచేశాం తప్ప, తమ కుటుంబాల కోసం కాదని నితీశ్‌కుమార్ అన్నారు.

ఈ సందర్భంగా ప్రధాని మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం బీహార్ అభివృద్ధికి పూర్తి మద్దతు ఇస్తుందన్నారు. ఎన్డీయే మాత్రమే రాష్ట్రాన్ని అభివృద్ధి చేయగల దన్నారు. కేంద్రం, రాష్ట్రాల్లో ఎన్డీయే కూటమి ఉండటంవల్లే దేశం వేగంగా అభివృద్ధి చెందు తుందన్నారు. ఈ సందర్భంగా తమకు మరో అవకాశం ఇవ్వాలని ప్రజలను అభ్యర్థించారు. బీహార్ అభివృద్ధి ఎన్డీయే అధికారంలో ఉంటేనే అవుతుందని నొక్కి చెప్పారు. రాష్ట్రంలో మొత్తం 243 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. ఈ నెల 6,11 తేదీల్లో ఇక్కడ ఎన్నికలు జరగనున్నాయి. 14న ఫలితాలు వెలువడనున్నాయి.

# ఎన్నికల్లో గెలుపు కోసం ఎన్డీయే విభజన రాజకీయాలు

## కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంక గాంధీ




**న్యూఢిల్లీ, నవంబరు 1:** ఎన్నికల్లో గెలిచేందుకు ఎన్డీయే సర్కార్ విభజన రాజకీయాలకు పాల్పడుతోందని కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంక గాంధీ ఆరోపించారు. నకిలీ జాతీయవాదాన్ని ప్రచారం చేస్తోందని విమర్శించారు. సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్లించలేకపోవడంతోనే ఓట్ల చోరీకి పాల్పడుతోందని బిజెపిపై మండిపడ్డారు. ఓట్ల తొలగింపు అనేది హక్కుల ఉల్లంఘనతో సమానమని పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బెగుసరాయ్‌లో తన తొలి ప్రచార సభలో ఈ మేరకు ప్రసంగించారు. దేశాభివృద్ధికి బీహార్ ఎంతో దోహదపడింది. కానీ, రాష్ట్రాభివృద్ధి విషయంలో మాత్రం వెనుకబడిపోయింది. నెహ్రూ, ఇందిరాగాంధీలను బిజెపి నేతలు విమర్శిస్తున్నారు. నిరుద్యోగం, వలసల వంటి అసలైన సమస్యలను పట్టించుకోవడం లేదు. విభజన రాజకీయాలు చేస్తున్నారు. అయినప్పటికీ సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్లించలేకపోయారు. అందుకే ఓట్ల చోరీకి పాల్పడుతున్నారని ప్రియాంక గాంధీ విమర్శలు గుప్పించారు. ఎన్డీయే వాగ్దానాలు చూసి మోసపోవద్దని ఓటర్లకు సూచించారు. బీహార్‌లో డబుల్ ఇంజిన్ సర్కార్ లేదని, ప్రతిదీ ఢిల్లీ నుంచి నియంత్రిస్తారని ప్రియాంక పేర్కొన్నారు. ఎన్డీయే పాలనలో ప్రైవేటీకరణ పెద్ద ఎత్తున జరుగుతోందన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను ప్రధాని మోడీ కొందరికి అప్పగించారని ఆరోపించారు. అంతకుముందు పాట్నా విమానాశ్రయంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో ఇండియా కూటమి విజయం సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. బిజెపి కోటి ఉద్యోగాల హామీపై స్పందిస్తూ ఇన్నేళ్ల పాలనలో ఏం చేసిందని ప్రశ్నించారు.

# దుర్భర పేదరికాన్ని నిర్మూలించిన తొలి రాష్ట్రం కేరళ



**తిరువనంతపురం, నవంబరు 1:** దారిద్ర్య రహిత రాష్ట్రంగా కేరళ అవతరించినట్లు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయి విజయన్ ప్రకటించారు. దేశంలో అత్యంత దుర్భర పేదరికాన్ని నిర్మూలించిన తొలి రాష్ట్రంగా గుర్తింపు పొందిందన్నారు. కేరళ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న సిఎం ఈ విషయాన్ని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు 21,263 మందికి మొదటిసారిగా రేషన్ కార్డులు, ఆధార్, పెన్షన్లు వంటి ముఖ్యమైన పత్రాలు మంజూరు చేసిందని తెలి పారు. 4,394కుటుంబాలకు జీవనోపాధి ప్రాజెక్టుల ద్వారా పని కల్పించామన్నారు. ప్రజలందరికీ సమానహక్కులు నివాసం, విద్య, వైద్యం అందుతున్నట్లు తెలిపారు. దీనివల్ల రాష్ట్రం అత్యంత దుర్భర పేదరికం నుంచి బయటపడిందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

# బ్రీచ్‌కాండీ ఆసుపత్రిలో చేరిన సీనియర్ నటుడు ధర్మేంద్ర



**ముంబయి, నవంబరు 1:** బాలీవుడ్ సీనియర్ నటుడు ధర్మేంద్ర ఆసుపత్రిలో చేరారన్న వార్త ఆయన అభిమానులను ఆందోళనకు గురిచేసింది. శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది తలెత్తడంతో ఆయన్ను ముంబైలోని బ్రీచ్‌క్యాండీ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన ఐసీయూలో చికిత్స పొందుతున్నారు. శుక్రవారం రాత్రి జర్నలిస్ట్ విక్కీ లాల్వానీ సోషల్ మీడియా ద్వారా ఈ విష యాన్ని వెల్లడించడంతో ధర్మేంద్ర ఆరోగ్యంపై చర్చ మొదలైంది. 'శ్వాస సంబంధిత సమస్యతో ధర్మేంద్ర ఆసుపత్రికి వచ్చారు. ఆయన ప్రస్తుతం ఐసీయూలో ఉన్నార'ని ఆసుపత్రి సిబ్బంది ఒకరు చెప్పినట్లు ఆయన పేర్కొన్నారు. హృదయ స్పందన రేటు 70 కాగా, రక్తపోటు 140/80గా ఉంది. ఇతర పారామీటర్లు కూడా సాధారణంగానే ఉన్నాయని సదరు సిబ్బంది స్పష్టం చేసినట్లు తెలిసింది.

# 3 నుంచి ధాన్యం కొనుగోలు ప్రారంభం

## పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆరుగొలను రాక



తాడేపల్లిగూడెం, ప్రభాతవార్త : రాష్ట్రంలో ఈ నెల 3వ తేదీ నుంచి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కానున్నాయని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. రైతులు తమ వివరాలను నమోదు చేసుకోవడానికి "7337359375" వాట్సాప్ నంబర్‌కు HI అనే సందేశం పంపి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని తెలిపారు. 2025%-%26 ఖరీఫ్ సీజన్‌లో ప్రభుత్వం 51 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా నిర్ణయించినట్లు మంత్రి వివరించారు. ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా 3,013 రైతు సేవా కేంద్రాలు, 2,061 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ధాన్యం సేకరణలో పాల్గొనడానికి 10,700 మంది సిబ్బందిని సిద్ధం చేశామని, రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత 24 నుండి 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లోకి సొమ్ము జమయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి వెల్లడించారు. గత ఏడాది అనుభవంతో ఈసారి ముందుగానే నాణ్యమైన గోతాలు సిద్ధం చేసుకోవాలి. తేమ శాతం నిర్ధారించే యంత్రాలు, రవాణా సదుపాయాల విషయంలో ఇబ్బందులు లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదేశించారు.

**3న మంత్రి నాదెండ్ల రాక**

తాడేపల్లిగూడెం మండలం ఆరుగొలనులో కొనుగోలు కేంద్రం ప్రారంభం

ఈ నెల 3వ తేదీ సోమవారం తాడేపల్లిగూడెం నియోజకవర్గం లోని ఆరుగొలను గ్రామంలో మంత్రి నాదెండ్ల మనోహర్ అధికారికంగా ధాన్యం కొనుగోలు కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. ఈ మేరకు తాడేపల్లిగూడెం అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.

# పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

# పోలవరం నిర్వాసితులకు 1000 కోట్లు పంపిణీ

- నిర్వాసితులకు వేయి కోట్ల చెక్కును అందజేసిన మంత్రి
-కూటమి అధినేతలకు పాలాభిషేకం
-గ్రీవెన్స్ లో వినతుల స్వీకరణ
- 45కోట్లు జమ, నిర్వాసితుల్లో ఆనందం





వేలేరుపాడు, నవంబర్ 1,ప్రభాత వార్త : పోలవరం భూసేకరణ మరియు పునరావాసం నిమిత్తం వేయి కోట్లు నిధుల విడుదల కోసం వేలేరుపాడు మండలంలో శనివారం తెదేపా మండల అధ్యక్షులు అమరవరపు అశోక్ ఆధ్వర్యంలో సభను నిర్వహించడం జరిగింది. ఈ సభలో నీటిపారుదల శాఖ మంత్రి శ్రీ నిమ్మల రామానాయుడు, కలెక్టర్ శ్రీమతి శ్రీ కె మెట్రి సెల్వి,ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, ఏపీ ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు, పోలవరం ఎమ్మెల్యే చెర్రీ బాలరాజు, రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష,జడ్పీ చైర్ పర్సన్ గంట పద్మశ్రీ ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా అశేష జనవాహిని నడుమ గిరిజన సాంప్రదాయ నృత్యల ప్రదర్శనలతో మంత్రికి ఘన స్వాగతం పలికారు. మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ 2027లో పోలవరం పూర్తిచేయడం ఎంత ప్రాధాన్యతో ఆ పోలవరంకి తమ విలువైన భూములను ఆస్తులను త్యాగం చేసే నిర్వాసితులు కూడా అంతే ముఖ్యమని మంత్రి అన్నారు. ప్రతి నిర్వాసితుడు ఆనందంగా ఉండాలి వారి కుటుంబాలు సంతోషంగా ఉండాలని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరకాలంలోనే 2025 జనవరిలో మొదటి దఫా 900 కోట్లు ఇప్పుడు రెండవ దఫా వేయి కోట్లు నిధులు జమ చేస్తున్నామని అన్నారు. ప్రతి నిర్వాసితులకి న్యాయం జరగాలి అని ఇది అధికారుల బాధ్యత అని అన్నారు. ఏ సమస్య ఉన్న టోల్ ఫ్రీ నెంబర్ 9491041188 నెంబర్కు కాల్ చేసి వివరాలు తెలుసుకోవచ్చని అన్నారు. నిర్వాసితుల నుండి గ్రీవెన్స్ ద్వారా వినతులను స్వీకరించారు. గత ప్రభుత్వం దుర్మార్గమైన చర్యల వలన పది సంవత్సరాలు వెనక్కి పోలవరం వెళ్లిందని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం నిధులు విడుదల చేస్తూ మాట నిలబెట్టు కుంటున్నామని అన్నారు. మంత్రి సభ జరుగుతున్న సమయంలోనే మధ్యాహ్నం 12 గంటలకు నిర్వాసితుల బ్యాంకు ఖాతాలలో 45 కోట్లు జమ చేయడం జరిగింది. అదే రోజు సాయంత్రం నాలుగు గంటల తర్వాత నుండి వారి అకౌంట్లో జమ అయినట్లు సమాచారం నిర్వాసితులకు అందింది.



**నిర్వాసితులకు 1000 కోట్ల చెక్కు అందజేత**

పోలవరం నిర్వాసితులకు జనవరిలో మొదటి దఫా 900 కోట్లు జమ చేయగా శనివారం మంత్రి రెండవ దఫా నిధులు వెయ్యి కోట్లను నిర్వాసితులకు చెక్కు రూపంలో అందజేశారు.

**కూటమి అధినేతలకు పాలాభిషేకాలు :**

నిర్వాసితులకు న్యాయం చేసిన కూటమి అధినేతలు ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు, ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోధీ, ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు నిర్వాసితులు సభాస్థలి నందు పాలాభిషేకాలు చేశారు.

**సందేహాలు సమాధానాలు** : నిర్వాసితులకు ఎటువంటి సందేహాలు అవసరం లేదని 41.15 కాంటూరు తదుపరి 45.72 కాంటూరు వరకు కేంద్ర ప్రభుత్వంతో చర్చించి పూర్తిగా న్యాయం చేస్తామని అన్నారు. 18 సంవత్సరాలు నిండినటువంటి యువతి యువకులకు కూడా న్యాయం జరిగేలాగా అధికారులు చొరవ చూపాలని అన్నారు. గతంలో జరిగిన రేడార్ సర్వే వలన జరిగినటువంటి తప్పులను సరిచేస్తూ మిగిలిన నిర్వాసితులకు కూడా న్యాయం చేస్తామని అని అన్నారు. పోలవరం ప్రాజెక్టు పూర్తి అయ్యే 6 నెలల లోపు నిర్వాసితుల కాలనీలు పూర్తిచేసి నిర్వాసితులకు పూర్తి న్యాయం చేస్తామని అన్నారు.

# ఒకేసారి పింఛన్ల పెంపుదల చారిత్రాత్మక నిర్ణయం

- జిల్లాలో 2,60,036 మందికి రూ 113.72 కోట్లు పంపిణీ
- చాట్రాయి మండలంలో 3.53 కోట్లు పంపిణీ
- మంత్రి పార్థసారథి





పేదల సమస్యలు అడిగి తెలుసుకుంటున్న మంత్రి

చాట్రాయి, నవంబర్ 1, ప్రభాతవార్త : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కసారిగా ఫంక్షను పెంపు చేసి అమలు చేయటం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయమని రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. చాట్రాయి మండలంలో నరసింహారావు పాలెం గ్రామంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో శనివారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వృద్ధులను పలకరిస్తూ యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. పెన్షన్ పెంపు వృద్ధులకు కొందరిని అడగగా పలువురు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏలూరు జిల్లాలో రెండు లక్షల 60 వేల 36 మందికి గాను 113.72 కోట్లు పంపిణీ చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఒక్క చాట్రాయి మండలంలోనే వివిధ రకాల పింఛన్లు 8,305 మందికి రూ 3 కోట్ల 52 లక్షల 60 వేల రూపాయలు పంపిణీ చేస్తున్నట్లు ఆయన వివరించారు. ప్రజలు అడిగిన కొన్ని సమస్యలను వెనువెంటనే పరిష్కరించారు. కొందరు ఇల్లు కావాలని అడగగా వెంటనే ధరఖాస్తులు పెట్టుకోండి వెంటనే మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. చాట్రాయి మండలంలో 100 మందికి పైగా గొర్రెలు పెంపకం దారులను గుర్తించి ఒక్కొక్కరికి రూ 4 లక్షలు చొప్పున నాలుగు కోట్లు మంజూరుకు అధికార్లు చర్యలు చేపట్టాలని, బ్యాంకు అధికారులతో మంత్రి స్వయంగా మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకునేలా వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు ఒకే రోజున ఒకే సారి పెద్ద ఎత్తున పింఛన్లను సొమ్ముపెంచి ప్రతినెల ఇంటింటికి వెళ్ళి నిరుపేద కుటుంబాలను కలుసుకుని వారి యోగక్షేమాలు, కుటుంబ ఆరోగ్య ఆర్థిక పరిస్థితులను అడిగి తెలుసుకుని పింఛన్లు సొమ్ము అందజేస్తున్నామని అన్నారు. వృద్ధులు, వితంతువులకు రూ 3 వేలు నుంచి రూ 4 వేలుకు, దివ్యాంగులకు రూ 3 వేలు నుంచి రూ 6 వేలుకు, బెడ్ రెస్టులో ఉన్న వారికి రూ 10 వేలు, రూ 15 వేలు చొప్పున పెంచి అందిస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం వెయ్యి రూపాయలు పెంచడానికి ఐదేళ్లు పట్టిందని, పనిచేసే ప్రభుత్వానికి, పనిచెయ్యని ప్రభుత్వానికి తేడాను ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. ఏ ఆదరణ లేక నిరాధారణకు గురైన వృద్ధులు, వితంతు దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా అత్యధికంగా పింఛన్లు అందిస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ మాత్రమేనన్నారు. ప్రజలకు మేలు చేయాలని ఉద్దేశంతోనే అభివృద్ధి, సంక్షేమ దిశగా రాష్ట్రానికి మంచి ప్రజాపాలన అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి తహశీల్దారు జి.బద్రు, యంపిడివో బి.ఏ. సత్యనారాయణ, వివిధ శాఖల అధికారులు, గ్రామ సచివాలయ, వివిధ శాఖల ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఇజ్జి గాని వెంకటేశ్వరరావు, మందపాటి బసవ రెడ్డి, మోరంపూడి శ్రీనివాసరావు, నక్కా రాము, మరిడి చిట్టిబాబు, పుచ్చకాయల నోబుల్ రెడ్డి, సహకార సంఘ అధ్యక్షులు కట్టా నాగ దుర్గారావు, తల్లాడ శ్రీనివాసరావు, గారపాటి మారేష్,కూటమి నాయకులు, లబ్ధిదారులు వారి కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజలు విరివిగా పాల్గొన్నారు.

# రాజకీయాల్లో సేవాభావం కొలమానం

## మాజీ మంత్రి పైడికొండల విగ్రహావిష్కరణలో కేంద్రమంత్రి వర్మ



తాడేపల్లిగూడెం, ప్రభాతవార్త: రాజకీయాల్లో సేవాభావం కొలమానమని నిరూపించిన గొప్ప వ్యక్తి దివంగత మాజీ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు అని కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ అన్నారు. కీర్తిశేషులు దేవాదాయశాఖ మాజీ మంత్రి పైడికొండల మాణిక్యాల రావు 65 వ జయంతి సందర్భంగా తాడేపల్లిగూడెం ఎస్వీఆర్ సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన మాణిక్యాలరావు కాంస్య విగ్రహాన్ని స్థానిక ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. విగ్రహావిష్కరణ కేంద్ర ఉక్కు పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ , స్థానిక ఎమ్మెల్యే శ్రీనివాస్, పైడికొండలో మాణిక్యాలరావు, కుమార్తె సింధు, అల్లుడు నవీన్, గట్టిం మాణిక్యాలరావు, రాష్ట్ర భవన నిర్మాణ కార్మికుల సంఘ చైర్మన్ వలవల బాబ్జి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసన్న లక్ష్మి ,బిజెపి తాడేపల్లిగూడెం అసెంబ్లీ ఇన్చార్జ్ ఈతకోట భీమశంకరరా వు, రాష్ట్ర కార్యదర్శి భోగిరెడ్డి ఆదిలక్ష్మి, జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవిగారు, శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్చార్జ్ కోలా ఆనంద్, బిజెపి పట్టణ అధ్యక్షులు దువ్వా శ్రీను, భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకులు, రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున వచ్చి నివాళు లర్పిం చారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ మాట్లాడుతూ పైడికొండల మాణిక్యాలరావు తో తనకున్న ఆత్మీయ కుటుంబ బాంధవ్యాలను అనుబంధాల గురించి వివరించారు. మాణిక్యాలరావు 2014లో అసెంబ్లీకి పోటీ చేసి మంత్రి అయిన సందర్భంలో పొత్తు కారణంగా నీకు ఎన్నికలలో అవకాశం రాలేదని, తదుపరి మంచి అవకాశం వస్తుందని ఆయన అనేకసార్లు చెబుతూ ఉండేవారన్నారు. మాణిక్యాలరా వుకు టికెట్ వచ్చినప్పుడు కొంతమంది ఏ విధంగా అల్లరి చేశారో ఈ ఎన్నికల్లో తణుకు ఎంపీ టికెట్ వచ్చినప్పుడు డబ్బు లేదని ఎలా గెలుస్తారు అంటూ కొందరు అల్లరి చేసిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. సభాధ్యక్షులు స్థానిక ఎమ్మెల్యే శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ ప్రాంత స్వరూపాన్ని మార్చివేసి ఎంతో అభివృద్ధి చేసిన మహనీయుడు పైడికొండల మాణిక్యాలరావు అని నివాళులర్పించారు. జాతీయ సాంకేతిక విద్యాలయం సాధన కోసం పెద్ద ఎత్తున చేసిన పోరాటం మర్చిపోలేమన్నారు. కొంతమంది ఇదే ప్రదేశంలో విమానాశ్రయం ఏర్పాటు చేయాలని ఒత్తిడి చేశారని, నిట్ ఏర్పాటు అయ్యాక ప్రత్యామ్నాయ ప్రదేశంలో విమానాశ్రయం ఏర్పాటు చేస్తామని అప్పుడు మాట ఇచ్చారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు కృషితో ఇక్కడ విమానాశ్రయం మంజూరు అయిందని వివరించారు. బిజెపి జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి మాట్లాడుతూ దివంగత మాజీ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు స్ఫూర్తితో తాను రాజకీయాల్లోకి వచ్చానని తెలిపారు. రాష్ట్ర భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ వలవల బాబ్జి మాట్లాడుతూ ఒక సామాన్య వ్యక్తిగా అసామాన్య స్థాయికి ఎదిగిన గొప్ప నాయకుడు మాణిక్యాల రావు అని కొనియాడారు. బిజెపి రాష్ట్ర నాయకులు పృథ్వీరాజ్(విశాఖపట్నం), రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు కోడూరు లక్ష్మీనారాయణ, ఏలూరు జిల్లా అధ్యక్షులు విక్రమ్ కిషోర్, పూర్వ అధ్యక్షులు నార్ని తాతాజీ, జాతీయ కౌన్సిల్ సభ్యులు కర్రి ప్రభాకర్ బాలాజీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మిప్రసన్న సాలగ్రామ,బిజెపి ఎన్టీఆర్ జిల్లా ఇంచార్జ్ ఉన్నమట్ల కబర్ధి, తూర్పుగోదావరి జిల్లా బిజెపి అధ్యక్షులు ఫిక్కి నాగేంద్ర, నర్సాపురం బిజెపి మీడియా ఇన్చార్జి నరిసే సోమేశ్వరరావు తెలుగుదేశం సీనియర్ నాయకులు పసలు అచ్యుతం, జనసేన పట్టణ అధ్యక్షులు వర్తనపల్లి కాశి, తదితరులు మాట్లాడారు.



# ఆపదలో ఉన్నవారికి ముఖ్యమంత్రి సహాయనిధి ఆపన్న హస్తం -మంత్రి పార్థసారథి



ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ



రోడ్డు శంకుస్థాపన

చాట్రాయి, నవంబరు 1, ప్రభాతవార్త ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు ముఖ్యమంత్రి సహాయనిది ఒక వరమని రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. చాట్రాయి మండలం నరసింహారావు పాలెం క్రొత్త అర్జునవాడ, రామాలయం వద్ద రూ 20 లక్షలతో రెండు సిసిరోడ్డులు ప్రారంభోత్సవాలు చేసిన అనంతరం నరసింహారావు పాలెం రైతుసేవాకేంద్రంలో 19 మంది నిరుపేదలకు రూ 7 లక్షల రూపాయలు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. పిట్టలవారి పాలెం గ్రామంలో చెరువును పరిశీలించి, చెరువు సమస్యలు పరిష్కరించి రైతులకు ఏటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులకు మంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం దిశగా

7వ పేజీలో



ప్రజలతో ముఖాముఖి

కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని అటువంటి మంచి ప్రభుత్వాన్ని అన్ని వర్గాలు ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. గ్రామాల్లో పెండింగులో ఉన్న వివిధ రకాలు అభివృద్ధి కార్యక్రమాలను దశలు వారీగా పూర్తి చేస్తామన్నారు. నిరుపేద, మధ్యతరగతి

# కేసుల రాజీకి లోక్ అదాలత్ చక్కని వేదిక .....

**నరసాపురం ప్రభాతవార్త** డిసెంబర్ నెల 13వ తారీకు న జరగబోయే జాతీయ లోక్ అదాలత్ పై ప్రత్యేక దృష్టి సారించాలని , కక్షిదారులకు తక్కువ సమయంలో సమ న్యాయం అందించుటలో పోలీస్ అధికారులు, న్యాయవాదులు సమన్వయంతో పనిచేయాలని నర్సాపురం 10వ అదనపు జిల్లా న్యాయమూర్తి ఎ. వాసంతి ఈ రోజు కోర్ట్ హాల్ నందు నరసాపురం మరియు పాలకొల్లు కోర్టు లకు సంబంధించిన పోలీసు ఉన్నతాధికారులతో, నిర్వహించిన సమీక్ష సమావేశంలో అన్నారు. ఇప్పటికే ఆయా పోలీసు స్టేషన్ లు గుర్తించిన రాజీ పడతగిన కేసులను ప్రీ లోక్ అదాలత్ ద్వారా రాజీ చేయవలసినదిగా, అందుకు న్యాయవాదులు కూడా తమ వంతు సహకరించవలసినదిగా సూచించారు. పోలీసు అధికారులు తమ సమయాన్ని హెచ్చించి ఆయా కోర్టు లలో పెండింగ్ లో ఉన్న రాజీ చేయదగిన కేసులను గుర్తించి, ఇరుపార్టీలకు నోటీసులు ఇచ్చి లోక్ అదాలత్ యొక్క ప్రాముఖ్యతను వివరించి ఎక్కువ కేసులు రాజీ అయ్యేలా తమ వంతు కృషి చేయవలసినదిగా సూచించారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు జి. గంగరాజు, ఆర్. వరలక్ష్మి, ఎస్. రాజ్యలక్ష్మి, నరసాపురం బార్ అసోసియేషన్ కార్యదర్శి వి. సూర్య ప్రకాశరావు, పాలకొల్లు బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎమ్. ప్రసాద్, నరసాపురం , పాలకొల్లు పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ లు బి. యాదగిరి, కె . రజని కుమార్, నర్సాపురం ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎస్. రాంబాబు, మరియు మొగల్తూరు, యలమంచిలి, నరసాపురం గ్రామీణ, పాలకొల్లు , పోడూరు, ఆచంట, పెనుగొండ సబ్ ఇన్స్పెక్టర్ లు, కోర్ట్ లైజన్ ఎ.ఎస్.ఐ కె.సూర్య భాస్కర్ రావు ఆయా పోలీస్ స్టేషన్ లకు చెందిన కోర్ట్ ప్రతినిధులు పాల్గొన్నారు .





# నేడే లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం

అత్తిలి -నవంబర్ 1 (ప్రభాతవార్త) :అత్తిలి మండలం మంచిలి గ్రామంలో భగవాన్ పూతరేకుల ఫ్యాక్టరీ వద్ద అత్తిలి లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షుడు శిరగాని నాగేశ్వరరావు, బిందులత దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసారు.. శిబిరాన్ని లైన్స్ జి ఏ టి కోఆర్డినేటర్ పుట్టా విజయశ్రీ ప్రారంభిస్తారని, తణుకు మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ సిహెచ్. పావని, డాక్టర్ బొల్లినేని కృష్ణ,డాక్టర్ పి. శ్రీనివాస్, డాక్టర్ రాఘవేంద్ర వివిధ రకాల రోగులను పరీక్షిస్తారని తెలిపారు. మంచిలి పరిసర గ్రామాల వారు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని నాగేశ్వరరావు కోరారు.

# పెన్షన్ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్

## లబ్ధిదారులతో సమస్యలు తెలుసుకున్న బడేటి బ్రహ్మాజీ

పెనుగొండ, నవంబర్ 1 (ప్రభాతవార్త): పెనుగొండ మండలంలోని వివిధ గ్రామాల్లో శనివారం నిర్వహించిన పెన్షన్ పంపిణీ కార్యక్రమాల్లో పెనుగొండ ఏఎంసీ చైర్మన్ బడేటి బ్రహ్మాజీ పాల్గొన్నారు. ఉదయం నుంచి వృద్ధులు, విధవలు, దివ్యాంగులు, ఆధారపడ్డ వర్గాల లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో హాజరై తమ పెన్షన్ సొమ్మును స్వీకరించారు. ఈ సందర్భంగా బ్రహ్మాజీ లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం తీసుకొస్తున్న సంక్షేమ పథకాల ద్వారా ప్రతి అర్హుడికి న్యాయం జరుగుతోందని ఆయన పేర్కొన్నారు. లబ్ధిదారులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా గ్రామ స్థాయిలో సక్రమంగా పెన్షన్ పంపిణీ జరుగుతున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, గ్రామ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ప్రజల సేవకే ప్రభుత్వం కట్టుబడి ఉందని, భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ పథకాలు అమలులోకి వస్తాయని ఆయన తెలిపారు.



## ఆంధ్ర రాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన మహా మనిషి పొట్టి శ్రీరాములు

ఆగిరిపల్లి నవంబర్ 1 ప్రభాతవార్త స్థానిక ఆర్యవైశ్య కల్యాణ మండపంలో శనివారం ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఆగిరిపల్లి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చలవాది వెంకటరత్నం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్ర నిర్మాణానికి తన ప్రాణత్యాగం చేసిన మహానుభావుడని, తెలుగు జాతి ఆత్మగౌరవం కోసం నిరాహార దీక్షచేసి ప్రజలకు స్ఫూర్తిదాయకుడైన పేర్కొన్నారు. ఆయన త్యాగమే ఆంధ్ర రాష్ట్ర ఆవిర్భావానికి మార్గదర్శకమైందని, ప్రతి తెలుగు వ్యక్తి ఆయనను స్మరించుకోవాలని వక్తలు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎం శివరామమూర్తి, కె శ్రీనివాసరావు, వై. రాంబాబు, జె. కోటేశ్వరరావు, వై. చంద్రశేఖర్, వై. మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# నిత్యవసర సరుకులు పంపిణీ కార్యక్రమం

మొగల్తూరు నవంబర్ 1 (ప్రభాతవార్త) మొగల్తూరు మండలం కేపీ పాలెం సౌత్ మరియు కేపీ పాలెం నార్త్ గ్రామాలలో ముంతా తుఫాన్ బాధితులకు కూటమి ప్రభుత్వం అందిస్తున్న నిత్యవసర సరుకులు శనివారం ప్రభుత్వ విప్ మరియు శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్, మాజీ మంత్రివర్యులు మరియు కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు, టిడిపి ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు పంపిణీ చేశారు, తుఫాన్ ప్రభావిత కుటుంబాలతో పాటు వేటనిషేధం కారణంగా జీవనోపాధి కోల్పోయిన మత్స్యకార కుటుంబాలకు, బియ్యం కందిపప్పు పంచదార వంటనూనె ఉల్లిపాయలు బంగాళదుంపల వంటి నిత్యవసర సరుకులు అందజేశారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొమ్మిడి నాయక్ మాట్లాడుతూ, తుఫాన్ కారణంగా కష్ట సమయంలో ఉన్న ప్రజల కు ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని, ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని, ఆయన తెలియజేశారు, కార్యక్రమంలో మండల తాసిల్దార్ కే రాజ్ కిషోర్ రాష్ట్ర మత్స్యకార అభివృద్ధి చైర్మన్ కొల్లు పెద్దిరాజు, జిల్లా మత్స్యకార సంఘాల అధ్యక్షులు మైల వసంతరావు, ఏఎంసీ చైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ వలవల నాని వాతాడి కనకరాజు సిరిగినీడి రాజ్యలక్ష్మి వాతాడి ఉమ కొల్లాటి గోపికృష్ణ జనసేన టిడిపి బిజెపి నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



## కౌలు రైతులందరికీ న్యాయం చేయాలి- కూసంపూడి సుబ్బరాజు



గుత్తుల వెంకటేశ్వర్లు, కౌలు రైతులు బొక్కరాము, బొక్క దానేశ్వర రావు, పాటి వెంకట రామకృష్ణ, వానపల్లి సోమేశ్వరరావు, గుత్తుల పురుషోత్తం రావు తదితరులు పాల్గొన్నారు.

పెనుమంట్ర-(ప్రభాతవార్త) :పంట నష్టపోయిన కౌలు రైతులందరినీ ప్రభుత్వం ఆదుకోవాలని కౌలు రైతుల సంఘం జిల్లా కమిటీ సభ్యులు కూసం పూడి సుబ్బరాజు తెలిపారు. శనివారం మండలంలోని ఇల్లిందల పర్రు గ్రామంలో కౌలు రైతుల సంఘం ఆధ్వర్యంలో తుఫాను వల్ల నష్టపోయిన పంట పొలాలను కౌలు రైతు సంఘం సభ్యులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల సంభవించిన తుఫాన్ వల్ల సుమారుగా ఎకరానికి 20 నుంచి 25 వేల వరకు నష్టం వాటిల్లిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పర్సంటేజ్ ప్రకారం కాకుండా క్షుణ్ణంగా పరిశీలించి ఎవరికీ అన్యాయం జరగకుండా చూడాలని తెలిపారు. ప్రస్తుతం తుఫాను కారణంగా పడిపోయిన వరి ఫలాలు ఏ విధంగా కూడా పనికి రావని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారుగా ఒక ఇల్లిందల పర్రు గ్రామంలోనే 100 ఎకరాలు పంట నష్టం ఉండవచ్చని అంచనా వేసారు. ఈ కార్యక్రమంలో

## ఏజెన్సీ కాంట్రాక్ట్ వైద్య ఉద్యోగులను రెగ్యులర్ చేయండి



వేలేరుపాడు, నవంబర్1, ప్రభాత వార్త : ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖ మంత్రి శ్రీ నిమ్మల రామానాయుడుని పోలవరం భూసేకరణ మరియు పునరావాసం నిమిత్తం వెయ్యి కోట్లు నిధులు విడుదల సందర్భంగా పర్యటనకు విచ్చేసిన మంత్రిని ఏజెన్సీ వైద్య ఆరోగ్యశాఖ కాంట్రాక్ట్ ఉద్యోగులు తమను రెగ్యులర్ చేయాలని మంత్రిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఏజెన్సీ ప్రాంతంలో పనిచేయుచున్న వైద్య ఆరోగ్య శాఖలోని కాంట్రాక్ట్ ఉద్యోగులను ఎన్ని సంవత్సరాల నుండి సర్వీసులో ఉన్నారని ప్రతిపాదికన కాకుండా స్పెషల్ జీవో ద్వారా ఏజెన్సీ ఏరియా పరిస్థితుల దృష్ట్యా తమ యొక్క ఆర్థిక ఇబ్బందులు మరియు వైద్య ఆరోగ్య రంగంలో అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్న తమ సేవలను గుర్తించి రెగ్యులర్ చేసి తమ జీవితాల్లో వెలుగులు నింపాలని మంత్రిని కోరారు.

## కార్మిక నాయకుడు చింతకాయల మృతి పట్ల సంతాప సభ



సంతాప సభలో కొత్తపల్లి నాగరాజు జి దుర్గా ప్రసన్న బజార్ జట్టు కార్మికులు బాబూరావు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.

మొగల్తూరు నవంబర్ 1 (ప్రభాతవార్త)కార్మిక నేత వామపక్ష నాయకుడు చింతకాయల బాబూరావు మృతి పట్ల మొగల్తూరు మండలం సిఐటియు మండల కమిటీ సంతాప సభ శనివారం నిర్వహించారు. సభలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు తెలగంశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ రైస్ మిల్ కార్మికుడిగా పనిచేస్తూ కార్మిక నేతగా ఎదిగిన చింతకాయల బాబురావు ఎంత తొందరగా మరణించడం బాధాకరమని అన్నారు సిఐటియు తాడేపల్లిగూడెం ఏరియా నాయకుడిగా జిల్లా కార్యదర్శిగా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పనిచేసిన బాబూరావు మరణించడం అట్ట విచారం వ్యక్తం చేశారు. సిఐటియు ఆయనకు వామపక్ష ఉద్యమానికి చేసిన కృషి పట్ల విచారణ ఆయన వ్యక్తం చేశారు.

## ఆంధ్ర రాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన మహనీయుడు పొట్టి శ్రీరాములు

### - అమరజీవికి మంత్రి పార్థసారధి నివాళులు



చాట్రాయి, నవంబర్ 1, ప్రభాతవార్త : ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం అమరణ నిరాహార దీక్ష చేసి రావణత్యాగం చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారధి అన్నారు. మండలంలోని నరసింహారావుపాలెం గ్రామంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూల మాలవేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో అంతర్భాగమై ఉండేవారమని తెలుగు ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం కావాలంటూ ఆ మహనీయుడు చేసిన పోరాట ఫలితమే ఆంధ్రప్రదేశ్ అవతరించిందని నేడు మనమే పాలన సాగించుకుంటున్నామని చెప్పారు. పొట్టి శ్రీరాములు మృతి చెందాక 1956,నవంబర్ 1న తెలంగాణతో కలిసి ఆంధ్రప్రదేశ్ గా ఏర్పాటు అయ్యిందని చెప్పారు. నేడు తిరిగి తెలంగాణ మన నుండి జూన్ 2, 2014 న విడిపోయిందని చెప్పారు. మహనుభావులు పొట్టి శ్రీరాములు ఆత్మ బలిదానం ఉంది. మద్రాసులో కలిసి ఉన్నప్పుడు తెలుగు వారి ఉనికికి ప్రత్యేకమైన గుర్తింపు ఉండేది కాదని ఎన్నో అవమానాలకు గురికావాల్సి వచ్చేదని ఆయన గుర్తు చేశారు. పొట్టి శ్రీరాములు త్యాగాలను ప్రతి ఒక్కరూ నిత్యం గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. మహనీయుడు వల్ల రాష్ట్రం ఏర్పడిందని విషయం ఎన్నటికీ మరవరాదని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్ర రాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన మహనీయుడు పొట్టి శ్రీరాములు

### - అమరజీవికి మంత్రి పార్థసారధి నివాళులు

చాట్రాయి, నవంబర్ 1, ప్రభాతవార్త : ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం అమరణ నిరాహార దీక్ష చేసి రావణత్యాగం చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారధి అన్నారు. మండలంలోని నరసింహారావుపాలెం గ్రామంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూల మాలవేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో అంతర్భాగమై ఉండేవారమని తెలుగు ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం కావాలంటూ ఆ మహనీయుడు చేసిన పోరాట ఫలితమే ఆంధ్రప్రదేశ్ అవతరించిందని నేడు మనమే పాలన సాగించుకుంటున్నామని చెప్పారు. పొట్టి శ్రీరాములు మృతి చెందాక 1956,నవంబర్ 1న తెలంగాణతో కలిసి ఆంధ్రప్రదేశ్ గా ఏర్పాటు అయ్యిందని చెప్పారు. నేడు తిరిగి తెలంగాణ మన నుండి జూన్ 2, 2014 న విడిపోయిందని చెప్పారు. మహనుభావులు పొట్టి శ్రీరాములు ఆత్మ బలిదానం ఉంది. మద్రాసులో కలిసి ఉన్నప్పుడు తెలుగు వారి ఉనికికి ప్రత్యేకమైన గుర్తింపు ఉండేది కాదని ఎన్నో అవమానాలకు గురికావాల్సి వచ్చేదని ఆయన గుర్తు చేశారు. పొట్టి శ్రీరాములు త్యాగాలను ప్రతి ఒక్కరూ నిత్యం గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. మహనీయుడు వల్ల రాష్ట్రం ఏర్పడిందని విషయం ఎన్నటికీ మరవరాదని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల పట్ల ప్రభుత్వం అండగా

### పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో సర్పంచ్ నక్కశ్యామలసోని శాస్త్రి

పెనుగొండ, నవంబర్ 1 (ప్రభాతవార్త):పెనుగొండ గ్రామపంచాయతీ పరిధిలో శనివారం ఉదయం నిర్వహించిన పెన్షన్ పంపిణీ కార్యక్రమం గ్రామంలో ఉత్సాహంగా సాగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నక్క శ్యామలసోని శాస్త్రి ప్రధాన అతిథిగా హాజరై పెన్షన్‌లను స్వయంగా లబ్ధిదారులకు అందజేశారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలలో పెన్షన్ పంపిణీ అత్యంత మానవతా కార్యక్రమమని ఆయన పేర్కొన్నారు. వృద్ధులు, విధవ మహిళలు, వికలాంగులు, నిరుపేదలు వంటి వర్గాలకు ప్రతి నెలా ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్ ద్వారా వేలాది మంది ప్రజలకు ఆర్థిక భరోసా కలుగుతోందన్నారు. పేదల ఆత్మగౌరవం కాపాడేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని, అందుకు గ్రామస్థాయి ప్రజాప్రతినిధులు, అధికారులు నిబద్ధతతో పనిచేయాలని శాస్త్రి సూచించారు. సర్పంచ్ శ్యామలసోని శాస్త్రి మాట్లాడుతూ %-% "ప్రతి అర్హుడికి పెన్షన్ సమయానికి అందేలా పంచాయతీ సిబ్బంది కృషి చేస్తున్నారు. ఎవరూ అన్యాయానికి గురికాకుండా, ప్రతి లబ్ధిదారుడు ప్రభుత్వం అందించే లబ్ధి పొందేలా మేము కట్టుబడి ఉన్నాం. గ్రామంలో ఉన్న వృద్ధులు, దివ్యాంగులు, మహిళలు ఆనందంగా జీవించేలా ప్రభుత్వం తీసుకున్న సంక్షేమ పథకాలు ప్రతీ ఇంటికి చేరుతున్నాయి. పేదల సమస్యలు, అవసరాలు తెలుసుకుని వాటి పరిష్కారానికి నేను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాను" అన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. ఉదయం తొలినాళ్ల నుండి పెన్షన్ అందించేందుకు వచ్చిన లబ్ధిదారులు ఆనందంగా తమ పెన్షన్‌లు అందుకున్నారు. వృద్ధులు, మహిళలు సర్పంచ్ శ్యామలసోని శాస్త్రి సేవా భావాన్ని కొనియాడారు. సమాజంలోని ప్రతి వర్గం అభివృద్ధే తమ లక్ష్యమని సర్పంచ్ పేర్కొంటూ, గ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు.

## గుమ్ములూరులో ఉపాధి హామీ పథకం పనులకు తీర్మానం

పోడూరు,నవంబర్01,ప్రభాత వార్త: గుమ్ములూరు గ్రామ పంచాయతీలో 2026%-%2027 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టబోయే పనుల గుర్తింపు, అంచనాల తయారీకి సంబంధించి చివరి గ్రామసభ శనివారం గ్రామ పంచాయతీ కార్యాలయం నందు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో మొత్తం 86 ఉపాధి పనులు గుర్తించి, వాటి పై గ్రామసభలో తీర్మానాలు ఆమోదించబడ్డాయి. ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకం మండల అదనపు అధికారి కె. బాబురావు మాట్లాడుతూ గ్రామానికి రాబోయే సంవత్సరానికి సుమారు రూ. 38 లక్షల విలువైన పనులను ప్రతి కుటుంబం ఈ ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలి. గ్రామాభివృద్ధి తో పాటు కుటుంబ ఆర్థిక స్థితి మెరుగుపడేలా కృషి చేయాలని అన్నారు. ఇప్పటి వరకు 13 గ్రామలలో గ్రామ సభలు పూర్తి చేసి 986 పనులు గుర్తించి వాటి తీర్మానాలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు కె. దుర్గారావు, బీజేపీ గ్రామ అధ్యక్షులు కె. జయరాం, జనసేన నాయకులు రాంబాబు, కె. నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మానవతా ఆధ్వర్యంలో రాష్ట్ర అవతరణ దినోత్సవం,



పెనుమంట్ర-ప్రభాతవార్త :మండలంలోని మార్టేరు కూడలలో రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి మానవతా సభ్యులు పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మానవత జిల్లా కమిటీ మెంబెర్ కొత్త సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరామలు త్యాగ ఫలితమే ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మానవతా అధ్యక్షులు శీరం విశ్వనాధం, ఆత్మీయ సహకార కమిటీ చైర్మన్ చిర్ల శ్రీనివాసరెడ్డి (సి ఎస్ ఆర్), పూర్వ అధ్యక్షులు కర్రి కృష్ణారెడ్డి, పడాల రామచంద్రారెడ్డి, మరియు మానవతా సభ్యులు పాల్గొన్నారు

## తీరం తుఫాను బాధితులకు సర్కారు సాయం





నర్సాపురం ప్రభాత వార్త :మొంథా తుఫాన్ ప్రభావంతో తీవ్ర నష్టాన్ని చవిచూసిన నరసాపురం నియోజకవర్గంలోని వేములదీవి ఈస్ట్, చిన్నమైనవానిలంక, వేములదీవి వెస్ట్, కె.పి.పాలెం సౌత్ గ్రామాల ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న నిత్యావసర సరుకులను శనివారం ప్రభుత్వ విప్ మరియు నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్, మాజీ మంత్రివర్యులు కాపు కార్పొరేషన్ ఛైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు, టిడిపి ఇన్‌ఛార్జ్ పొత్తూరి రామరాజు పంపిణీ చేశారు. తుఫాను ప్రభావిత కుటుంబాలతో పాటు వేట నిషేధం కారణంగా జీవనోపాధి కోల్పోయిన మత్స్యకార కుటుంబాలకు కూడా బియ్యం, కందిపప్పు, పంచదార, వంటనూనె, ఉల్లిపాయలు, బంగాళదుంపలు వంటి నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ, తుఫాను ప్రభావిత ప్రజల కష్టసమయంలో ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని, బాధిత కుటుంబాల పునరావాసం కోసం అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ఓ సత్యనారాయణ, రాష్ట్ర మత్స్యకార అభివృద్ధి చైర్మన్ కొల్లు పెద్దిరాజు, జిల్లా మత్స్యకార సంఘాల అధ్యక్షులు మైల వసంతరావు , ఏఎంసీ చైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ, వలవల నాని , వాతాడి కనకరాజు, సిరిగినీడి రాజ్యలక్ష్మి,వాతాడి ఉమా,బందెల రవీంద్ర,కొల్లాటి గోపికృష్ణ, బల్ల హనుమంతు, దేసినీడి గంగాధర్, వట్టిప్రోలు సతీష్, తిరుమణి శ్రీరామ్ మరియు జనసేన టిడిపి, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్.టి.ఆర్ పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు కొండ్రెడ్డి కిషోర్



జంగారెడ్డిగూడెం ప్రభాతవార్త :జంగారెడ్డిగూడెం పట్టణంలో ఎన్టీఆర్ పింఛన్ పంపిణీ కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు కొండ్రెడ్డి కిషోర్ మాట్లాడుతూ జంగారెడ్డిగూడెం పట్టణంలో వివిధ వార్డుల్లో పెన్షన్ పంపిణీ కార్యక్రమం అద్భుతంగా,శరవేగంగా సచివాలయ సిబ్బంది ఉదయం 6.00 నుండి లబ్ధిదారుల ఇంటి వద్దనే అందిస్తున్నారని,తుఫాన్ వలన ఆర్థికంగా ఇబ్బందులు వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎటువంటి ఆటంకాలు లేకుండా పాలన సాగుతుందని అన్నారు. ప్రతి నెల 1 వ తేదీన కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పథకంలో భాగంగా శనివారం ఏలూరు జిల్లా, చింతలపూడి నియోజకవర్గం,జంగారెడ్డిగూడెం పట్టణంలో ప్రతి వార్డులో గల కూటమి నాయకులతో కలిసి లబ్ధిదారులకు వారి ఇళ్ల దగ్గరే పింఛన్లు పంపిణీ చేయడం జరిగింది. దేశంలోనే ఎక్కడా లేని విధంగా వృద్ధులకు ప్రతి నెల నాలుగువేలు,దివ్యాంగులకు ఆరు వేలు,పూర్తి స్థాయి వైకల్యం,దీర్ఘకాల వ్యాధిగ్రస్తులకు నెలనెల పదిహేను వేల రూపాయలు అందిస్తున్న ఘనత,ఏకైక రాష్ట్రం మన ఆంధ్రప్రదేశ్ అని సగర్వంగా తెలియజేస్తున్నామని. నిస్సహాయుల జీవితాలకు నిండైన భరోసా అందించడమే లక్ష్యంగా సంక్షేమ సారధి సీఎం చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ముందడుగు వేస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో పెనుమర్తి రామ్ కుమార్,బొబ్బర రాజుపాల్ కుమార్, చెరుకూరి శ్రీధర్,గెడా సుబ్రహ్మణ్యం,సచివాలయ సిబ్బందితో పాటు కూటమి నాయకులు పాల్గొన్నారు .

## ఘనంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం



పెనుగొండ, నవంబర్ 1 (ప్రభాతవార్త): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని పెనుగొండ గ్రామ పంచాయతీ పరిధిలో శనివారం ఉదయం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ నక్కా శ్యామల సోనీ శాస్త్రి రాష్ట్ర ఏర్పాటుకు తమ ప్రాణాలు అర్పించిన అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలదండతో గౌరవ నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌తో పాటు గ్రామ పంచాయతీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్యామల సోనీ శాస్త్రి మాట్లాడుతూ "పొట్టి శ్రీరాములు గారి త్యాగమే మన తెలుగు రాష్ట్రం ఆవిర్భావానికి మూలం. ఆయన నిరాహార దీక్షతో చేసిన త్యాగం దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది" అని పేర్కొన్నారు. ఆమె ఇంకా మాట్లాడుతూ, "ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి దిశగా మరింత ముందుకు సాగాలంటే ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్రను నిర్వర్తించాలి. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయికి దాకా ఐక్యతతో కృషి చేస్తేనే నిజమైన పొట్టి శ్రీరాములు త్యాగానికి గౌరవం చేకూరుతుంది" అని అన్నారు. ఈ సందర్భంగా పాల్గొన్న ప్రజలు కూడా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి, మౌన ప్రణామం చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది, మహిళా సంఘాల ప్రతినిధులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వార్త
విలేకరులు కావలెను
వార్త తెలుగుదిన పత్రిక నందు పని చేయుటకు ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాలకు సంబంధించి వివిధ మండల కేంద్రాలలో పని చేయుటకు విలేకరులు కావలెను.
ఏలూరు జిల్లా... జంగారెడ్డిగూడెం, జంగారెడ్డిగూడెం రూరల్, ఏలూరు, ద్వారకాతిరుమల, కామవరపుకోట, టి.నర్సాపురం, దెందులూరు, పెదవేగి, పోలవరం,కొయ్యలగూడెం
పశ్చిమ గోదావరి జిల్లా... ఆకివీడు, గణపవరం, నిడమర్రు, ఆచంట, పాలకొల్లు, వీరవాసరం, యలమంచిలి, పెనుగొండ
ఆసక్తి గల అభ్యర్థులు ఈ క్రింది ఫోన్ నెంబర్‌కు సంప్రదించవలెను.
ఫోన్ : 9704502377

## కార్తీకమాసం శివాలయాలలో భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలి

### - జిల్లా కలెక్టర్ చదలవాడా నాగరాణి



భీమవరం నవంబర్ 1ప్రభాతవార్త :కార్తీక మాసం సందర్భంగా శైవాలయాలలో భక్తులకు ఇబ్బంది లేకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి బివి రాజ్ పార్క్ ముందు ఉన్న భోగేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించి కార్తీక మాసం సందర్భంగా అత్యంత భక్తిశ్రద్ధలతో స్వామివారికి జలాభిషేకాన్ని స్వయంగా నిర్వహించారు. అనంతరం ఆలయ పూజారులు జిల్లా కలెక్టర్ గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ, ప్రసాదాలను, ఆశీర్వచనాలను అందజేశారు. ఈ సందర్భంలో భీమవరం ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షులు రావూరి బ్రహ్మాజీ, సెక్రెటరీ దారపురెడ్డి త్రివిక్రమ్, కోశాధికారి దంగుమళ్ళ సుబ్బారావు, తదితరులు ఉన్నారు.

## బాలత్రిపుర సుందరి అమ్మవారికి 208 గ్రాముల వెండి అందజేత



భీమవరం నవంబర్ 1 ప్రభాతవార్త:భీమవరం మెంటేవారి తోటలోని శ్రీబాల త్రిపుర సుందరి అమ్మవారి వెండి మకర పీఠానికి శనివారం దాతలు 208 గ్రాముల వెండి విరాళంగా అందించారు. పట్టణానికి చెందిన గణేషుల ఆనంద్ ఉమా దేవి దంపతులు 108 గ్రాముల వెండి, అల్లూరి కృష్ణ చైతన్య వర్మ 100 గ్రాముల వెండిని విరాళంగా ఆలయ అభివృద్ధి కమిటీకి అందించారు. ఆలయ అర్చకులు కొమ్ము శ్రీనివాస్ అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించి దాతలకు ఆశీర్వచనాలు అందించి సత్కరించారు. వెండి పీఠానికి దాతలందిస్తున్న సహకారానికి ధన్యవాదములు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

# వైసీపీ నాయకుల మాటలను నమ్మితే అధోగతే - మంత్రి రామానాయుడు.

### - పాలకొల్లులో తుఫాన్ సాయంగా 490 మంది చేనేత కార్మిక కుటుంబాలకు 50 కేజీల బియ్యం, నిత్యవసర సరుకులు అందజేత.






పాలకొల్లు నవంబర్ 1 (ప్రభాతవార్త): రాష్ట్రాన్ని దోపిడి, లూటీ చేసేందుకు వైసీపీ నాయకులు కల్లబొల్లి మాటలు, అబద్ధాలు అసత్యాలతో మబ్బ పెట్టేందుకు మీ వద్దకు వస్తున్నారని... అటువంటి వారి మాటలను నమ్మితే రాష్ట్ర భవిష్యత్తుతోపాటు మన భవిష్యత్తు, భావితరాల భవిష్యత్తు అధోగతేనని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లు పట్టణ వీవర్స్ కాలనీలో శనివారం సాయంత్రం 490 మంది చేనేత కుటుంబాలకు 50 కేజీల బియ్యంతో పాటు నిత్యవసర సరుకులను ఆయన ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ తుఫాన్ సాయం ను మీరు గానీ, నేను గానీ అడగకపోయినా ప్రజల కష్టాలు ఇబ్బందులు తెలిసిన ముఖ్యమంత్రి చంద్రబాబు పెద్ద ఎత్తున సహాయం అందిస్తున్నారుపెద్ద ఎత్తున సహాయం అందిస్తున్నారు. 2019 లో ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ ఐదేళ్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చిన్న భిన్నం చేసి 14 లక్షల 50 వేల కోట్లు అప్పు చేసి ప్రతి ఒక్కరి నెత్తిపై 2. 40 లక్షలు చొప్పున అప్పు మోపాడు అన్నారు. కూటమి ప్రభుత్వంలో చంద్రబాబు ఈ అప్పు మీ మీద పడకుండా ఒకపక్క ఆర్థిక పరిస్థితిని చక్కబెడుతూ మరో పక్క అభివృద్ధి సంక్షేమాన్ని అందిస్తున్నారన్నారు. పరిపాలన దక్షత గల చంద్రబాబుకు అండగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, వీరిద్దరికీ తోడుగా ప్రధాని మోడీ వల్లనే సాధ్యమవుతుందన్నారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనం, గౌడ శెట్టిబలిజ కళ్యాణ మండపం, ఎన్టీఆర్ కళాక్షేత్రం, హిందూ స్మశాన వాటిక, అబ్దుల్ కలాం పార్క్, నారా చంద్రబాబు నాయుడు ఉద్యానవనం వంటి ఎన్నో అభివృద్ధి పనులు చేపడితే గత వైసిపి ప్రభుత్వ ఐదేళ్లలో అభివృద్ధి మాట అటుంచి విధ్వంసానికి పాల్పడ్డారన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో చంద్రబాబు 50 పడకల ప్రభుత్వాసుపత్రి ని 100 పడకల స్థాయికి పెంచి ఆసుపత్రి భవనానికి 12.60 కోట్లు నిధులను మంజూరు చేస్తే గత ఐదేళ్లలో పూర్తి చేయకపోగా జరిగిన కొద్దిపాటి పనులు నాసిరకంగా చేసి వదిలేసారు అన్నారు. నేడు మళ్లీ కార్పొరేట్ తరహా ఆసుపత్రిని నిర్మాణం చేస్తూ త్వరలోనే వైద్య సేవలు ప్రారంభించేలా దృష్టి సాధించామన్నారు. ప్రజలు పనిచేసే ప్రభుత్వం, పనిచేయని పనికిమాలిన ప్రభుత్వం ఏదో మీరే ఆలోచన చేసి మంచి కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని మంత్రి రామానాయుడు కోరారు. ఈ కార్యక్రమంలో పాలకొల్లు తాసిల్దార్ వై దుర్గ కిషోర్, కూటమి నాయకులు పెచ్చెటి బాబు, గండేటి వెంకటేశ్వరరావు, ఉన్నమట్ల కబర్ది, తుల రామలింగేశ్వరరావు, కొల్లి కొండ ప్రసాద్, వట్టం గణేష్, నూలి సత్యనారాయణ, మహమ్మద్ జానీ, రాంబాబు, శాగా రాంబాబు, పొట్నూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జీతాలు చెల్లించలేదని నిరసనకు దిగిన కైకలూరు పంచాయతీ కార్మికులు




కైకలూరు, నవంబర్ 1(ప్రభాతవార్త): 9 నెలలుగా జీతాలు చెల్లించడం లేదంటూ కైకలూరు పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు శనివారం ఉదయం స్థానిక కోరుకొల్లు రోడ్డు లోని వాటర్ ట్యాంక్ వద్ద నిరసనకు దిగి విధులను బహిష్కరించారు. కొన్ని నెలలుగా జీతాలు ఇవ్వకపోవడంతో అప్పులు చేసి మరి కుటుంబాన్ని పోషించుకుని పనులు చేశామని ప్రజా ప్రతినిధులు, అధికారులు తమ సమస్యలను పట్టించుకుని వెంటనే జీతాలు చెల్లించాలని ఆవేదన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న కూటమి నేతలు పంచాయతీ కార్మికుల ఆవేదనను విని పరిస్థితిని శృతిమించకుండా తమదైన శైలిలో కార్మికులకు నచ్చ జెప్పి విధులకు హాజరు కావాల్సిందిగా కోరారు. అదే సమయంలో మాజీ ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు కార్మికుల వద్దకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకుని స్థానిక ప్రజా ప్రతినిధులు తక్షణమే కార్మికులకు జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీంతో కూటమి, వైసిపి నేతల మధ్య మాట మాట పెరిగి కొద్దిసేపు ఇరు పార్టీల కార్యకర్తలు ఒకరిపై ఒకరు విమర్శలు ప్రతి విమర్శలు చేసుకున్నారు. సమాచారం తెలుసుకున్న కైకలూరు టౌన్ సీఐ రామకృష్ణ, ఎస్సై వెంకట్ కుమార్ లు సంఘటనా స్థలానికి వచ్చేసరికి ఇరు వర్గాలు ఎవరి దారిన వారు వెళ్లిపోయారు. అనంతరం కూటమినేతలు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో చేసిన తప్పిదాలు ఈరోజుకి వెంటాడుతున్నాయన్నారు. మాజీ ఎమ్మెల్యే డిఎన్ఆర్ సమస్యను పరిష్కరించాలని వచ్చారా? లేక సమస్యను పెద్దది చేయాలని వచ్చారా అని ప్రశ్నించారు. మాజీ ఎమ్మెల్యే అనుచరులు తమపై దాడి చేసేలా మీదకు రావడం దారుణమన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ ఆధ్వర్యంలో రహదారులు, వంటకాలవలు, డ్రైన్లు అభివృద్ధి చేసి చూపించారని టిడిపి నేతలు ధీమా వ్యక్తం చేశారు.

## రావిపాడులో పొట్టి శ్రీరాములు జయంతి.



అత్తిలి/ పెంటపాడు -నవంబర్ 1 ( ప్రభాతవార్త): పెంటపాడు మండలం రావిపాడు మోడల్ ప్రైమరీ స్కూల్ లో ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం సందర్భంగా పొట్టి శ్రీరాములు విగ్రహానికి ప్రధానోపాధ్యాయులు కందికుప్ప కాశి విశ్వనాధం పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఉపాధ్యాయులు వి.వి.వి.పరదేశి మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు దీక్ష, ప్రాణ త్యాగంతో 1953 లో ఆంధ్ర రాష్ట్రం అవతరించిందని తెలిపారు. పొట్టి శ్రీరాములు గారి త్యాగనిరతిని విద్యార్థులకు వివరిస్తూ ఇలాంటి స్ఫూర్తిదాయకమైన వ్యక్తుల జీవితాలను విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని భవిష్యత్తును తీర్చి దిద్దుకోవాలన్నారు. ఉపాధ్యాయినులు డి. జ్యోతి, కె. నాగసౌజన్య పాల్గొన్నారు.

## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రాష్ట్ర అవతరణ దినోత్సవం.



అత్తిలి /గణపవరం -నవంబర్ 1( ప్రభాత వార్త): గణపవరం లయన్స్ క్లబ్ వారిచే ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం ఎంపీపీ నెంబర్ 1 పాఠశాలలో నిర్వహించారు. లయన్స్ క్లబ్ సభ్యులు నరేష్ , వినాయక%శ్రీ% , మాల్యాద్రి , రిటైర్డ్ ప్రిన్సిపాల్ మూర్తి , గర్ల్స్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు తోట అప్పారావు , మూర్తి , పాఠశాల ప్రధానోపాధ్యాయని లీలా గోపాల్ , జూపూడి సత్య నారాయణ , మండల రిసోర్స్ పర్సన్ మద్దాల వెంకటేష్ , అర్జున్ , అంగన్వాడీ సభ్యులు, పాల్గొని శ్రీరాములు త్యాగాలను వివరించారు. ఎం ఎస్ ఎల్ ఎస్ ఎస్ నారాయణ అధ్యక్షత వహించారు.

## ఆపదలో ఉన్నవారికి

వర్గాలకు వైద్యానికి అందిస్తున్న ముఖ్యమంత్రి సహాయనిధి నిదర్శనమన్నారు. ఆపదలో ఉన్న వారికి జరిగిన మేలును పదిమందికి చెప్పాలని, మానవత్వం తో పేద వర్గాలకు వైద్యఖర్చులు అందించాలనే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి సహాయ నిధిని పునరుద్ధరించారన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి తహశీల్దారు జి.భద్రునాయక్, యంపిడివో బి.ఏ. సత్యనారాయణ, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ నాయకులు, కూటమి నాయకులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## మాంసం విక్రయిదారులతో సమావేశం.

అత్తిలి -నవంబర్ 1 (ప్రభాత వార్త ):అత్తిలి మండల పరిషత్ కార్యాలయం లో ఎంపీడీఓ పి శ్యామ్యూల్ ఆధ్వర్యంలో మాంసం అమ్మే దుకాణదారులతో సమావేశం నిర్వహించారు. వైరస్ బారిన పడి చనిపోయిన మేకలు,గొర్రెలు,కోళ్లు ను అమ్మ రాదని సూచించారు. ఈ సమావేశములో మెడికల్ ఆఫీసర్ కె. నాగరాజు , పశు వైద్యాధికారి .కె ఎస్ భవన్నారాయణ , ఇంచార్జి డిప్యూటీ ఎంపీడీఓ జి. భాస్కర్ , పంచాయతీ కార్యదర్శి లు,మెడికల్ సిబ్బంది అత్తిలి మండలలోని మాంసం అమ్మే దుకాణదారులు పాల్గొన్నారు.

# 14న ప్రేక్షకుల ముందుకు 'స్కూల్ లైఫ్'..




నైనిషా క్రియేషన్స్ బ్యానర్‌పై గంగాభవని నిర్మాతగా పులివెందుల మహేష్ రచన దర్శకత్వంలో బాలల దినోత్సవ సందర్భంగా నవంబర్ 14 వ తేదీన దేశవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం స్కూల్ లైఫ్. పులివెందుల మహేష్ హీరోగా నటించగా తనతో జంటగా సావిత్రి, షన్ను నటించారు. హీరో సుమన్, ఆమని, మురళీధర్ గౌడ్ తదితరులు. ఈ చిత్రంలో కీలకపాత్రను పోషించారు. ధర్మ జిజి ఈ చిత్రానికి సినిమాటోగ్రాఫర్‌గా పని చేయగా నందమూరి హరి, ఎన్టీఆర్(సూపర్ గుడ్ ఫిలిమ్స్) ఈ చిత్రాన్ని ఎడిట్ చేశారు. షేక్ బాజీ ఈ చిత్రానికి సంగీతం అందించగా క్రౌడ్ ఫండింగ్ రూపంలో ఈ చిత్రాన్ని ఆర్థికంగా సమకూర్చారు. విడుదల తేదీ దగ్గర అవుతున్న ఈ సమయంలో దర్శకుడు తన తల్లిదండ్రుల చేతుల మీదగా ఈ చిత్ర ట్రైలర్ లాంచ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా హీరో సుమన్ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. స్కూల్ లైఫ్ అనే సినిమా నాకు ఎంతో ప్రత్యేకమైనది. ఇప్పటికే ఎన్నో వందల సినిమాలలో నేను నటించినప్పటికీ ఈ సినిమాలోని పాత్ర నా మనసుకు చాలా దగ్గరగా అనిపించింది. ఒక రైతు పాత్రలో రైతులకు అండగా నిలబడేలా నా పాత్ర ఉండబోతుంది. సినిమా షూటింగ్ సమయంలో నాకు ఒక యాక్సిడెంట్ వల్ల కొన్ని రోజులు షూటింగ్ చేయలేకపోయాను. వేరే ఎవరితో అయినా షూటింగ్ చేసుకునే అవకాశం ఉన్నప్పటికీ మహేష్ ఎక్కడా కాంప్రమైజ్ అవ్వకుండా కేవలం ఆ పాత్రను నేను మాత్రమే చేయాలని పట్టుదలతో నా కోసం వెయిట్ చేసి ఆ పాత్రను నాతో నటించేలా చేశారు. ఆ పాత్ర కోసం నేను పులివెందుల వెళ్లి అక్కడ లొకేషన్స్‌లో షూటింగ్ చేస్తున్నప్పుడు అక్కడ ప్రజలను ఎంతగానో అభిమానించారు. ఈ చిత్రంలో ఆమని నాకు భార్యగా నటించారు. ఈ చిత్ర టైటిల్ విషయానికి వస్తే స్కూల్ లైఫ్. అందరికీ ఎప్పటికీ గుర్తుండిపోయే జీవితం అది. ఆ వయసులో ప్రేమ చాలా స్వచ్ఛంగా ఉంటుంది. ఈ చిత్రషూటింగ్ సమయంలో ఎన్ని కష్టాలు వచ్చినా మహేష్ వాటిని ఎదుర్కొని ఈ చిత్ర షూటింగును సవ్యంగా పూర్తి చేశారు. అందుకే అతను పబ్లిక్ స్టార్ పులివెందుల మహేష్ అయ్యారు. తల్లిదండ్రుల చేతుల మీదగా ఈ చిత్ర ట్రైలర్ లంచ్ చేయడం అనేది ఎంత గొప్ప విషయం. అలాగే ఈ చిత్రానికి ఇతర కాస్ట్, సాంకేతిక నిపుణులు కూడా ఎంతో అద్భుతంగా సపోర్ట్ చేస్తూ వచ్చారు. ఈ చిత్రం ద్వారా ఎంతో మంది కొత్త ఆర్టిస్టులు సినీ పరిశ్రమకు పరిచయం కాబోతున్నారు. నవంబర్ 14వ తేదీన విడుదల కాబోతున్న ఈ చిత్రాన్ని ప్రేక్షకులు అందరూ ఆశీర్వదించాల్సిందిగా కోరుకుంటున్నాను అన్నారు. దర్శకుడు, హీరో పబ్లిక్ స్టార్ పులివెందుల మహేష్ మాట్లాడుతూ, మా సినిమాను సపోర్ట్ చేస్తూ ఇక్కడికి వచ్చిన మీడియా వాళ్లందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు. మా సినిమాలో కీలకపాత్రలు పోషించి, సినిమాకు ఎంతో సపోర్ట్ చేసిన సుమన్‌కి, ఆమనికి, మురళీధర్‌కి మరొకసారి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. ఈ సినిమా కోసం నేను ఎన్నో పోగొట్టుకున్నాను. ఒక సామాన్య ఆర్టిస్టుస్థాయి నుండి ఈరోజు సినిమా చేసే వరకు వచ్చాను. సినిమాలు బ్రతకాలి. అందుకే నేను ఈ సినిమాను మీ ముందుకు తీసుకు వస్తున్నాను. చిన్న సినిమాలను సపోర్ట్ చేయండి. భవిష్యత్తులో కొత్తవారి అందరికీ నా బ్యానర్ సపోర్ట్‌గా నిలుస్తుంది. సినిమాలలో హీరో కథ, బడ్జెట్ కాదు. క్రౌడ్ ఫండింగ్ చేసి ఈ సినిమాను పూర్తి చేసాము. ఈరోజు పెద్ద స్థాయిలో ఉన్న వారంతా ఒకప్పుడు కొత్త వారే. మా సినిమా టికెట్ కేవలం వంద రూపాయలు మాత్రమే ఉండబోతుంది. హీరోయిన్ షన్ను మాట్లాడుతూ, మా చిత్ర ట్రైలర్ లాంచ్ సందర్భంగా ఈ కార్యక్రమానికి వచ్చిన అందరికీ ధన్యవాదాలు. మా సినిమాలో అందరూ సపోర్ట్ చేసి నవంబర్ 14వ తేదీన సినిమాలు మొత్తం హిట్టు చేస్తారని మీడియాని అలాగే ప్రేక్షకులను కోరు కుంటున్నాను. ఎంతో కింద నుండి వచ్చి ఈ సినిమాను పూర్తి చేసాము. నాకు ఈ సినిమాలో అవకాశం ఇచ్చిన మహేష్‌కి, ఈ సినిమాలో నటించిన సుమన్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. అలాగే ఈ చిత్రం కోసం పనిచేసిన ఇతర నటీనటులకు, సాంకేత నిపుణులకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. ఈ చిత్రంలో నాది మూడు నిమిషాల ఒకటే డైలాగ్ ఉంటుంది. అందరూ చూసి సపోర్ట్ చేస్తారని అనుకుంటున్నాను అంటూ ముగించారు. హీరోయిన్ సావిత్రి మాట్లాడుతూ, స్కూల్ లైఫ్ చిత్ర ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌కు వచ్చిన వారందరికీ మా ధన్యవాదాలు. నాకు ఈ సినిమాలో అవకాశం ఇచ్చిన మహేష్‌కి ధన్యవాదాలు .14న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అందరూ చూసి ఆశీర్వదించవలసిందిగా కోరుకుంటున్నాను అన్నారు.

## 'ది గర్ల్ ఫ్రెండ్' ప్రతి ఒక్కరికీ కనెక్ట్ అవుతుంది


నిర్మాతలు : ధీరజ్ మొగిలినేని, విద్య

కొప్పినీడి నేషనల్ క్రష్ రశ్మిక మందన్న, టాలెంటెడ్ హీరో దీక్షిత్ శెట్టి జంటగా నటిస్తున్న సినిమా 'ది గర్ల్ ఫ్రెండ్'. ఈ సినిమాను ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఇంటెన్స్, ఎమోషనల్ లవ్ స్టోరీతో దర్శకుడు రాహుల్ రవీంద్రన్ రూపొందిస్తున్నారు. ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మాతలుగా వ్యవహిస్తున్నారు. సరికొత్త ప్రేమ కథగా తెరకెక్కుతున్న ఈ సినిమా ఈ నెల 7న హిందీతో పాటు తెలుగులో ఈ నెల 14న, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రాబోతోంది. ఈ రోజు జరిగిన ఇంటర్వ్యూలో మూవీ హైలైట్స్ తెలిపారు నిర్మాతలు ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి. ధీరజ్ మొగిలినేని మాట్లాడుతూ, లాక్ డౌన్ టైమ్‌లో థియేటర్స్ క్లోజ్ అయ్యాయి. ఆ తర్వాత థియేటర్స్ అన్నీ అందుబాటులోకి వచ్చాయి. ఆ టైమ్ లో స్క్రిప్ట్ డెవలప్ చేసే దశలో ఉన్నాం. థియేటర్స్ అన్నీ ఓపెన్ అయ్యాక ఈ సినిమాను థియేట్రికల్ గా రిలీజ్ చేయాలని అనుకున్నాం. మేము ఈ ప్రాజెక్ట్ టేకోవర్ చేసినప్పటి నుంచి థియేట్రికల్ గానే వెళ్లేందుకు ప్లాన్ చేశాం. ప్రొడ్యూసర్‌గా కమర్షియల్‌గా మూవీ ఉండాలని కోరుకుంటాం. కానీ మేము రిస్క్ చేసినా ఫర్వాలేదు అనేంత బాగా ఈ స్టోరీ నచ్చింది. విద్యతో మంచి బాండింగ్ ఉంది. ప్రొడక్షన్ వైజ్ డెసిషన్స్ తీసుకోవడంలో ఎలాంటి ఇబ్బంది రాలేదు. మనం లవ్ స్టోరీస్‌ను ఎవరో ఒకరి పాయింట్ ఆఫ్ వ్యూలో చెప్పాలి. ఈ కథ హీరోయిన్ కోణంలో ఉంటుంది. అలాంటప్పుడు స్టార్స్‌ను ఈ మూవీకి హీరోగా తీసుకోలేం. పర్ ఫార్మర్స్ నే తీసుకోవాలి. దీక్షిత్ మంచి పర్ ఫార్మర్. రశ్మిక లాగే తన క్యారెక్టర్ లో ఆకట్టుకునేలా నటించాడు. ఈ ఏజ్ గ్రూప్ లో నాకు తెలిసిన వాళ్లలో దీక్షిత్ ఈ మూవీకి పర్ఫెక్ట్ అనిపించింది. సినిమా చూశాక మీకూ అదే ఫీల్ కలుగుతుంది. 'ది గర్ల్ ఫ్రెండ్' సినిమాను మేమే సొంతంగా డిస్ట్రిబ్యూట్ చేస్తున్నాం. థియేట్రికల్‌గా ఈ మూవీ బాగా వర్కవుట్ అవుతుందని నమ్ముతున్నాం. దీక్షిత్‌ను తీసుకోవడం వల్ల కన్నడ మార్కెట్ కు ఉపయోగపడుతుందని అనుకోలేదు, ఆ క్యారెక్టర్ కు ఆయన కరెక్ట్‌గా సెట్ అవుతాడనే తీసుకున్నాం. అయితే రశ్మిక, దీక్షిత్ ఉండటం వల్ల కన్నడలో అడ్వాంటేజ్ అవుతుంది. తెలుగులో వస్తున్న పెద్ద సినిమాలను కన్నడ వెర్షన్ లో రిలీజ్ చేస్తున్నారు. చిన్న సినిమాలూ ఇలా ట్రై చేస్తున్నా కొన్నిసార్లు టైమ్ సరిపోక కన్నడ వెర్షన్ లో రిలీజ్ చేయడం లేదు. "ది గర్ల్ ఫ్రెండ్' సినిమాను ఈ నెల 7న హిందీ, తెలుగులో రిలీజ్ చేస్తున్నాం. సో హ్యాపీగా టెన్షన్ లేకుండా ఉన్నాం.

## మాహాతేజ క్రియేషన్స్ జి.ఓ.ఎ.టి షూటింగ్ పూర్తి



జైశ్నవ్ ప్రొడక్షన్, మాహాతేజ క్రియేషన్స్ లో అద్భుతం, టేనంట్ వంటి అద్భుతమైన చిత్రాలని నిర్మించిన మొగుళ్ళ చంద్రశేఖర్ నిర్మాణం లో... క్రికెట్ నేపథ్యం లోనే కామెడీ ప్రధాన అంశంగా సుడిగాలిసుధీర్, దివ్యభారతి ప్రధాన పాత్రధారులుగా జి.ఓ.ఎ.టి మూవీ షూటింగ్ పూర్తి చేశారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు చివరి దశకి చేరుకున్నాయి. సినిమా చాలా అద్భుతంగా వచ్చిందని, తను నిర్మించిన సినిమాలలో మంచి చిత్రంగా ఈ సినిమా నిలుస్తుందని నిర్మాత మొగుళ్ళ చంద్రశేఖర్ తెలియజేశారు. త్వరలోనే టీజర్, పాటలు అన్నీ అప్డేట్స్ తో.. ముందుకు రాబోతున్నారు. నటీనటులు: సుడిగాలి సుధీర్, దివ్యభారతి, మొట్ట రాజేంద్రన్, సర్వదమన్‌బెనర్జీ, నితిన్‌ప్రసన్న, పృథ్వి, అడుకులం నరైన్, ఆనంద రామ రాజు, పమ్మి సాయి, చమ్మక్ చంద్ర, నవీన్ నేని బ్యానర్: జైశ్నవ్ ప్రొడక్షన్, మాహాతేజ క్రియేషన్స్ నిర్మాత: మొగుళ్ళ చంద్రశేఖర్ పీఆర్వో: తేజస్వి సజ్జా.

## 'సందిగ్ధం' విజయం సాధించాలని కోరుకుంటున్నా

### టీజర్ లాంచ్ ఈవెంట్‌లో నటుడు, నిర్మాత అశోక్ కుమార్..



సస్పెన్స్, క్రైమ్, థ్రిల్లర్ జానర్‌లో తీర్థ క్రియేషన్స్ బ్యానర్ మీద సంధ్య తిరువీధుల నిర్మాతగా పార్ధ సారథి కొమ్మోజు తెరకెక్కించిన చిత్రం 'సందిగ్ధం' ఈ చిత్రంలో నిహాల్, ప్రియా దేశ్ పాగ్, అర్జున్ దేవ్, కాజల్ తివారి, జీవ కోచెర్ల, నవీన్ రాజ్, చిట్టిబాబు, ఆనంద్ భారతి, రైజింగ్ రాజు, అప్పారావు, నాగి వంటి వారు ముఖ్య పాత్రలను పోషించారు. ఈ క్రమంలో 'సందిగ్ధం' టీజర్‌ను నటుడు, నిర్మాత అశోక్ కుమార్ శుక్రవారం నాడు రిలీజ్ చేశారు. 'సందిగ్ధం' టీజర్ గమనిస్తే.. ఓ ఊరు, అందులో జరిగే వింత ఘటనలు, ప్రేమ కథ ఉన్నట్టుగా కనిపిస్తోంది. ఇక ఇందులో చూపించిన విజువల్స్, యాక్షన్ సీక్వెన్స్ ఎంతో సహజంగా కనిపిస్తున్నాయి. సస్పెన్స్, క్రైమ్, థ్రిల్లర్ జానర్‌కి సరిపోయే మంచి ఆర్ఆర్ కూడా ఉంది. టీజర్‌తో సినిమా మీద మంచి బజ్‌ను అయితే క్రియేట్ చేశారు. టీజర్ లాంఛ్ అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో, నటుడు, నిర్మాత అశోక్ కుమార్ మాట్లాడుతూ, ప్రస్తుతం ఓ సినిమా సక్సెస్ అవ్వడం చాలా కష్టంగా మారింది. కాస్ట్ ఆఫ్ ప్రొడక్షన్ చాలా పెరిగింది. పది, పదిహేను కోట్లు లేకపోతే సినిమా తీయలేకపోతోన్నారు. కరోనా తరువాత పరిస్థితులు మారిపోయాయి. మూవీకి మంచి టాక్ వస్తే జనాలు థియేటర్లకు వస్తున్నారు. జనాలకి రీచ్ అయ్యేలా సినిమాని ప్రమోట్ చేయాలి. సందిగ్ధంటీజర్ చాలా గ్రిప్పింగ్‌గా ఉంది. ఎలాంటి అంచనాలు లేకుండా వచ్చే చిన్న చిత్రాలు కూడా పెద్ద విజయాన్ని సాధిస్తున్నాయి. భార్యభర్తలైన సంధ్య, పార్ధ కష్టపడి తీసిన ఈ చిత్రం విజయం సాధించాలని కోరుకుంటున్నాను. దర్శక, నిర్మాతలు పడిన కష్టానికి తగిన ప్రతిఫలం రావాలి. చిత్రయూనిట్‌కు ఆల్ ది బెస్ట్ అని అన్నారు. హీరో నిహాల్ మాట్లాడుతూ, పార్ధ సారథి గారు చెప్పిన కథ నాకెంతో నచ్చింది. ఆయన వల్లే నేను ఈ మూవీలోకి వచ్చాను. పార్ధ గారు, సంధ్య ఈ మూవీ కోసం చాలా కష్టపడ్డారు. ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా ఈ సినిమాను నిర్మించారు. 'సందిగ్ధం'మూవీని అందరూ ఆదరించాలని కోరుకుంటున్నాను అని అన్నారు. హీరో అర్జున్ దేవ్ మాట్లాడుతూ, పార్ధ, సంధ్య సందిగ్ధంమూవీ కోసం చాలా కష్టపడ్డారు. మా కోసం వచ్చిన అశోక్ కుమార్‌కి థాంక్స్. సినిమాను చూసి అందరూ సపోర్ట్ చేయాలని అన్నారు. దర్శకుడు పార్ధ సారథి మాట్లాడుతూ, 'సందిగ్ధం' విషయంలో ప్రతీ ఒక్క ఆర్టిస్ట్, టెక్నీషియన్ నాకు ఎంతో సపోర్ట్ చేశారు. ఈ మూవీ చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంటుంది. ఇలాంటి కథ ఇంత వరకు రాలేదని చెప్పొచ్చు. ఆద్యంతం ఆకట్టుకునేలా ఈ సినిమా ఉంటుంది. ఈ ప్రయాణంలో నాకు వెన్నంటే ఉండి నా భార్య సంధ్య తోడుగా నిలిచారు. నన్ను దర్శకుడిగా చేయాలని ఎంతో కష్టపడి ఈ సినిమాను నిర్మించారు. ఈ చిత్రాన్ని అందరూ చూసి ఆదరిస్తారని ఆశిస్తున్నాను. కొత్త వాళ్లను మీడియా సపోర్ట్ చేసి ముందుకు తీసుకువెళ్లాలని కోరుకుంటున్నాను అని అన్నారు. ప్రియా దేశ్ పాగ్ మాట్లాడుతూ, సందిగ్ధంలో అవకాశం ఇచ్చిన దర్శక, నిర్మాతలకు థాంక్స్. ఈ ప్రయాణంలో నాకు సహకరించిన ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు. టీజర్ అందరికీ నచ్చిందని ఆశిస్తున్నాను. ఈ చిత్రం మంచి విజయాన్ని సాధించాలని కోరుకుంటున్నాను అని అన్నారు. సంగీత దర్శకుడు గౌతమ్ మాట్లాడుతూ, పార్ధ నాకు చాలా ఏళ్ల నుంచి తెలుసు. పట్టుదలతో సొంత బ్యానర్‌లో ఈ మూవీని రూపొందించారు. ఈ చిత్రం సక్సెస్ అవ్వాలని కోరుకుంటున్నాను అని అన్నారు. నటుడు నవీన్ రాజు మాట్లాడుతూ, నాకు పార్ధతో చాలా ఏళ్ల నుంచి అనుబంధం ఉంది. పార్ధ ఫ్యామిలీ ఎంతో కష్టపడి ఈ మూవీని నిర్మించింది. వారి కష్టానికి తగ్గ ప్రతిఫలం రావాలి. 'సందిగ్ధం' పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నాను అని అన్నారు. నరసింహా రాజు మాట్లాడుతూ, ఇండస్ట్రీలోకి కొత్తవాళ్లు రావాలని అందరూ కోరుకుంటారు. మా చెల్లి నిర్మాతగా, మా బావ దర్శకుడిగా ఈ'సందిగ్ధం' మూవీ వచ్చింది. ఈ చిత్రం కచ్చితంగా విజయం సాధిస్తుంది. దర్శక, నిర్మాతలకు మంచి పేరు రావాలని కోరుకుంటున్నాను అని అన్నారు.

## 12ఎ రైల్వే కాలనీ నుంచి

### కన్నోదిలి కలనోదిలి సాంగ్ రిలీజ్



అల్లరి నరేష్ అప్ కమింగ్ థ్రిల్లర్ 12ఎ రైల్వే కాలనీ నవంబర్ 21న థియేటర్లలో విడుదల కానుంది. నూతన దర్శకుడు నాని కాసరగడ్డ దర్శకత్వంలో, శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ బ్యానర్‌పై శ్రీనివాసా చిట్టూరి నిర్మించారు. పవన్‌కుమార్ సమర్పణలో పొలిమేర సిరీస్‌తో పాపులరైన డాక్టర్ అనిల్ విశ్వనాథ్ షోరన్నర్‌గా పనిచేస్తున్నారు. ఆయన ఈ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే, డైలాగ్స్ రాశారు. మ్యూజిక్ ప్రమోషన్‌లను ప్రారంభించడానికి మేకర్స్ ఫస్ట్ సింగిల్ కన్నోదిలి కలనోదిలిని విడుదల చేశారు. భీమ్స్ సిసిరోలియో స్వరపరిచిన ఈ ట్రాక్ లవ్ ఫీలింగ్‌ని అందంగా హైలైట్ చేస్తుంది. భీమ్స్ సాఫ్ట్ కంపోజింగ్ ఇన్‌స్టంట్ హిట్ అయ్యింది. వాషమ్ అబ్దుల్ వహాబ్ వోకల్స్ ఈ పాట అదనపు ఆకర్షణ తీసుకొచ్చింది. ఆయన వాయిస్ మ్యాజిక్‌లా వుంది. దేవ్ పవార్ సాహిత్యం అద్భుతంగా వుంది. అల్లరినరేష్, డాక్టర్ కామాక్షి భాస్కర్ల మధ్య కెమిస్ట్రీ లవ్లీగా వుంది. విజువల్స్ చాలా ప్లజెంట్‌గా వున్నాయి. ఇప్పటికే విడుదలైన టీజర్‌లు సినిమాపై అంచనాలు పెంచాయి. 12ఎ రైల్వే కాలనీని ఎమోషన్స్, ప్రేమ, థ్రిల్ ఎలిమెంట్స్‌తో మంచి సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ఇవ్వనుంది. సాయికుమార్, వైవాహర్ష, గెటప్ శ్రీను, సద్దాం, జీవన్‌కుమార్, గగన్‌విహారి, అనిష్‌కురువిల్లా, మధుమణి కీలక పాత్రలు పోషించారు. కుశేందర్ రమేష్ రెడ్డి సినిమాటోగ్రఫీని నిర్వహిస్తుండగా, ఎ.దర్శకుడు నాని కాసరగడ్డ స్వయంగా ఎడిటర్‌గా చేస్తున్నారు.

## శ్రీకాంత్ తనయుడు రోషన్ హీరోగా 'చాంపియన్' చిత్రం

యంగ్ హీరో రోషన్ పీరియాడిక్ స్పోర్ట్స్ డ్రామా 'ఛాంపియన్'తో అలరించబోతున్నారు. జాతీయ అవార్డు గ్రహీత ప్రదీప్ అద్వైతం దర్శకత్వం వహిస్తున్నారు. జీ స్టూడియోస్ సమర్పణలో స్వప్న సినిమాస్, ఆనంది ఆర్ట్ క్రియేషన్స్, కాన్సెప్ట్ ఫిల్మ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. కథల ఎంపికలో, ప్రతిసారీ బ్లాక్‌బస్టర్‌లను అందించడంలో స్వప్న సినిమాస్ వెరీ స్పెషల్. ఇప్పటికే విడుదలైన రోషన్, అనస్వర రాజన్ ఫస్ట్ లుక్ పోస్టర్స్, గ్లింప్స్ మంచి హైప్ క్రియేట్ చేశాయి. ఇప్పుడు టీజర్ రిలీజ్ చేశారు మేకర్స్.

స్వాతంత్ర్యానికి ముందు హైదరాబాద్లో నివసించే ఆర్మీ మాన్, ఫుట్‌బాలర్ మైఖేల్ సీ. విలియమ్స్. మైదానంలో ప్రత్యర్థులను సవాలు చేస్తూ తన ప్రతిభను ప్రదర్శించే ఈ యంగ్‌మ్యాన్‌కి ఇంగ్లండ్‌లో రాణి ఎలిజబెత్‌ను కలుసుకునే అవకాశం దక్కుతుంది. దేశం కోసం ఆడే అవకాశమొచ్చినా, అతని మనసు మాత్రం తన ప్రేయసి వద్దే ఉంటుంది. కానీ జీవితం అతనికి మరిన్ని సవాళ్లు, భావోద్వేగాలు, యుద్ధం, ప్రేమ.. అన్నీ ఒకేసారి ఎదురుచూపిస్తుంది. ఫుట్‌బాలర్‌గా రోషన్ పూర్తిగా కొత్త లుక్‌లో కనిపించాడు. హైదరాబాదీ యాసలో హిందీ మిక్స్ చేసిన అతని డైలాగ్ డెలివరీ చాలా న్యాచురల్‌గా, క్యారెక్టర్‌కి తగినట్టుగా ఉంది. యాక్షన్ సన్నివేశాల్లో ఎనర్జీ, రొమాంటిక్ సీన్స్‌లో ఫినెస్, ఆత్మవిశ్వాసంతో కూడిన అటిట్యూడ్‌తో రోషన్ ఆకట్టుకున్నాడు. అనస్వర రాజన్ అందంగా కనిపించింది.



ఉంది. దర్శకుడు ప్రదీప్ అద్వైతం స్పోర్ట్స్, డ్రామా, యాక్షన్, రొమాన్స్, వార్ అన్నీ ఎలిమెంట్స్ లో అద్భుతమైన నారేషన్‌తో ఆకట్టుకున్నాడు. ప్రొడక్షన్ వాల్యూస్ అద్భుతంగా ఉన్నాయి. ప్రొడక్షన్ డిజైనర్ తోట తరణి ప్రీఇండిపెండెన్స్ కాలాన్ని అద్భుతంగా రీక్రియేట్ చేశారు. సినిమాటోగ్రాఫర్ ఆర్. మధీ వండర్ ఫుల్ విజువల్ క్యాప్చర్ చేశారు. మిక్కీ జె. మేయర్ మ్యూజిక్ టెన్షన్, ఎమోషన్ రెండింటినీ అద్భుతంగా బ్లెండ్ చేశారు. ఎడిటర్ కోటగిరి వెంకటేశ్వరరావు కట్టింగ్ ఎడ్జ్ ఎడిటింగ్‌తో పేస్‌ను మెయింటైన్ చేశారు. ఛాంపియన్ టీజర్ హిస్టరీ, స్పోర్ట్స్ డ్రామా, లవ్ స్టోరీ, అద్భుతమైన కంటెంట్‌తో సినిమాపై అంచనాలు పెంచింది. ఈ చిత్రం డిసెంబర్ 25న క్రిస్మస్‌కు విడుదల కానుంది.



## ప్రభాస్ చేతుల మీదుగా 'శంబాల'ట్రైలర్ విడుదల..

వెర్సటైల్ హీరో ఆది సాయి కుమార్ నటించిన మిస్టికల్ థ్రిల్లర్ 'శంబాల: ఎ మిస్టికల్ వరల్డ్ ప్రస్తుతం అందరిలోనూ బజ్‌ను క్రియేట్ చేస్తూ ట్రెండ్ అవుతోంది. మరింత హైప్‌ను పెంచేలా రెబల్ స్టార్ ప్రభాస్ ఈ చిత్రం ట్రైలర్‌ను ఆవిష్కరించి, బృందానికి తన శుభాకాంక్షలు తెలిపారు. ఈ ట్రైలర్‌ను చూస్తే ఆడియెన్స్‌కి ఓ అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్‌ను అందించబోతోన్నట్టుగా కనిపిస్తోంది. కొన్ని వేల సంవత్సరాల క్రితం పరమశివుడికి, అసురుడికి మధ్య జరిగిన ఓ భీకర యుద్ధం.. ఈ కథకి మూలం అంటూ సాయి కుమార్ గంభీరమైన వాయిస్ ఓవర్‌తో ట్రైలర్ ఆరంభమైనప్పుడు దుష్ట శక్తులు జంతువుల్ని సైతం ఆవహిస్తాయివాళ్లేమో చీమ కుట్టినా శివుడి ఆజ్ఞ అని నమ్ముతారు.. విక్రమ్ ఏమో చావులో సైతం సైన్స్ ఉందనే రకం మీరు చెబుతున్న శాస్త్రం మితం.. మీరు తెలుసుకోవాల్సిన మా శాస్త్రం అనంతం అనే డైలాగ్స్, ట్రైలర్‌లోని విజువల్స్, బీజీఎం, యాక్షన్ సీక్వెన్స్ చూస్తుంటే సరైన పాన్ ఇండియా కంటెంట్‌లా కనిపిస్తోంది.

ఆది సాయి కుమార్ యాక్షన్, అప్పియరెన్స్ మరింత పవర్ ఫుల్‌గా కనిపిస్తున్నాయి. యుగంధర్ ముని మేకింగ్, ప్రవీణ్ కె బంగారి విజువల్స్, శ్రీ చరణ్ పాకాల హాంటింగ్ బీజీఎం నెవ్వర్ బిఫోర్ అనేలా ఉన్నాయి. ఇక నిర్మాతలు రాజశేఖర్ అన్న భిమోజు, మహీధర్ రెడ్డి ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా ఈ మూవీని భారీ ఎత్తున నిర్మించారని ట్రైలర్ చూస్తేనే తెలుస్తోంది.

## 'పెద్ది' నుంచి జాన్వీ ఫస్ట్ లుక్..



పక్కా మాస్ క్యారెక్టర్ ఇక నేడు రిలీజ్ చేసిన పోస్టర్‌లో, ముఖ్యంగా ఓపెన్ టాప్ జీపుపై నిలబడి, జనం మధ్యలో అభివాదం చేస్తున్న లుక్ అదిరిపోయింది. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, 'ఉప్పెన'ఫేమ్ బుచ్చిబాబు సానా కాంబినేషన్‌లో వస్తున్న 'పెద్ది' సినిమాపై అంచనాలు హై లెవెల్ లో ఉన్నాయి. ఇప్పటికే చరణ్ మేకోవర్, సినిమా బ్యాక్‌డ్రాప్ గురించి రకరకాల వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఇప్పుడు, ఆ అంచనాలను నెక్స్ట్ లెవల్‌కు తీసుకెళ్తూ, మేకర్స్ ఈ సినిమా నుంచి హీరోయిన్ జాన్వీ కపూర్ ఫస్ట్ లుక్‌ను రిలీజ్ చేశారు. ఈ ఒక్క పోస్టర్‌తో జాన్వీ తన ఇమేజ్‌ను పూర్తిగా మార్చేసేలా కనిపిస్తోంది. జాన్వీకపూర్ అనగానే మనకు గుర్తొచ్చేది బాలీవుడ్ గ్లామర్, ఫ్యాషన్ ఐకాన్. కానీ ఎద్దిఖి కోసం ఆమె చేసిన మేకోవర్ చూసి అందరూ షాక్ అవుతున్నారు. ఇది సింపుల్ డీ గ్లామ్ రోల్ కాదు, పక్కా మాస్ క్యారెక్టర్. శ్రీదేవి కూతురిగా ఖిఅతిలోక సుందరిఖి ఇమేజ్ ఉన్న జాన్వీ, ఇప్పుడు ఖిఅచ్చియమ్మఖిగా పూర్తి మాస్ అవతార్‌లో కనిపించబోతోంది. ఇది ఆమె కెరీర్‌లోనే బిగ్గెస్ట్ ట్రాన్స్‌ఫర్మేషన్. ఇక నేడు రిలీజ్ చేసిన పోస్టర్ లో, ముఖ్యంగా ఓపెన్ టాప్ జీపుపై నిలబడి, జనం మధ్యలో అభివాదం చేస్తున్న లుక్ అదిరిపోయింది. ఆ కట్టుబొట్టు, ఆ సన్ గ్లాసెస్, ఆ బాడీ లాంగ్వేజ్ చూస్తుంటే, ఇది కేవలం హీరో పక్కన పాటలు పాడుకునే హీరోయిన్ పాత్ర కాదని, కథలో చాలా పవర్ ఉన్న రోల్ అని అర్థమవుతోంది. అందుకే మేకర్స్ ఆమె క్యారెక్టర్‌ను "ఫియర్స్ అండ్ ఫియర్‌లెస్"అని పిలుస్తున్నారు. డైరెక్టర్ బుచ్చిబాబు సానా తన గురువు సుకుమార్ స్టైల్‌లోనే, హీరోయిన్ పాత్రలను చాలా బలంగా డిజైన్ చేసినట్లున్నాడు. 'ఉప్పెన'లో 'బేబమ్మ' పాత్రకు ఎంత ఇంపార్టెన్స్ ఇచ్చాడో, ఇప్పుడు 'అచ్చియమ్మ' పాత్రను కూడా అంతే పవర్‌ఫుల్‌గా మలిచాడని ఈ లుక్ ప్రూవ్ చేస్తోంది.

# ఆహార భద్రతలో మహిళది కీలకపాత్ర



ఆహార భద్రత... ప్రతి వ్యక్తికీ తగినంత ఉత్పత్తిలో, సురక్షితమైన, పోషకాలతో కూడిన ఆహారం లభించే హక్కు దీన్లో ఆహారంతోపాటు నిల్వ, పంపిణీ, వినియోగం... ఇలా అన్నీ అంతర్భాగం ఉంటాయి. వీటిని సాధించడంలో మహిళది కీలకపాత్ర. కానీ కష్టానికి తగ్గ ప్రతిఫలం, గుర్తింపు, ప్రోత్సాహం ఆ అన్నపూర్ణకు లభించడం లేదు.

భారతదేశ జనాభాలో సుమారు 70 శాతం మంది మహిళలు గ్రామీణ ఉత్పత్తులను సమకూర్చారు. వీరిలో చాలా మంది వ్యవసాయ రంగంలో ప్రత్యక్షంగా పాల్గొంటున్నారు. వ్యవసాయ శ్రామికశక్తిలో సుమారు మూడో వంతు మహిళల విత్తనాలు నాటడం, కలుపు తీయడం, కోత, విత్తన సంరక్షణ, పశుపోషణ, పంటల వంటి నిల్వ బాధ్యతల్లో మహిళలు చురుగ్గా పాల్గొంటున్నారు. ఆహార ఉత్పత్తిలోనే కాదు, వినియోగం, పోషణ, కుటుంబ ఆరోగ్యంలో కూడా మహిళలదే ప్రధాన బాధ్యత. మహిళలు స్థానిక విత్తన వైవిధ్యాన్ని, సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులను పాటిస్తూ పర్యావరణ మార్పును కాపాడుతున్నారు. చిన్న స్థాయి కూరగాయలు, కమ్యూనిటీ సీడ్ బ్యాంకులు కుటుంబాలు, సమాజ స్థాయిలో ఆహార భద్రతను బలోపేతం చేస్తున్నారు. ప్రపంచ ఆహార సంస్థ(ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్‌ఎఫ్.ఏ.ఓ) ప్రకారం, మహిళలకు పురుషులతో సమాన వనరులు, సాంకేతిక పరిజ్ఞానం అందిస్తే, వ్యవసాయం ఉత్పాదకత 20-30 రెట్లు పెరిగే అవకాశం ఉంది. ఆహార భద్రత పరంగా మహిళల సహకారం ఎంతో ఉంటుంది, ఆ విధంగా వారు అనేక అడ్డంకులను ఎదుర్కొంటున్నారు. భారత్‌లో మహిళల పేరుపై 13 వ్యవసాయ భూమి ఉంది. సాగుపై ఆసక్తి ఉన్నప్పటికీ సామాజిక నిబంధనలు వారిని వాలాల్పొల్ల గృహపరమైన పనులకు పరిమితం చేస్తున్నాయి.

**ఆ ప్రోత్సాహం సరిపోతుందా? ...** దేశ ఆహార భద్రతను బలోపేతం చేయాలంటే మహిళలకు వనరులు, విద్య, ఆరోగ్యం, నిర్ణయ శక్తి అందించాలి. వారు సహకార సంఘాలు, స్వయం సహాయక బృందాల ద్వారా కలిసి పనిచేస్తే, సామూహిక శక్తి పెరుగుతుంది. వారి మాటకు విలువ వస్తుంది. మహిళలకు భూమి హక్కులు, రుణ సౌకర్యాలు, శిక్షణ కార్యక్రమాలు, పోషకాహార అవగాహన కార్యక్రమాలు అందించడం ద్వారా ఆహార ఉత్పత్తి, నిల్వ, పంపిణీ వ్యవస్థలు బలోపేతం అవుతాయి. తారలుగా మహిళలు ఆహార భద్రతకు వెన్నెముకగా నిలుస్తున్నారు. హ్యాండ్ ఇన్ హ్యాండ్ ఫర్ బెటర్ ఫుడ్ అండ్ ఎ బెటర్ ఫ్యూచర్ 2025 ఆహార దినోత్సవ నినాదం. ఆహార భద్రతను సాధించడానికి ప్రభుత్వాలూ, ఎన్జీఓలూ, పౌరులూ... చేతులు కలపాలంటోంది ప్రపంచ ఆహార సంస్థ. అందులో మహిళలకూ చోటుండాలి. మహిళా సాధికారతను సహకరించడం వల్ల ఆకలి, పేదరికం, పోషకాహార లోపం వంటి సమస్యలను తగ్గించవచ్చు. మహిళలకు సమాన అవకాశాలు కల్పించినప్పుడే సమాజం స్థిరమైన అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుంది. మహిళా సాధికారతతోనే ఆహార భద్రత, దేశాభివృద్ధి సుసాధ్యం. □

# అక్రమార్కుల గుండెల్లో 'లేడీ సింగం'



వరుస బదిలీలు, బెదిరింపులే కాదు... చంపడానికి దాడులు చేశారు. కానీ ఆమె ఏమాత్రం భయపడ లేదు. సరికదా... అక్రమార్కుల గుండెల్లో దడ పుట్టించారు. ఆమె ఉంటే చాలు ధైర్యం అన్న నమ్మకాన్ని స్థానికుల్లో కలిగించారు. 'లేడీ సింగం' అని వాళ్లతో అనిపించుకున్నారు... ఐఎఫ్ఎస్ ఆఫీసర్ శ్రద్ధా పండరే!

2021..మోరెనా జిల్లాలో చంబల్ శాంక్చురీకి సూపరింటెండెంట్‌గా బాధ్యతలు తీసుకున్నారు. శ్రద్ధ. వచ్చి రెండు నెలలే. కానీ ఇసుక, రాళ్ల మాఫియాపై దృష్టిసారించారు. ఈ మాఫియా చేతిలో ఇప్పటికే చాలామంది పోలీసులు ప్రాణాలు కోల్పోయారు. స్థానికులకి వాళ్లంటే భయమే. అలాంటి వాళ్ల మీద రైడ్‌లు జరిపి, వాళ్లలో వణుకు పుట్టించారు. ఆమె అడ్డు తొలగించడానికి మూడు నెలల్లో 11 దాడులు చేశారు. చావు అంచుల వరకూ వెళ్లినా ఆమె భయపడ లేదు. స్థానికుల్లోనూ ధైర్యం నింపారు. తరవాత చిచోలి, బేతుల్‌కి బదిలీమీద వెళ్లినప్పుడు టేకు స్మగ్లింగ్‌ని అడ్డుకున్నారు. ఇక్కడ బెదిరింపులే! అయినా ఆమె తీరు మాత్రం మారలేదు.

**గిరిజన అమ్మాయి....** మధ్యప్రదేశ్‌లోని బిలాతోల అనే చిన్న గ్రామం శ్రద్ధ. నక్సల్ ప్రాంతమది. గిరిజన అమ్మాయి. అయితేనేం తనకంటూ గుర్తింపు తెచ్చుకోవాలనుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో... గిరిజన హాస్టళ్లలో ఉంటూ చదువుకున్నారు. బిఎస్‌సి తర్వాత సివిల్స్ రాసి ఇండియన్ ఫారెస్ట్ సర్వీసుకు ఎంపికయ్యారు. దేహ్రాదూన్‌లోని ఫారెస్ట్ అకాడమీలో శిక్షణ తీసుకున్నారు. అనంతరం బాధ్యతలు తీసుకున్న ఆమె... బెరుకులేని మనస్తత్వంతో అందరినీ ఆకర్షించారు. సవాళ్లు ఎన్ని ఎదురైనా వెనుదిరగని చంబల్ శాంక్చురీలో పనిచేస్తున్నప్పుడు రెండు నెలల్లో దాదాపు 80 ఇసుక అక్రమ రవాణా వాహనాలను సీజ్ చేశారు. ప్రమాదమన్నా వెనకాడరు. ముందుండి టీమ్ని నడిపిస్తారు. ఈ తీరు తట్టుకోలేక దాడులు. అయినా తలొగ్గకపోతే బదిలీలు. ఇలా ఇప్పటివరకు ఆమె మారిన ప్రాంతాలెన్నో. ఆమె మాత్రం బదిలీని నేనెప్పుడూ శిక్షగా భావించాను, ప్రదేశం మారుతుందంటే. నా యుద్ధం మాత్రం కొనసాగు తూనే ఉంటుంది అంటారు 36ఏళ్ల శ్రద్ధ గత ఏడాది సౌత్ షాడోల్‌కి తత్వం శ్రద్ధ సొంతం. అదే ఆమెను దేశానికి పరిచయం చేసింది. ప్రస్తుతం సౌత్ షాడోల్‌లోకి డిస్ట్రిక్ట్ ఫారెస్ట్ ఆఫీసర్‌గా చేస్తున్నారీమె. 'బెదిరింపులు, దాడులు నాకు కొత్తేమీ కాదు. అలాగని బెదిరిపోయే మనస్తత్వమూ నాది కాదు. అడవులను కాపాడటం నా భాధ్యత. దాన్ని నిర్వర్తించడంపైనే నా దృష్టంతా' అంటారీమె.

**బదిలీ శిక్ష కాదు...** మారిన ఆమె జంతు హింస, మూగ జీవుల అక్రమరవాణాపై దృష్టిపెట్టారు. తాబేళ్లు, పంగోలిన్స్ (అలుగు)లను అక్రమంగా రవాణా చేస్తున్న ముఠాలను జైలుకి పంపారు. తాజాగా వాళ్లకు సాయపడుతున్న అధికారులనీ వదిలి పెట్టలేదామె. పైగా చట్టం ముందు అందరూ సమానులేఖి అని చెబుతారు. ఇలా చేస్తూ ప్రభుత్వానికి ఆదాయం పెంచడమే కాదు... అక్రమార్కులకీ గట్టి మెసేజ్ ఇస్తున్నారామె. 'అడవులంటే కేవలం చెట్లు, నదులే కాదు. అదో జీవన విధానం. వాటిని కాపాడుకోవడమంటే మన భవిష్యత్తును మనం రక్షించుకోవడమే' అనే శ్రద్ధ గొప్ప అధికారిణి మాత్రమే కాదు.. ధైర్యం పట్టుదలకు నిదర్శనం. కాబట్టే, ఆమె పనిచేసిన చోట అమ్మాయిలు ఆమెను ఆదర్శంగా తీసుకుంటారు. 'అమ్మాయిని అని మీకు మీరు తక్కువ చేసుకోకపోతే ఎవరూ తక్కువ చేయలేరు' అనే ఆమెను 'లేడీ సింగం'గా పిలుచుకుంటారు. ఆమె కథ వాళ్లకే కాదు, ప్రతి అమ్మాయికీ స్ఫూర్తిదాయకమే కదూ. □

# ఈ నీళ్లతో అందం, ఆరోగ్యం



విటమిన్లు, ఖనిజలవణాలు, యాంటీ ఆక్సిడెంట్లు ఇతర ఆరోగ్యకరమైన పోషకాలెన్నో బెండకాయ నీళ్లలో పుష్కలంగా ఉన్నాయి. చర్మ ఆరోగ్యాన్ని సంరక్షించే, మెనోపాజ్ తర్వాత వచ్చే ఎముకల బలహీనతను తగ్గించే, హృద్రోగాన్ని దరికిరానివ్వని ఈ నీళ్ల గురించి తెలుసుకుందాం.

ఎ, సి, కె విటమిన్లు, మెగ్నీషియం, పొటాషియం, కాల్షియం ఇతర ఖనిజలవణాలు బెండకాయ పుష్కలంగా ఉంటాయి. వీటివల్ల ఆరోగ్యకరమైన ప్రయోజనాలెన్నో పొందొచ్చు. అయితే దీన్ని ఆహారంలో తీసుకోవడానికి ఇష్టపడనివారు ఈ ప్రయోజనాల కోసం దూరమైనట్లే. అలాకాకుండా. ఉండాలంటే ఈ వంటకానికి ప్రత్యామ్నాయంగా కప్పునీటిలో గుప్పెడు బెండకాయ ముక్కలను రాత్రంతా నానబెట్టి, ఉదయాన్నే వడకట్టి ఆ నీటిని తీసుకుంటే చాలు. అందం, ఆరోగ్యం మన సొంతమవుతుందంటున్నారు నిపుణులు.

**ఆరోగ్యపరిరక్షణలో..** బెండకాయ ముక్కల నీటిలో విటమిన్, యాంటీఆక్సిడెంట్లు చర్మ ఆరోగ్యాన్ని కాపాడతాయి. ముఖంలో వృద్ధాప్యఛాయలను త్వరగా దరికిరానివ్వవు. చర్మాన్ని మృదువుగా, తేమగా ఉంచుతాం. ఈ నీటిలో ఫ్లేవనాయిడ్లు శరీరంలో ఆక్సీకరణ ఒత్తిడిని ఎదుర్కోవడానికి సహాయపడుతుంది. ఇందులోని పీచు త్వరగా ఆకలి వేయకుండా చేస్తుంది. అలాగే ఎక్కువగా ఆహారాన్ని తీసుకోకుండా పొట్ట నిండుగా ఉన్న భావన కలిగిస్తుంది. ఈ నీళ్ల జీర్ణక్రియ మెరుగ్గా జరిగేలా చేసి మలబద్ధకాని నివారిస్తాయి. కొలెస్ట్రాల్ స్థాయులు తగ్గించడంలోనూ ఈ నీళ్ల సహాయపడతాయి. దీనివల్ల అధికబరువు సమస్య రాదు. అంతేకాదు, ఇందులోని పొటాషియం రక్తపోటును నియంత్రిస్తుంది. దీనితో హృద్రోగ సమస్యలకు గురి అయ్యారు. ఈ నీటిలోని ఖనిజలవణాలు కండరాల పనితీరును మెరుగుపరుస్తాయి. మెనోపాజ్ తర్వాత వచ్చే ఎముకల బలహీనతను తగ్గించి ఆరోగ్యంగా ఉంచుతాయి. అలాగే ఇందులోని విటమిన్లు రోగనిరోధక వ్యవస్థను పెంచడంలో సహాయపడతాయి. విటమిన్ 'సి' తరచుగా జలుబు, జ్వరం సహా ఇతర ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడేందుకు అవసరమైన రక్షణ కల్పిస్తుంది. దీనితోపాటు రక్తంలో చక్కెర స్థాయులను నియంత్రించడంలో. క్యాన్సర్‌ను నిరోధించే లక్షణాలూ ఇందులో మెండుగా ఉన్నాయి. □

# శుభ్రం చేయడం సులువిక !



వంట చేయడం ఒక ఎత్తయితే ఆ పాత్రలన్నీ శుభ్రం చేయడం మరొకటి. వాటనడిని కడిగేసరికి ఎక్కడలేని అలసట ఆవహిస్తుంది. అందుకే ఇలాంటి సమస్యలకి ఈ తరం వాళ్లు స్మార్ట్ పరిష్కారాలను వెతుకుతున్నారు. అలాంటి వంటింటి నేస్తమే ఈ 'సోప్ అండ్ స్క్రాబ్ డిష్ వాషర్' కూడా. కొన్ని వస్తువులు చూడటానికి చిన్నవిగా ఉంటాయి. కానీ, అవి ఇచ్చే ప్రయోజనాలు మాత్రం బోలెడు. ఈ డిష్ వాషర్ కూడా ఆ కోవకు చెందినదే. ఇదివరకు సబ్బు, స్క్రాబ్ వేరుగా ఉండేవి కదా! కానీ ఈ గ్యాడ్జెట్‌లో రెండు జతగా వస్తాయి. మధ్యలో ఉన్న కంటెయినర్లో లిక్విడ్‌ను నింపి, మూత పెట్టేయాలి. అడుగున స్టీల్ పీచు అమర్చి ఉంటుంది. పాత్రలు శుభ్రం. చేసేటప్పుడు కంటెయినర్ పైన ఉండే బటన్ నొక్కితే సోప్ పాత్రలోకి వస్తుంది. దాంతో తోమితే సరి. పట్టుకోవడానికి గ్రిప్ ఉంటుంది. నచ్చితే ఆన్‌లైన్‌లో వెతికేయండి మరి. □

# లిటిల్ మిల్లెట్ డంప్లింగ్ ..



**కావలసినవి.** సామలు ముప్పావు కప్పు, పెసరపప్పు పావు కప్పు నీళ్లు సరిపడ, బాదం పలుకులు మూడు టేబుల్ స్పూన్లు, ఉప్పు: తగినంత, పసుపు: చిటికెడు పచ్చిమిర్చి నాలుగు, నూనె రెండు టీ స్పూన్లు,

**తాలింపు కోసం:** సెనగపప్పు, మినపప్పు రెండు టీ స్పూన్ల చొప్పున, జీలకర్ర, ఆవాలు అరచెంచా చొప్పున, కరివేపాకు రెబ్బ తయారీ, సామలు, పెసరపప్పుల్ని విడివిడిగా పది నిమిషాలు నానబెట్టుకోండి. తర్వాత వాటిని శుభ్రంగా కడిగి నీళ్లు పారబోసి పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు బాణలీని పొయ్యి మీద నూనె వేసి వేడి చేయాలి. తాలింపు గింజల్ని వేసి ఆవాలు చిటపటలాడుతున్నప్పుడు పెసరపప్పు, సామల్ని కూడా వేసి వేయించాలి. రెండు నిమిషాలాగి బాదం పప్పు ఆపై ఉప్పు, పసుపు, సన్నగా తరిగిన పచ్చిమిర్చి కూడా చేర్చి మరికొద్ది సేపు మగ్గనివ్వాలి. ఆదయ్యాక రెండు కప్పుల నీళ్లు పోసి మరో 18 నిమిషాలు ఉడికించాలి. ఆపై పొయ్యిని సిమ్లో కాసేపు ఉంచాక దింపేయాలి. ఈ మిశ్రమం వేడి తగ్గాక... కొద్ది కొద్దిగా మిశ్రమాన్ని తీసుకుని మనకు నచ్చిన ఆకృతుల్లో డంప్లింగ్స్ చేసుకోవచ్చు. వీటిని ఇడ్లీ పాత్రలో... పెట్టి ఆవిరి మీద ఉడికిస్తే చాలు, రుచికి రుచి ఆరోగ్యం.

# మునగాకు ఎగ్‌రోల్



**కావలసినవి:** గుడ్లు నాలుగు, మునగాకులు కప్పు, ఆల్ పర్పస్ ఫ్లోర్ (మైదా) టేబుల్ సూన్ ఉప్పు రుచికి సరిపోతుంది, మిరియాల పొడి అరటీ స్పూను, పచ్చిమిర్చి రెండు (సన్నగా తరిగి నవి), చీజ్ పావు కప్పు నూనె, తగినంత

**తయారీ:** మందపాటి గిన్నెను పొయ్యి మీద నూనె పెట్టి వేడి చేయాలి. దాంట్లో మునగాకులు వేసి ఒక నిమిషం మగ్గనిచ్చి ఉప్పు చల్లాలి. ఆకుల్లో తేమంతా ఆవిరైపోయే ఉంచి తర్వాత స్టౌ ఆపేయాలి. మరో గిన్నెలోకి మైదా, పచ్చిమిర్చి, గుడ్లు, ఉప్పు, మిరియాలతో బాగా కలిపి పక్కన పెట్టాలి. ఇప్పుడు స్టౌ ఆన్ చేసి పెనం వేడెక్కాక గుడ్డు మిశ్రమం ఆమ్లెట్ వేసుకోవాలి. పైన మగ్గించి పక్కన పెట్టుకున్న మునగాకుల్ని చల్లి... దాని మీద చీజ్ తురిమి వేయాలి. పెనాన్ని అల్యూమి నియం ఫాయిల్‌తో కప్పి... రోల్ బాగా కాలేదాకా ఉన్నా కనీసం పది నిమిషాల సమయమైనా పడుతుంది. తర్వాత దీన్ని తీసి రోల్ చేసుకోగా కత్తిరించి లంచ్ బాక్స్‌లో పెడితే సరి. దీన్ని మామిడి పండు స్మూథీతో కలిపి తింటే భలేగా ఉంటుంది. పిల్లలూ ఇష్టపడతారు. మునగలోని క్యాల్షియం ఎముకల బలానికి తోడ్పడితే, గుడ్డుల విటమిన్ ఎ, సిలు వ్యాధినిరోధక శక్తిని పెంచుతాయి.

# ఇతరులను ప్రోత్సహించే మనసు ఉందా?

అంతర్వాణి



'అతడు (సౌలు) యెరూషలేము లోనికి వచ్చి శిష్యులతో కలిసి కొనుటకు యత్నము చేసెను గాని, అతడు శిష్యుడని నమ్మక అందరును అతనికి భయపడిరి. అయితే బర్నబా అతనిని దగ్గరతీసి అపొస్తులులయొద్దకు తోడుకొనివచ్చి- అతడు త్రోవలో ప్రభువును చూచెననియు, ప్రభువు అతనితోమాట లాడెనని...తెలియపరచెను' (అపొస్తులుల కార్యములు 9:26,27,28), 'అంతట అతడు (బర్నబా) సౌలును వెదకుటకు తార్సునకు వెళ్లి అతనిని కనుగొని అంతియొకయకు తోడుకొని వచ్చెను. వారు కలిసి యొక సంవత్సరమంతయు సంఘములో ఉండి బహుజనులకు వాక్యమును బోధించిరి' (అపొ 11:25,26). ఈ రెండు సంఘటనలలో బర్నబా అనే యేసుక్రీస్తు శిష్యుడు సౌలును చేరదీసిన విధానం, ఆదరించిన విషయాన్ని గమనించవచ్చు. సౌలు ఒకప్పుడు ప్రభువును విశ్వసించిన వారిని హింసించాడు. వారిని హతమార్చేందుకు కూడా వెనుదీయని ఓ మతోన్మాది. ఇలాంటి సౌలును దేవుడు దర్శించిన తర్వాత యేసుక్రీస్తు శిష్యుడిగా, పరిచారకుడిగా మారాడు. ఈ సౌలు సువార్తను బోధించేందుకు శిష్యులతో కలిసి పనిచేసేందుకు ప్రయత్నించాడు. కానీ వారు సౌలును నమ్మలేదు. ఇతడు మారాడు, ప్రభువు సేవ చేసేందుకు యత్నిస్తున్నాడని నమ్మకపోవడంతో బర్నబా ఇతడిని చేరదీసాడు. సౌలును పేతురు,యోహాను తక్కిన శిష్యులకు పరిచయం చేసింది, ప్రోత్సహించింది బర్నబా. ఇతని ప్రోత్సహం లేకపోతే సౌలు జీవితం ఎలా ఉండేదో తెలియదు. దేవుడు తాను ఉద్దేశించినవాటిని నెరవేర్చుకునేందుకు కొందరిని ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకుంటాడు. అలాంటివారిలో బర్నబా ఒకరు. నేడు మన సంఘాల్లో కూడా తోటి విశ్వాసులను, భక్తులను ఆదరించేందుకు, ప్రోత్సహించేందుకు, వారిని క్రీస్తు పరిచర్యలో పాలిభాగస్తులుగా చేసేందుకు సంఘ పెద్దలు, సేవకులు కృషి చేస్తున్నారు. ఒకప్పుడు సేవకులు, పెద్దలు సంఘ విశ్వాసుల పట్ల ఎంతో ప్రేమ, అభిమానం, ఆదరణ, ప్రోత్సాహాన్ని చూపేవారు. నేడు ఇలాంటి ఆదరణ కొరవడుతున్నది. ప్రత్యేకంగా కొందరి సేవకుల్లో స్వార్థం తారాస్థాయికి చేరుకుంటున్నది. వారు కేవలం తమ కుటుంబసభ్యులను మాత్రమే సంఘాల్లో హైలైట్ చేసుకుంటున్నారు. దేవుడు వారికి మాత్రమే తలాంతులను ఇచ్చినట్లు ఇతరులను ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ప్రాధాన్యత లేని పనుల్లో విశ్వాసులను వాడుకుంటున్నారు. ప్రాధాన్యత ఉన్నవాటిలో వీరు ఏమాత్రం కనిపించరు. అసలు దేవుడు ఎవరికి ఎలాంటి టాలెంట్ ఇచ్చాడో గమనించి, ప్రోత్సహించేంత ఆసక్తి పెద్దల్లో కానీ, సేవకల్లో కాని పెద్దగా ఉండడం లేదు. ఏదో కొద్దిమందికి మాత్రమే ఆ భారం ఉంటుంది. సంఘంలో అందరూ సమానమే. అందరూ ముఖ్యమే. అందరూ దేవుడికి కావాల్సిన వారే. ఆదిఅపొస్తులుల సేవ ప్రపంచమంతటా విస్తరించేందుకు కారణం ఏమిటి? వారు దేన్నీ తమదిగా భావించలేదు. ఇదంతా ప్రజలదే, దేవుడికి అందరూ అవసరమే అని గ్రహించారు కాబట్టే అందరినీ తమలో కలుపుకున్నారు.

-పి.వాణిపుష్ప

## చెలి చిట్కాలు

★ పిల్లలు భరించలేనంత అల్లరిచేస్తే చికాకు కలిగిస్తే వారిని తిట్టికొట్టి అణచివేయకుండా వారి ప్రవర్తనకు కారణాలు తెలుసుకోవాలి.

★ ఇంట్లో శుభకార్యాలు జరిగేటప్పుడు ముందురోజు పిల్లలను ఎక్కువ సేపు మేలుకోనీయ రాదు. ఎందువలనంటే అలసట వచ్చి మర్నాడు వారి ప్రవర్తనలో మార్పు వస్తుంది.,

★ ఇంట్లో ఇద్దరు లేదా ముగ్గురు పిల్లలుంటే విడివిడిగా వారితో తల్లితండ్రులు కొంతసేపు గడపాలి. వారి మధ్య పోట్లాటలు లేకుండా బుజ్జగించడం అలవాటు చేసుకోవాలి. □

# పిల్లల బాక్సులో పోషకాలు

పిల్లల స్కూళ్లకు లంచ్ బాక్స్‌లో ఏం పెట్టాలా అనే ఆలోచనే తల్లులది. ఇంట్లో అమ్మ తినిపిస్తేనే సరిగా తినని చిన్నారురలు. బడిలో ఇష్టంగా తినేలా చేయడమంటే మాటలేం కాదు. పోషకాలు అందేలా.. ఆ రుచుల్ని వారు మెచ్చేలా ఈ రెసిపీలు ప్రయత్నించి చూడండి.

# చనా పులావ్‌చనా పులావ్



**కావలసినవి:** బాస్మతీ బియ్యం కప్పు, తెల్ల సెనగలు కప్పు, ఉల్లిపాయ ఒకటి, అల్లం వెల్లుల్లి పేస్ట్ చెంచా, పచ్చిమిర్చి రెండు, నిమ్మరసం టేబుల్ స్పూన్, కొత్తిమీర తరుగు కొద్దిగా, ఉప్పు తగినంతగా, నెయ్యి రెండు టేబుల్ స్పూన్లు, దాల్చిన చెక్క చిన్న ముక్క, జీలకర్ర పావుచెంచా, లవంగాలు రెండు, యాలకులు రెండు, బిర్యానీ ఆకు ఒకటి, అనాస పువ్వు ఒకటి

**తయారీ:** కొమ్ము సెనగల్ని రాత్రంతా నానబెట్టాలి. బాస్మతీ బియ్యాన్ని ఉడికించే పదినిమిషాల ముందు నానబెడితే సరిపోతుంది. ముందుగా ఉల్లిపాయ, పచ్చిమిర్చి నిలువుగా కోసి పెట్టుకోవాలి. అడుగు మందంగా ఉన్న పాత్ర తీసుకుని పొయ్యి మీద పెట్టి వేడి చేసి నెయ్యి వేసుకోవాలి. తర్వాత లవంగాలు, యాలకులు, బిర్యానీ ఆకు, అనాస పువ్వు, దాల్చిన ముక్క జీలకర్ర కూడా చేర్చి వేగనివ్వాలి. అదయ్యాక ఉల్లిపాయలు, పచ్చిమిర్చి రంగు మారే వరకూ వేయించాలి. ఆపై అల్లం వెల్లుల్లి పేస్ట్ కూడా వేసి పచ్చి వాసన పోయే వరకూ ఉంచాలి. ఇప్పుడు నీటిని వార్చి బియ్యం, సెనగలు, ఉప్పు వేసి రెండు నిమిషాలు మగ్గనిచ్చి రెండు కప్పుల నీళ్లు పోయాలి. అందులో కాస్త నిమ్మరసం కూడా చేర్చాలి. దీన్ని సన్నటి మంట మీద ఉంచి ఉడిస్తే...సరి. చివరగా కొత్తిమీర తరుగు చల్లితే చనా పులావ్ రెడీ. దీన్ని బాక్సులో పెడితే పిల్లలు ఇష్టంగా తింటారు. ఇది హై ప్రొటీన్ ఆహారం కాబట్టి రోజంతా చురుగ్గానూ ఉంటారు.

# మష్రూమ్ పాస్తా...



**కావలసినవి:** మష్రూమ్స్, పాస్తా ఒక్కో కప్పు చొప్పున, మైదా, వెన్న టేబుల్ స్పూన్ చొప్పున, వెల్లుల్లి రెబ్బలు రెండు, ఉల్లిపాయ ఒకటి, పాలు కప్పు, చీజ్ పావు కప్పు, మిరియాల పొడి టీస్పూన్, ఉప్పు తగినంత, కొత్తిమీర తరుగు కొద్దిగా

**తయారీ:** ముందుగా పాస్తాను ఉడకబెట్టి పక్కన పెట్టుకోవాలి. పాన్‌లోని వెన్న వేడయ్యాక తరిగిపో వెల్లుల్లి, మష్రూమ్ ముక్కలు వేసి మగ్గనివ్వాలి. తర్వాత పాలుపోసి ఐదు నిమిషాలపాటు ఉడకనివ్వాలి. ఈ మిశ్రమం ఉడికి దగ్గరపడుతుండగా తరిగిన చీజ్, మిరియాల పొడి, ఉప్పు, ఉడకబెట్టిన పాస్తా కూడా వేసి మరోసారి కలపాలి. చివరగా కాస్త కొత్తిమీర చల్లుకుంటే. వేడివేడి క్రీమీ మష్రూమ్ పాస్తా రెడీ పాస్తా, పుట్టగొడుగుల్లో ప్రొటీన్‌తో పాటు ఫైబర్ కూడా పుష్కలంగా ఉంటుంది. ఇందులోని విటమిన్, ఫోలెట్... పిల్లల ఎదుగుదలకు కీలకంగా ఉపయోగపడతాయి.

# పనీర్ టిక్కా



**కావలసినవి:** పనీర్ తురుము కప్పు, బంగాళాదుంప ఒకటి (పెద్దది), ఉల్లిపాయ ఒకటి, పచ్చిమిర్చి రెండు, క్యారెట్ తురుము టేబుల్ స్పూన్, కొత్తిమీర తురుము కొద్దిగా, కారం టీస్పూన్, గరం మసాలా అర టీస్పూన్, ఆమ్చూర్ అర టీస్పూన్, అల్లం అంగుళం ముక్క, ఉప్పు తగినంత, మిరియాల పొడి పావు టీస్పూన్, కార్న్ ఫ్లోర్ అర కప్పు, మైదా రెండు టేబుల్ స్పూన్లు, బ్రెడ్ క్రాంబ్స్ అర కప్పు, నూనె వేయించడానికి సరిపడా, వాము కొద్దిగా,

**తయారీ:** గిన్నెలో పన్నీర్ తురుము, ఉడికించి మెదిపిన బంగాళాదుంప ముద్ద, సన్నగా తరిగిన ఉల్లిపాయ, పచ్చిమిర్చి ముక్కలు, క్యారెట్, కొత్తిమీర తురుము, కారం, గరం మసాలా, ఆమూర్ పొడి, అల్లం తురుము, ఉప్పు, టేబుల్ స్పూన్ కార్న్ ఫ్లోర్ వేసి బాగా నీళ్లు పోయకుండా. ముద్దలా చేయాలి. స్టవ్ మీద కడాయి పెట్టి సరిపడా నూనె పోసి, వేడి చేయాలి. ఒక గిన్నెలో మైదా, కార్న్ ఫ్లోర్, వాము, కొద్దిగా ఉప్పు, మిరియాల పొడి వేసి తగినన్ని నీళ్లు పోసి జారుగా కలపాలి. పనీర్ మిశ్రమాన్నికొద్దికొద్దిగా తీసుకుని అరచేత్తో టిక్కాల్లా ఒత్తుకుని ముందుగా మైదా మిశ్రమంలో ముంచి, బ్రెడ్ క్రాంబ్స్ దొర్లించాలి. వీటిని దొరగా కాల్చుకుంటే వేడివేడి పనీర్ టిక్కాలు సిద్ధం. □

# నేడే బిగ్ ఫైట్

## దక్షిణాఫ్రికా, భారత్ మధ్య హోరాహోరీ



**న్యూఢిల్లీ:** మహిళల వన్డే ప్రపంచ కప్-2025 ఫైనల్లో టీమిండియాకు దక్షిణాఫ్రికాకు మధ్య తుది పోరు జరగనుంది. ఈ నెల 2వ తేదీన జరిగే ఈ ఫైనల్ పోరులో ట్రోఫీ దక్కించుకుని టీమిండియా చరిత్ర సృష్టిస్తుందని యావత్ భారత్ ఉత్కంఠతతో ఎదురు చూస్తోంది. ఇదే సమయంలో లారా వాల్వార్ట్, కాప్ వంటి సఫారీ స్టార్‌లను నిలువరించడమే భారత్ ముందున్న అతి పెద్ద సవాల్.

అయితే భారత్‌తో తలపడనున్న సఫారీ సేన కూడా ఇప్పటి వరకు ఐసీసీ వన్డే ప్రపంచ కప్‌ను ఒక్కసారి కూడా అందుకోలేదు. సౌతాఫ్రికా జట్టు ప్రధాన బలం కెప్టెన్ లారా వాల్వార్ట్. ఈ వన్డే ప్రపంచ కప్‌లో అత్యధిక పరుగులు చేసిన జాబితాలో అగ్రస్థానం ఆమెదే. సెమీస్‌లో ఇంగ్లండ్‌పై ఏకంగా 169 పరుగుల భారీ ఇన్నింగ్స్ ఆడింది. మొత్తంగా 8 మ్యాచ్‌లు ఆడిన లారా 470 పరుగులు చేసింది. ఆమెను కట్టడి చేయగలిగితే మిగతా వారిని అడ్డుకోవడం సులువు అవుతుంది. అలాగే ఆ జట్టు ప్రధాన పేసర్ కాప్ చురకత్తుల్లాంటి బంతులను సంధిస్తూ ప్రత్యర్థులకు చుక్కలు చూపిస్తుంది. అత్యంత బలమైన ఇంగ్లండ్ బ్యాటింగ్ లైనప్ కకావికలం చేయడంలో కాప్‌దే కీలక పాత్ర. ఆమెతో పాటు ఖాఖా కూడా చాలా డేంజర్. వీరిద్దరితో టీమిండియా కాస్త చూసుకుని జాగ్రత్తగా ఆడాల్సిందే. నదినె డి క్లార్క్, ట్రైయన్ కూడా డేంజరేస్ బ్యాటర్లే. అందుకే రేణుకా ఠాకూర్, క్రాంతి గౌడ్ టాప్ ఆర్డర్ పని పడితే, స్పిన్నర్లు శ్రీ చరణి, దీప్తి శర్మ, రాధ యాదవ్ మిగతా బ్యాటర్లను ఔట్ చేసే పనిలో ఉండాలి. స్మృతి మంధాన, జెమీమా, హర్మన్, రిచా, దీప్తి శర్మ టీమిండియా బ్యాటింగ్ లైనప్, షెఫాలీ వర్మ దూకుడు అద్భుతం.

కాప్, ఖాఖా బౌలింగ్‌ను స్మృతితో కలిసి షెఫాలీ ఎలా ఎదుర్కొంటునేదే ప్రశ్న. ఆఖర్లో రిచా ఘోష్ మెరిస్తే తిరుగుండదు. సఫారీల బౌలింగ్ ఎటాక్‌ను భారత బ్యాటర్లు పంచుకుంటే ఎలాంటి ఇబ్బంది లేకుండా విజయం సాధించొచ్చు.



### ఇంగ్లండ్‌పై 3-0తో వన్డే సిరీస్

## కివీస్ క్లీన్ స్వీప్

**న్యూఢిల్లీ:** వన్డేలో ఇంగ్లండ్‌కు ఘోర పరాభవం ఎదురైంది. న్యూజిలాండ్ చేతిలో చిత్తయింది. ఇంగ్లండ్‌తో జరిగిన మూడో వన్డేలో 2 వికెట్ల తేడాతో న్యూజిలాండ్ విజయం సాధించింది. దీంతో మూడు వన్డేల సిరీస్‌ను 3-0తో కివీస్ క్లీన్ స్వీప్ చేసింది. వెల్లింగ్టన్ వేదికగా శనివారం జరిగిన చివరి వన్డేలో తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ 40.2 ఓవర్లలో కేవలం 222 పరుగులకే ఆలౌట్ అయింది. ఇంగ్లిష్ జట్టు టాపార్డర్ విఫలమైనప్పటికీ ఆల్‌రౌండర్ జెమీ ఓవర్టన్ అద్భుత ప్రదర్శన కనపరిచాడు. అతడు 62 బంతుల్లో 10 ఫోర్లు, 2 సిక్స్‌లతో 68 పరుగులు చేశాడు. అతడితో పాటు, జోస్ బట్లర్ (38), బ్రైడన్ కార్స్ (36) ఫర్వాలేదనిపించారు. న్యూజిలాండ్ బౌలర్లలో బ్లెయిర్ టిక్నర్ 4 వికెట్లు, జాకబ్ డఫీ 3, జకారీ ఫౌల్క్స 2 వికెట్లు పడగొట్టారు. అనంతరం స్వల్ప లక్ష్య ఛేదనలో న్యూజిలాండ్ కూడా కాస్త తడబడింది. ఓపెనర్లు రచిన్ రవీంద్ర (46), డెవాన్ కాన్వే (34) తొలి వికెట్‌కు 78 పరుగులు జోడించారు. దీంతో బ్లాక్ క్యాప్స్ ఈజీగా గెలుస్తుందని అంతా భావించారు. కానీ న్యూజిలాండ్ వరుస క్రమంలో వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. కివీస్ 118 పరుగుల వ్యవధిలో 8 వికెట్లు కోల్పోయింది. అయితే టెయిలెండర్లు జాకరీ ఫోల్క్స్ (14 నాటౌట్), బ్లెయిర్ టిక్నర్ (18 నాటౌట్) ఆచితూచి ఆడుతూ జట్టును విజయతీరాలకు చేర్చారు. ఫలితంగా ఈ లక్ష్యాన్ని న్యూజిలాండ్ 44.4 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి ఛేదించింది.

### ఆసీస్‌తో మూడో టి20..

## సిరీస్ రేస్‌కై ఇద్దరిపై వేటు

### నేటి మ్యాచ్ టీమిండియాకు కీలకం



**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియాతో ఐదు టీ20ల సిరీస్‌లోనూ వెనుకంజలో నిలిచిన టీమిండియా మరో ఆసక్తికరపోరుకు సిద్ధమైంది. హోబర్ట్ వేదికగా ఈ నెల 2న జరిగే మూడో టీ20లో ఆతిథ్య ఆసీస్‌తో టీమిండియా అమీతుమీ తేల్చుకోనుండటంతో ఇది కీలకమైంది. ఇరు జట్ల మధ్య తొలి టీ20 వర్షార్పణం కాగా, రెండో టీ20లో ఆసీస్ 4 వికెట్ల తేడాతో భారత్‌ను చిత్తు చేసింది. చెత్త బ్యాటింగ్‌తో భారత్ 125 పరుగులే చేయగా, ఆసీస్ మరో 40 బంతులు మిగిలి ఉండగానే ఛేదించింది. పరిస్థితులు అంచనా వేయకుండా దూకుడుగా ఆడటం టీమిండియాకు నష్టం చేసింది. పవర్ ప్లేలోనే నాలుగు వికెట్లు కోల్పోవడంతో కోలుకోలేకపోయింది. దీంతో ఐదు టీ20ల సిరీస్‌లో 1-0తో ఆధిక్యంలోకి దూసు కెళ్లింది. ఈ క్రమంలోనే మూడో టీ20లో విజయం సాధించి సిరీస్ రేసులో నిలవాలనే పట్టుదలతో టీమిండియా ఉంది. దీంతో ఈ సారి కాంబినేషన్‌లో మార్పులు జరుగుతున్నాయి. ముఖ్యంగా టాప్ బౌలర్ అర్ష్‌దీప్ సింగ్‌ను కాదని హర్షిత్ రాణాను తొలి 2టీ20లు ఆడించారు. బ్యాటింగ్ డెప్త్ కోసం రాణాను బరిలోకి దించితే బ్యాట్‌తో రాణించినా బౌలింగ్‌లో తేలిపోయి కరెక్ట్ రిజల్ట్ రాలేదు. ఈసారి అతడిని తప్పించి ఆ స్థానంలో స్పిన్ ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్‌ను ఆడించే ఛాన్స్ ఉంది. అలాగే రెండో టీ20లో ధారళంగా పరుగులిచ్చిన కుల్దీప్ యాదవ్‌ను తప్పించి అర్ష్‌దీప్ సింగ్‌ను ఆడించవచ్చు. పిచ్‌లు పేస్, బౌన్స్‌కు అనుకూలంగా ఉండటంతో ఇద్దరు స్పెషలిస్ట్ స్పిన్నర్లు అవసరం లేదనేది ఉంది. ఇక మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి సత్తా చాటుతుండటంతో కుల్దీప్‌ను బెంచ్‌కు పరిమితం చేయనుంది. ఒకవేళ కుల్దీప్‌ను కంటిన్యూ చేస్తే రాణా స్థానంలో అర్ష్‌దీప్ బరిలోకి దిగుతాడు. ఇక బ్యాటింగ్‌లో విఫలమైనా పెద్దగా మార్పులు చేసే అవకాశం లేదు. ఓపెనర్లుగా శుభ్‌మన్ గిల్, అభిషేక్ శర్మ బరిలోకి దిగనున్నారు. రెండో టీ20లో బ్యాటర్లంతా విఫలమైన వేళ అభిషేక్ ఒంటరి పోరాటం చేశాడు. శుభ్‌మన్ కూడా చెలరేగాల్సి ఉంది. ఈ ఇద్దరూ పవర్ ప్లే పూర్తయ్యే వరకు క్రీజులో ఉంటే భారత్‌కు తిరుగుండదు. మూడో స్థానంలో బరిలోకి దిగిన సంజూ శాంసన్, తొలి టీ20లో చెలరేగి, రెండో టీ20లో మాత్రం రాణించలేని సూర్యకుమార్ సత్తా చాటాల్సి ఉంది. తిలక్ వర్మ, శివమ్ దూబే, అక్షర్ పటేల్ చెలరేగాల్సి ఉంది. స్పెషలిస్ట్ పేసర్‌గా బుమ్రాకు అర్ష్‌దీప్ అండగా నిలవనున్నాడు.



### పారిస్ మాస్టర్స్..

## టైటిల్ పోరుకు సిన్నర్

**న్యూఢిల్లీ:** పారిస్ మాస్టర్స్-2025లో జానిక్ సిన్నర్ దూసుకుపోతున్నాడు. ఇటాలియన్ ఆటగాడు జానిక్ సిన్నర్ 6-3, 6-3 తేడాతో తన ఐదవ సీడ్ ప్రత్యర్థి బెన్ షెల్టన్‌పై విజయం సాధించాడు. తదుపరి అలెగ్జాండర్ జ్వెరెవ్‌తో తలపడనున్నాడు. పారిస్ మాస్టర్స్‌లో భాగంగా శనివారం జరిగిన సెమీఫైనల్లో రెండు మ్యాచ్ పాయింట్లను కాపాడుకుని డేనియల్ మెద్వెదేవ్‌ను 2-6, 6-3, 7-6 (5) తేడాతో ఓడించాడు. అంతకు ముందు జరిగిన పారిస్ మాస్టర్స్ క్వార్టర్ ఫైనల్స్‌లో బెన్ షెల్టన్‌పై సునాయాస విజయంతో జానిక్ సిన్నర్ ప్రపంచ నంబర్ వన్ ర్యాంకింగ్‌ను తిరిగి పొందడానికి ఒక అడుగు దగ్గరగా వేశాడు. ప్రస్తుత ఛాంపియన్ అలెగ్జాండర్ జ్వెరెవ్‌తో ఘర్షణకు సిద్ధమయ్యాడు. ప్రత్యర్థి కార్లోస్ అల్కరాజ్ రెండవ రౌండ్‌లో కామెరాన్ నోరీ చేతిలో జరిగిన షాక్ ఓటమిని సద్వినియోగం చేసుకోవాలని చూస్తున్న సిన్నర్, ఇండోర్ హార్డ్ కోర్టులలో తన విజయ పరంపరను వరుసగా 24 మ్యాచ్‌లకు విస్తరించాడు. లా డిఫెన్స్ అరీనాలో టైటిల్ గెలుచుకోవడం ద్వారా సిన్నర్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో ఉన్న అల్కరాజ్‌ను అధిగమించేందుకు పట్టుదలతో ఉన్నాడు.

### రెండో టి20లో

## పాకిస్థాన్ గెలుపు

### దక్షిణాఫ్రికా 9 వికెట్ల తేడాతో చిత్తు

**న్యూఢిల్లీ:** రెండో టీ20 ఇంటర్నేషనల్‌లో పాకిస్థాన్ దక్షిణాఫ్రికాను చిత్తు చేసింది. తొమ్మిది వికెట్ల తేడాతో విజయం సాధించిన పాకిస్థాన్, మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను 1-1తో సమం చేసింది. శనివారం జరిగిన మూడవ మరియు చివరి మ్యాచ్‌కు ముందు ఆతిథ్య జట్టు 41 బంతులు మిగిలి ఉండగానే విజయాన్ని సాధించింది. బాబర్ అజామ్ 18 బంతుల్లో 11 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లలో



4,234 పరుగులు చేసి భారత రోహిత్ శర్మను అధిగమించి అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు. ఓపెనర్ సైమ్ అయూబ్ 38 బంతుల్లో 71 పరుగులు చేయగా, సీమర్ ఫహీమ్ అష్రఫ్ 423 వికెట్లు పడగొట్టాడు. టాస్ గెలిచి ముందుగా ఫీల్డింగ్ ఎంపిక పాకిస్తాన్, దక్షిణాఫ్రికా టాప్ ఆర్డర్‌ను కుప్పకూల్చింది. దీంతో 19.2 ఓవర్లలో 110 పరుగులకు ఆలౌట్ అయింది. పాకిస్తాన్ వికెట్ వెలుపల అద్భుతమైన సీమ్‌ను కనుగొన్నందున దక్షిణాఫ్రికా బ్యాట్స్‌మెన్లలో ఆరుగురు బౌలింగ్‌లో ఉన్నారు. అయితే డెవాల్డ్ బ్రెవిస్ మాత్రమే 16 బంతుల్లో 25 పరుగులు చేసి ముఖ్యమైన ఇన్నింగ్స్‌ను నిర్వహించాడు.

ఫాస్ట్ బౌలర్ సల్మాన్ మీర్జా తన నాలుగు ఓవర్లలో 314 పరుగులు సాధించాడు. ఇదే సమయంలో దక్షిణాఫ్రికా వికెట్ నుండి అదే సహాయాన్ని పొందలేకపోయింది. దీనికి తగినట్లు సైమ్ చక్కటి ఆటతీరుతో పాకిస్తాన్ విజయం వైపు దూసుకుపోయింది. 23 బంతుల్లో 28 పరుగులు చేసిన సాహిబ్‌జాదా ఫర్హాన్ మాత్రమే కార్బిన్ బాష్ బౌలింగ్‌లో లెగ్ బిఫోర్ వికెట్‌గా వెనుదిరిగి ఔటయ్యాడు.

## రూ.5 తగ్గిన వాణిజ్య సిలిండర్‌ధర!

**ముంబయి, నవంబరు 1:** హోటళ్లు, రెస్టారెంట్లు వంటి వాణిజ్య అవసరాలకు వినియోగించే గ్యాస్ సిలిండర్ వినియోగదారులకు చమురు మార్కెటింగ్ కంపెనీలు స్వల్ప ఊరట కల్పించాయి. 19 కిలోల కమర్షియల్ ఎల్పీజీ సిలిండర్ ధరను 5 రూపాయల మేర తగ్గిస్తున్నట్లు ప్రకటించాయి.



సవరించిన ఈ కొత్త ధరలు ఈనెల 1వ తేదీ నుంచే దేశవ్యాప్తంగా అమల్లోకి వచ్చాయి. ప్రతి నెల మొదటి తేదీన చమురు సంస్థలు గ్యాస్ సిలిండర్ల ధరలను సమీక్షిస్తుంటాయి. ఈ ప్రక్రియలో భాగంగా ఈరోజు వాణిజ్య సిలిండర్ ధరను తగ్గించాయి. తాజా తగ్గింపుతో దేశ రాజధాని ఢిల్లీలో 19 కిలోల సిలిండర్ ధర రూ.1,595.50 నుంచి రూ.1,590.50కి చేరింది. ఇతర ప్రధాన నగరాల్లో ధరలను పరిశీలిస్తే కోల్‌కతాలో రూ.1,694, ముంబైలో రూ.1,542, చెన్నైలో రూ.1,750గా ఉంది. ఇక మన హైదరాబాద్‌లో కమర్షియల్ సిలిండర్ కొత్త ధర రూ.1,812.50గా నమోదైంది. ఇళ్లలో వంట కోసం ఉపయోగించే 14.2 కిలోల గృహ వినియోగ సిలిండర్ ధరలో మాత్రం ఎలాంటి మార్పు చేయలేదు. ప్రస్తుతం దేశంలోని ప్రధాన నగరాల్లో డొమెస్టిక్ సిలిండర్ ధర రూ.850 నుంచి రూ.960 మధ్య స్థిరంగా కొనసాగుతోంది.



### పదోనెలలోనూ రికార్డు స్థాయికి

## జిఎస్టీ వసూళ్లు!

### అక్టోబరులో 1.96 లక్షలకోట్ల రాబడులు

**న్యూఢిల్లీ, నవంబరు 1:** దేశంలో పండగ సీజన్ వేళ వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) వసూళ్లు మరోసారి రికార్డు స్థాయిలో వసూలయ్యాయి. అక్టోబరు నెలలో జీఎస్టీ ద్వారా ప్రభుత్వ ఖజానాకు రూ. 1.96 లక్షల కోట్ల ఆదాయం సమకూరింది. గతేడాది ఇదే నెలతో పోలిస్తే ఇది 4.6 శాతం అధికమని శనివారం విడుదలైన అధికారిక గణాంకాలు వెల్లడించాయి.వరుసగా పదో నెలలో కూడా జీఎస్టీ వసూళ్లు రూ. 1.8 లక్షల కోట్ల మార్కును దాటడం గమనార్హం. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్‌అక్టోబరు మధ్య కాలంలో జీఎస్టీ వసూళ్లు 9 శాతం పెరిగి రూ. 13.89 లక్షల కోట్లకు చేరాయి. గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో ఈ మొత్తం రూ. 12.74 లక్షల కోట్లుగా ఉంది. రీఫండ్‌లను మినహాయించిన తర్వాత, అక్టోబరులో నికర పన్ను వసూళ్లు రూ. 1.69 లక్షల కోట్లుగా నిలిచాయి. సెప్టెంబరు 22న చేపట్టిన రేట్ల హేతుబద్ధీకరణ తర్వాత పండగ సీజన్‌లో వినియోగదారుల నుంచి బలమైన డిమాండ్ కనిపించిందని ఆర్థిక నిపుణులు విశ్లేషిస్తున్నారు. జీఎస్టీ తగ్గింపు ప్రయోజనాలను వినియోగదారులకు అందించడం వల్లే ఇది సాధ్యమైందని ప్రభుత్వం పేర్కొంది. ఈ ఏడాది వినియోగం 10 శాతానికి పైగా పెరిగే అవకాశం ఉందని, దీనివల్ల అదనంగా రూ. 20 లక్షల కోట్ల మేర కొనుగోళ్లు జరగవచ్చని అంచనా వేస్తున్నారు. పండగ సీజన్‌లో బలమైన డిమాండ్, మెరుగైన పన్ను విధానం, పెరుగుతున్న వినియోగం, సమ్మతి వంటివి అధిక జీఎస్టీ వసూళ్లకు కారణం. వినియోగం, పన్ను చెల్లింపులు సరైన దిశలో పయనిస్తున్నాయనడానికి ఇది ఒక సానుకూల సూచిక అని కేపీఎంజీ ఇండియా భాగస్వామి అభిషేక్ జైన్ అన్నారు. మరోవైపు, ప్రత్యక్ష పన్నుల వసూళ్లలోనూ ఇదే తరహా వృద్ధి కనిపించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అక్టోబరు 12 నాటికి నికర ప్రత్యక్ష పన్ను వసూళ్లు 6.33 శాతం పెరిగి రూ. 11.89 లక్షల కోట్లకు చేరాయి. కార్పొరేట్ పన్ను వసూళ్లు రూ. 5.02 లక్షల కోట్లకు, వ్యక్తిగత పన్ను వసూళ్లు రూ. 6.56 లక్షల కోట్లకు పెరిగినట్లు ఆదాయపు పన్ను శాఖ తెలిపింది.

## నవంబరులో రూ.70వేల కోట్ల ఐపిఒలు!

**ముంబయి, నవంబరు 1:** భారత స్టాక్ మార్కెట్‌లో ఐపీఓల సందడి పెరుగుతోంది. నవంబర్ నెలలోనూ పెద్ద పెద్ద కంపెనీలు పబ్లిక్ ఇష్యూకు వస్తున్నాయి. రూ.76వేల కోట్ల విలువైన ఐపీఓలు వస్తున్నట్లు అంచనా. టెక్నాలజీ, రెన్యూవబుల్స్, కన్స్యూమర్ గూడ్స్ సహా అనేక కీలక పెద్ద కంపెనీలు పబ్లిక్ ఇష్యూకు వస్తుండటంతో ఇన్వెస్టర్లలో ఉత్సాహాన్ని నింపుతోంది. అలాగే సెన్సెక్స్, నిఫ్టీ సూచీలు ఈ అక్టోబర్ నెలలో 5 శాతంపైగా పెరగడంతో ఇన్వెస్టర్లు మొగ్గు



చూపుతున్నారు. ఈ క్రమంలోనే దిగ్గజ కంపెనీలు తమ షేర్లను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు సిద్ధమవుతున్నాయి. దేశంలోని అతిపెద్ద మ్యూచువల్ ఫండ్ కంపెనీగా ఉన్న ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ ఏఎంసీ రూ.10వేల కోట్ల భారీ ఐపీవోకు సన్నద్ధమవుతోంది. నవంబర్ నెలలోనే ఈ ఐపీఓ వస్తోంది. ఈ కంపెనీలు ఐసీఐసీఐ బ్యాంకుకు 51 శాతం వాటా ఉండగా ప్రుడెన్షియల్ పిఎల్‌సీ సంస్థకు 49 శాతం వాటా ఉంది. ఈ కంపెనీకి ప్రస్తుతం 1.46 కోట్ల కస్టమర్లు ఉన్నారు. 80 శాతాపైగా రిటర్న్ ఆన్ ఈక్విటీ కలిగి ఉంది. ఈ ఐపీఓ క్యాష్ మేనేజ్మెంట్ రంగంలో అతి పెద్ద మైలురాయిగా భావిస్తున్నారు. ఫిన్‌టెక్ సంస్థ గ్రో నవంబర్ నెలలో రూ.6,000- రూ. 8300 కోట్ల పబ్లిక్ ఇష్యూకు వస్తోంది.ఈ కంపెనీ విలువ 7 నుంచి 9 బిలియన్ డాలర్ల మధ్య ఉండొచ్చని అంచనా. ప్రస్తుతం ఈ కంపెనీ 5 కోట్లకు పైగా రిజిస్టర్డ్ యూజర్లు కలిగి ఉన్నారు. ఈ కంపెనీ రూ.1,819 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. పేమెంట్ సొల్యూషన్ కంపెనీ పైన్ లాబ్స్ రూ.6,667 కోట్లు విలువైన పబ్లిక్ ఇష్యూకు వస్తోంది. ఫ్రెష్ షేర్ల జారీతో పాటు ఆఫర్ ఫర్ సేల్ ద్వారా పీక్ ఎక్స్‌వీ పార్ట్‌నర్స్, టెమాసెక్, మాస్టర్‌కార్డ్ వంటి ప్రమోటర్లు తమ షేర్లను విక్రయిస్తున్నారు. భారత ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ 'బోట్' నవంబర్‌లో ఐపీఓకు వస్తోంది. సెప్టెంబర్‌లోనే సెబీ అనుమతి పొందింది. కంపెనీకి ఆడియో మార్కెట్లో 33 శాతం, స్మార్ట్‌వాచ్ మార్కెట్లో 15 శాతం వాటా కలిగి ఉంది. రూ.1,200 కోట్లు విలువైన కొత్త షేర్లను జారీ చేస్తోంది. ఆఫర్ ఫర్ సేల్ ద్వారానూ షేర్లు విక్రయిస్తోంది. ఎడ్ టెక్ కంపెనీ ఫిజిక్స్ వాలా నవంబర్ నెలలో రూ.35,000-40,000 కోట్లు విలువైన పబ్లిక్ ఇష్యూకు వస్తున్నట్లు తెలుస్తోంది. ఈ కంపెనీకి 6.4 కోట్ల యాప్ డౌన్ లోడ్స్ ఉన్నాయి. 100కి పైగా నగరాల్లో ఆఫ్‌లైన్ సెంటర్లూ నిర్వహిస్తోంది. గతేడాది రూ.2,886 కోట్ల ఆదాయం అందుకుంది. అలాగే రెండు రెన్యూవబుల్ ఎనర్జీ సంస్థలు కలిపి రూ.8,200 కోట్ల వరకు పబ్లిక్ ఇష్యూలకు వస్తున్నాయి. వీటితో పాటుగా పార్క్ మెడి వరల్డ్, నెఫ్రోప్లస్, ఇన్నోవాటివ్యూ ఇండియా, వీడా క్లినికల్ రీసెర్చ్, కాసాగ్రాండ్ ప్రీమియర్ బిల్డర్ లిమిటెడ్ వంటి మధ్య స్థాయి కంపెనీలు సైతం ఐపీఓలకు వస్తున్నాయి.

### ఒక్కనెలలో 2070 కోట్ల

## యుపిఐ లావాదేవీలు

**న్యూఢిల్లీ, నవంబరు 1:** దేశంలో యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యుపిఐ) వినియోగం మరింతగా పెరుగుతోంది. అక్టోబర్ నెలలో యూపీఐ లావాదేవీలు మరోసారి సరికొత్త రికార్డు స్థాయికి చేరాయి. ఈ నెలలో మొత్తం 20.70 బిలియన్ (2070 కోట్లు) లావాదేవీలు జరిగాయని నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్పీసిఐ) శనివారం ప్రకటించింది. గతేడాది ఇదే నెలతో పోలిస్తే లావాదేవీల సంఖ్యలో 25 శాతం వృద్ధి నమోదైంది. ఇక లావాదేవీల విలువ పరంగా చూస్తే, అక్టోబర్‌లో రూ.27.28 లక్షల కోట్లుగా నమోదైంది. ఇది గతేడాదితో పోలిస్తే 16 శాతం అధికం. సెప్టెంబర్ నెలలో నమోదైన రూ.24.90 లక్షల కోట్ల విలువ కంటే కూడాఇది ఎక్కువ కావడం గమనార్హం. ఎన్‌పీసీఐ డేటా ప్రకారం,అక్టోబర్‌లో రోజువారీ లావా దేవీల విలువ సగటున రూ.87,993 కోట్లుగా ఉంది.




సెప్టెంబర్‌లో ఈ సంఖ్య రూ.82,991 కోట్లుగా ఉండేది. అలాగే, రోజువారీ లావాదేవీల సంఖ్య కూడా సెప్టెంబర్‌లోని 654 మిలియన్ల నుంచి అక్టోబర్‌లో 668 మిలియన్లకు పెరిగింది. యూపీఐతో పాటు ఇన్‌స్టంట్ మనీ ట్రాన్స్‌ఫర్ (ఐఎంటి) లావాదేవీలు కూడా అక్టోబర్‌లో రూ.6.42 లక్షల కోట్లకు పెరిగాయి. దేశ డిజిటల్ చెల్లింపుల రంగంలో యూపీఐ తన ఆధిపత్యాన్ని స్పష్టంగా చూపిస్తోంది. ఈ వారం విడుదలైన 'వరల్డ్‌లైన్ ఇండియా డిజిటల్ పేమెంట్స్ రిపోర్ట్' ప్రకారం, 2025 ప్రథమార్థంలో (జనవరి-జూన్) యూపీఐ లావాదేవీలు 35 శాతం వృద్ధితో 106.36 బిలియన్లకు చేరుకున్నాయి. ఈ లావాదేవీల మొత్తం విలువ రూ.143.34 లక్షల కోట్లు. ఇది భారతీయుల దైనందిన జీవితంలో డిజిటల్ చెల్లింపులు ఎంతగా భాగమయ్యాయో స్పష్టం చేస్తోంది. ముఖ్యంగా వ్యక్తి నుంచి వ్యాపారికి (పి2బి) జరిగే లావాదేవీలు 37 శాతం పెరిగాయి. దేశవ్యాప్తంగా కిరాణా దుకాణాలు, చిన్న వ్యాపారాలు డిజిటల్ చెల్లింపులను ఎక్కువగా స్వీకరించడమే ఇందుకు ప్రధాన కారణమని నివేదిక పేర్కొంది. దీనినే "కిరాణా ఎఫెక్ట్"గా అభివర్ణించింది. అదేవిధంగా క్యూఆర్ కోడ్ ఆధారిత చెల్లింపుల నెట్‌వర్క్ కూడా 2025 జూన్ నాటికి 678 మిలియన్లకు చేరి, జనవరి 2024తో పోలిస్తే 111 శాతం వృద్ధిని నమోదు చేసింది.




వాణిజ్యం

### లేఆఫ్ భయాలతో అమెజాన్

## ఉద్యోగులకు నిద్రకరవు!

**న్యూఢిల్లీ, నవంబరు 1:** ప్రపంచవ్యాప్తంగా అమెజాన్ సుమారు 14,000 నుంచి 30,000 కార్పొరేట్ ఉద్యోగాలను తొలగించాలని యోచిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. సీఈఓ ఆండీ జాస్సీ సంస్థ కార్యకలాపాలను క్రమబద్ధీకరించడం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ), ఆటోమేషన్‌ను ఎక్కువగా ఉపయోగించుకోవడంలో భాగంగా ఈ కోతలకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఈలేఆఫ్స్ వార్తల నేపథ్యంలో, ఓ ఉద్యోగి పడుతున్న మానసిక వేదనకు సంబంధించిన రెడిట్ పోస్ట్ సోషల్ మీడియాలో తీవ్రంగా వైరల్ అవుతోంది. ఉద్యోగం పోతుందనే భయంతో తన స్నేహితుడు నిద్రలేని రాత్రులు గడుపుతున్నాడని, నిరంతరం ఆందోళనతో జీవిస్తున్నాడని ఓ యూజర్ పంచుకున్న అనుభవం టెక్కీలలో నెలకొన్న అనిశ్చితికి అద్దం పడుతోంది. ఉద్యోగంలో ఎంతో నైపుణ్యం ఉన్న వ్యక్తిపై లేఆఫ్స్ ఆందోళన ఎలాంటి ప్రభావం చూపుతుంది?" అనే శీర్షికతో అనే రెడిట్ గ్రూప్‌లో ఈ పోస్ట్ పెట్టారు. "నా స్నేహితుడు అమెజాన్‌లో పనిచేస్తున్నాడు. అతను ఎంతో ప్రతిభావంతుడు. ఇతరులు కనీసం అర్థం చేసుకోలేని టెక్నికల్ సమస్యలను కూడా సులభంగా పరిష్కరించగలడు. కానీ, కంపెనీలో లేఆఫ్స్ వార్తలు మొదలైనప్పటి నుంచి నిత్యం భయంతో బతుకుతున్నాడు" అని ఆ యూజర్ రాశారు. తన స్నేహితుడి పరిస్థితిని వివరిస్తూ, "రాత్రిపూట సరిగ్గా నిద్రపోవడం లేదు. కేవలం రెండుమూడు గంటలు మాత్రమే పడుకుంటున్నాడు. గతంలో ఉద్యోగం కోల్పోయిన వారికి అర్ధరాత్రి లేదా తెల్లవారుజామున ఈమెయిల్స్ వచ్చాయని, అందుకే ఆ నోటిఫికేషన్ కోసం భయంతో మేల్కొని ఉంటున్నాడు. ఒక ఈమెయిల్ కోసం ఇంతగా భయపడటాన్ని ఊహించుకోండి. అతని ఫోనే అతనికి ఒక ఆందోళన కలిగించే వస్తువుగా మారిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగం పోతుందనే భయం, అసలు ఉద్యోగం పోకముందే మనిషిని మానసికంగా విచ్ఛిన్నం చేస్తుంది. కార్పొరేట్ కంపెనీలు దీని గురించి అస్సలు మాట్లాడవని ఆ పోస్ట్‌లో పేర్కొన్నారు. ఈ పోస్ట్ వైరల్ కావడంతో, చాలా మంది నెటిజన్లు తాము కూడా ఇలాంటి అనుభవాలనే ఎదుర్కొన్నామని కామెంట్లు పెడుతున్నారు. ప్రతిభ ఉన్న వ్యక్తి భయపడాల్సిన అవసరం లేదని, సులభంగా మరో ఉద్యోగం సంపాదించగలడని సలహా ఇచ్చారు.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.